భీమాదికథారంభము

ఓ శ్రీరామచంద్రా! యీవిషయమున నొకవృత్తాంతమును జెప్పెద నాకర్ణింపుము. మున్ను జెప్పినరీతిగా దామాదులు గతించినపిమ్మట శంబరాసురుండు దేవతలచే జయింపబడినవాడై మరల దేవతలను జయింపను యోచించి యిట్లు వితర్కించెను. మున్ను మాయవలన నాచే నిర్మింపబడిన దామాదులు మూర్ఖులవలన బుద్ధిహీనులై మిథ్యాభూతమైన యహంకారము నంతఃకరణయందు భావించి మృతులైరి. కావున మరల నిప్పుడు మాయచే మఱికొందఱను సృజించి వారల నధ్యాత్మశాస్త్రజ్ఞులగాను, మిక్కిలి వివేకవంతులుగాను, జేసెదనేని వారలు తత్త్వజ్ఞులగుటవలన మిథ్యాభావనచేం బుట్టిన యహంకారమును బొందకుండ దేవతలను జయింపంగలరని యాలోచించి యా శంబరుండు తన బుద్ధిచే మాయవలన నుదధియందు బుద్బుదంబులను బలె వట్టి దానవులను సృజించెను.

పిమ్మట సర్వజ్ఞులును, వేద్యవేత్తలును, రాగాది రహితులును, పాప రహితులును, దైవాత్తప్రాప్తమైన కార్యంబులను జేయువారలును యెల్లప్పుడు నాత్మభావన గలవారలును నుత్తములును, భీమభాసదృఢులనెడి నామంబులుగలవారలు నఖిలజగంబులను దృణంబులుగాం జూచువారలును, మహాశయులునైన యా దానవులు శంబరునియాజ్ఞప్రకారంబుగా, సంబరంబున రేగిసి బహుసంవత్సరగణంబులు దేవతలతోంగూడ యుద్ధమును జేసిరి. ఆభీమాదులమనంబున నీదేహము నేననియు, నిది నాదియనియు నీమొదలయిన వాసనలెప్పుడుదయించుచున్నవో యావాసనలాత్మవిచారంబువలన నప్పుడే యసత్యత్వంబు బొందింపబడుచున్నవి.

కావున నిరహంకారులును జరామరణనిర్భయులు నిదియిట్లగుంగాక యనెడి కోరిక లేకుండ యథాప్రాప్తముగా సకలకార్యంబులను జేయువారలును ధీమంతులును గతాగతంబుల నాలోచింపకుండ వర్తమానమున ననుసరించువారలును రాగద్వేషాదిరహితులును ననిశంబును సమదృష్టి గలవారలును నగు నాభీమాదులచే నాదేవతాసైన్యము భోక్తలచే మ్రుచ్చుంబడ్డాన్నమువలె వ్యర్థమై భుక్తమై ఛిద్రమై పరిశుష్కమై హిమవచ్ఛిఖరంబునుండి జారుచున్న గంగవలె బహువేగముగాం బరుగిడి వాయువుచే నెగరగొట్టబడిన మేఘమాలికలవలెను క్షీరసాగరశాయియైన శ్రీమహావిష్ణువును శరణముబొందెను.

పిమ్మట శ్రీహరిచే నాదామాదులు దారుణమైన యుద్ధమునందు జక్రాగ్నిజ్వాలలచే దహింపబడినవారై వైకుంఠమును బొందిరి. కావున ఓ శ్రీరామచంద్రా! మనస్సు వాసనాసహితమైనట్లయితే బద్ధమగును. కావున సువివేకులుచే వాసనారాహిత్యంబు నొందుమా? సత్యమైన పరమాత్మావలోకనంబువలన వాసనావిలయంబగుచున్నది. అట్టి వాసనావిలయమువలన ద్వైతప్రీతి నశింపగా దీపమువలె మనస్సు శాంతినొందుచున్నది.

శ్రీమద్వాసిష్ఠరామాయణము. [illegible]

గద్య. ఇది దూర్వాసాన్వయ సారసమిత్ర వేంకటనారాయణశాస్త్రిపుత్ర

తత్సత్కృత శ్రీసుందరరామశాస్త్రి చాత్రతిసూర్యనారాయణ సోమయాజి

నామధేయ విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ

వాసిష్ఠరామాయణ వచనకావ్యంబున స్థితిప్రకరణంబున

భీమాఖ్యోపాఖ్యానంబను పదియారవ సర్గ

సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచన కావ్యము.

దాశూరోపాఖ్యానము.

మున్ను భీమాద్యుపాఖ్యానంబున నహంకారపరిత్యాగమే పురుషార్థమునకు దగునని చెప్పఁబడియె. ఇప్పుడు దాని నుపాదించుటకై జగత్స్థితికి మాయికత్వమును స్ఫుటము గావించుటకుద్యమించి యిందుకుపాయంబు తెలియఁగింపఁగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! సర్వోపద్రవకరంబగు నీసంసారదుఃఖంబును బోగొట్టుటకు యోగ్యమయిన యుపాయము మనోనిగ్రహమొక్కటియే కలదు. కావున జ్ఞానసర్వార్థసంగ్రహమునుఁ జెప్పెద నది విని మనంబునందు నిలుపవలయు. భోగంబులయందిచ్ఛ గలుగుటమాత్రమే బంధంబనియు నట్టియిచ్ఛ లేకుండుటయే మోక్షంబనియు నెఱుంగుము.

ఓ రఘునందన! యెల్లప్పుడును విడువకుండ శాస్త్రములు చూచుటచే నేమిఫలము? ఇప్పుడు చెప్పెడిప్రకారముగా జేయుము. ఈజగంబునందేది సుందరమై మనంబునకిష్టమై యుండునో దానిని కొంతవిషాగ్నులన్వలెఁ జూడుము. విషయభోగంబులన్నియు విషయంబులని మాటిమాటికి విచారించుచు మనస్సుచేత నత్యాసక్తినొందకుండ ననాదరణముగఁ దగుమాత్రము సేవించెనేని సుఖకరంబులగుచున్నవి.

మనస్సుయొక్క అభ్యుదయమనఁగా సంతతవ్యాపించుటయే స్వస్వరూపమును గనుఁగొనకుండఁ గప్పియుండుటకు హేతువగుటవలన స్వరూపజ్ఞానమునకు నాశకమగుచున్నది. అట్టిమనస్సుయొక్క నాశము శ్రేయస్కరంబగుటవలన స్వస్వరూపజ్ఞానమునకు మహాభ్యుదయమగుచున్నది. కావున జ్ఞానిమనస్సు నాశమొందుచున్నది. అజ్ఞానికి మనస్సే బంధకమగుచున్నది. జ్ఞానిమనస్స్థితిదని నిరూపింపశక్యముగాదు. ఎందువలన ననిన నామనస్సు జడమగుటవలన నానందస్వరూపముగాదు. ఆనందానుభవంబునకు హేతువగుటవలన నిరానందస్వరూపంబును గాదు. ఆత్మయందేయుండుటవలనఁ జలంబును గాదు. ఒకానొకప్పుడు బహిర్ముఖంబై స్ఫురించుటవలన నచలంబును గాదు. తత్కార్యమైన సంకల్పాదులు లేనందున సత్యంబును గాదు. ఇంద్రియంబులనా యావిషయంబులయందు బ్రవర్తింపఁజేయుటవలన నసత్యంబును గాదు. మఱియు నానందనిరానందాదులకుఁ బరస్పరవిరోధముచేఁ దదితరమయిన పదార్థాంతరము లేనందున నట్టియానందాదుల యొక్క మధ్యమంబును గాదు. కావున ననిర్వచనీయంబని జ్ఞానులందురు అని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె.

ఓ మహాత్మా! భువనాతీతంబయిన యాత్మవస్తువునందు భువనం బెట్లు ప్రకాశించుచున్నదో యది నాయొక్క బోధవృద్ధికిం జెప్పవలయునని వేడంగా శ్రీవసిష్ఠుండు విశ్వంబు వివర్తభావంబుచేం జిదాత్మయందుండుటం జూపంగలవాండై చిత్స్వరూపంబు నిరూపించుటకు ముఖ్యత్వంబును ముందుగాం జెప్పుచున్నాండు.

వివర్తమనంగా ముత్యపుచిప్ప వెండిరూపముగా నున్నట్లు పూర్వరూపమును విడువకయే రూపాంతరమును స్వీకరించుట వివర్తమనంబడుచున్నది. పాలు పెరుగురూపముగా నున్నట్లుగాం బూర్వరూపమును బరిత్యజించి వేఱొకరూపమును స్వీకరించుట పరిణామము. చిత్తుచేం బ్రకాశింపంజేయందగిన భూతాకాశము సూక్ష్మమగుటచే నిరవయవంబగుటవలన నెట్లు జూడశక్యము గాదో యటుగానె చిదాత్మవమయిన వస్తువు నన్నిటియందు నున్నప్పటికిని నిరంశమగుటవలనం జూడంబడదు. అట్టిచిత్తు ఏ సంకల్పములును లేనిదయినప్పటికి ఏనామంబులు లేనిదయినప్పటికిని స్వాత్మయని చేతనమని యీ మొదలయిన శబ్దంబులచేం గల్పింపంబడిన సంజ్ఞలుగలదై యాకాశముకన్న నూరురెట్లు నిర్మలంబయినదగుచు జ్ఞానులయెడల నిష్కళంకమయిన జ్ఞానస్వరూపముగలదై యజ్ఞులయెడలం గళంకసహితమయినదయి యందువలననే యజ్ఞానముతోడను దానికార్యమయిన సంసారంబుతోడం గూడినదివ్యస్వరూపమును గనుపఱచుచున్నది.

సముద్రమునందు గనంబడుచున్న తరంగబుద్బుద ఫేనాది నానాభేదంబులు నాసముద్రంబుకన్న వేరుగాకుండనున్నట్లు త్వత్తాదులనగా నీవని నేనని మొదలయిన యీబహువిధ నానాత్వంబును చిద్వర్ణమందుం జిన్మాత్రముకన్న నన్యంబుగాకుండం జిన్మయంబయ్యె యెల్లప్పుడు ప్రకాశించుచున్నది.

అజ్ఞులయెడల రాగద్వేషాదులచేం గలుషమయినందున దుష్టస్వభావముగలదై యందువలననే ఘోరమయిన సంసారపరంపరలకు హేతువైయున్నప్పటికి జ్ఞానులయెడల విశుద్ధజ్ఞానస్వరూపంబై యన్నిటియందున భిన్నస్వభావముగలదయి యాయావిషయముల యొక్క యనుభవవశంబుం గర్మ్మాదులకును కరణంబులకును ప్రకాశకంబయి సకలమైన భోజ్యవస్తువుల యొక్కయు రసజ్ఞానంబునకు హేతువై సంసారులు ప్రవర్తించుటకుం గారణంబయి యిట్లు ప్రకాశించుచున్న యాచిత్తు నిత్యమయినందున నుదయాస్తమయముల నొందదు. నిర్వికారంబగుటవలన లేవదు కూర్చుండదు. నిష్క్రియంబగుటవలన గమనాగమనంబుల నొందదు. నిరాధారంబగుటవలన నిచ్చటనున్నదనంబడదు. పరిపూర్ణంబగుటవలన నిచ్చట లేదనంబడదు.

అయాచిత్తు నిర్మలాకారమయి స్వాత్మయందేయున్నదయి యిట్లు జగత్తనెడి పేరుచే విస్తారంబుగ విజృంభించుచున్నది. అట్టి చిదాత్మపమయిన వస్తువు సర్వపరిపూర్ణంబయినట్టియు నెప్పటికి నస్తమించని ప్రకాశస్వరూపముగలిగినట్టియు జ్ఞానాజ్ఞానస్వరూపముగలిగినట్టియు నిరవయవసాపయునస్వరూపమయినట్టియు స్వసంకల్పమనంగా దనకన్న నితరవస్తువును దలంచుట

వశముచే స్వస్వరూపావస్థానముచే వదలుబడి చిక్కినట్టియు సత్తాకమాత్రయాకారమును బొంది యిదినేనైతినని యభిమానముచే దట్టపడంబడఁగా జీవభావంబునొందిన చిత్తమే దేహస్వభావంబుచే సంసృతిపూర్వకంబుగా నానాత్వము నృష్టినొందింపఁబడఁగా 'భావాభావగ్రహోత్సర్గపదం' బనగా నిది భావంబనియు నిదియభావంబనియు నిది గ్రహింపఁబడినదనియు నిది విడువఁబడినదనియు నీత్రకారముగా భేదంబుస్థితినిబొందినదగుచుండగా వికల్పశతంబులచే బర్యాప్తకంబనఁగా వక్ష్యమాణలక్షణముగల సూక్ష్మశరీరంబును గల్పించుచున్నది.

వాస్తవంబువలనఁ గల్పించను లేదు. అనఁగా సాధనంబులయిన యింద్రియంబులు లేనందున వాస్తవంబుగా నేమియు జేయలేదని యెఱుంగుము. మఱియు నిట్టిచలాచలస్వరూపంబులైన సంసారపంక్తులన్నియు స్వభావంబువలన బ్రహ్మంబువల్లనె వచ్చుచుఁ బోవుచు నున్నవి.

గ్రీష్మాంతమునందు పర్వతంబులంబరంబున నెట్లుచూపట్టుచున్నవో అట్లగానె నిష్కళంకమయిన చిదాత్మయందు సృష్టిరూపంబులయిన వృష్టులు చూడఁబడుచున్నవి. మద్యపానమదంబువలన స్వశరీరమాత్రనకన్న నన్యమయినదిగా నెట్లుతోఁచుచున్నదో అట్లుగానే చిత్తున్న స్వకీయమయిన యవిద్యవలనఁ దనకన్ననన్యమయినదిగానే ప్రకాశించుచున్నది.

బాహ్యములయిన చక్షురాదీంద్రియముల ద్వారా బహిర్ముఖంబైన నీచైతన్యంబుచే శబ్దస్పర్శరూపరసగంధాదులను దెలిసికొనుచున్నావో అట్టిచైతన్యరూపుఁడయిన యీయాత్మయే పరబ్రహ్మంబుకావున నాపరమాత్మయే సర్వంబును నిండియుండి యిట్లుగాఁ బ్రకాశించుచున్నది.

సముద్రతరంగాగ్రమందయిన బలకణంబులచేఁ బరాగమువైచఁబడిన యితర వస్తువులు గాకుండ నొక్కజలముమాత్రికి యెట్లుగాఁ బ్రకాశించుచున్నదో అట్లుగానే యొక్కబ్రహ్మంబె యాకాశాదినామంబులచే నిజగద్రూపమయియున్నదిగాని బ్రహ్మంబుకన్న నితరమయిన యవిద్యారూపంబు తత్కార్యరూపంబులైన మాయపంచుకంబయిన లేదు.

మఱియు సర్వోయందమవ్వేదిమిసక్క తక్కినకల్పనలెట్లుగాకేవో అట్లుగానే యీజగంబునందు సచ్చిదానందాత్మకమయిన బ్రహ్మస్వరూపముమాత్రమే యున్నదిగాని యింతకంటెవినాగా నితరకల్పనలులేవు. అనియిట్లు నేను నాచేతనస్వరూపమగాన ప్రపంచము భిన్నంబుగాదని పల్కి యధికారియైన నీవంటివానికే యీయర్థమునుపదేశించుచున్నదని వ్యక్తమై యిండియు శ్రీవశిష్ఠుండిట్లనియె.

ఉపదేశప్రకారము.

ఓ శ్రీరామచంద్రా! నీవు మగా కిష్కృతీమునిసాధ్యపసమ్ముగాగంపత్తిని ఐకతొంచి వి

వ్యాట సకలకార్యమైన విశ్వసాక్షిసర్వంబును బ్రహ్మంబనియు పరిపూర్ణానందమయిన యా బ్రహ్మ [illegible] నీవనియు బోధింపవలయుముగాని యట్లుగాక స్వకల్పము దెలిసికొనవానికిని బో [illegible] [illegible] నివానికిని సర్వంబును బ్రహ్మంబని యుపదేశ [illegible] తెల్పుచున్నాడో వాడు [illegible] మహానరకం [illegible] లమందు ద్రోయుచున్నాడు. కావున దెలివిగలబుద్ధిగలిగినట్టి యు [illegible] [illegible] [illegible] నట్టి ఏయాశలులేని నీవంటివానికే యవిద్యామలము లేదని బోధింపవలయును.

దీపముండఁగఁ బ్రకాశముగల్గినట్లును సూర్యుఁడుండఁగఁ బగలుగలిగినట్లును పు [illegible] ముండఁగఁ బరిమళముగల్గినట్లును చిత్తుండఁగ జగంబుండెనని యెఱుంగుము. అనఁగా దీ [illegible] కును దీపప్రకాశమునకును వలెఁ జిత్తునకును జగత్తునకును గార్యకారణ భావంబు [illegible] రవియోగమయినను క్షేమమయినను లేదని తాత్పర్యము, అని యిట్లు వసిష్ఠమునీశ్వరు [illegible] శ్రీరామభద్రునకుఁ జెప్పెను.

ఓ మహాత్మ! క్షీరసాగరప్రవాహతుల్యంబయినట్టియు నిర్మలమయిన చల్లనిదీప్తి గల్గినట్టి యు, గంభీరమైనట్టియు, విచిత్రమైన నీవాక్యంబుల [illegible] పదేశంబులతోఁ గూడినట్టియు. [illegible] చుచున్న మేఘంబులుగల వర్షాకాలపు దినంబులవలె క్షణములో [illegible] క్షణములోఁ బ్రకా [illegible] త్వంబును బొందుచున్నాను. అనంతంబై, యప్రమేయంబై, సర్వాత్మకంబై, యద్వితీయం [illegible] నిత్యంబును ప్రకాశమానంబై, యస్తమింపనిసారంబుగలదై, సత్తను గానశక్తులుగలదై, ప్ర [illegible] చున్న పరమాత్మకు బంధహేతువైన యవిద్యయెట్లున్నది. అనఁగా దేవస్సులకుఁ [illegible] గలుగదని తాత్పర్యము. అని యిట్లు పలుకఁగా శ్రీవసిష్ఠుం డిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! నావాక్యములన్నియు నవిసంవాది వాక్యార్థంబులనఁగా [illegible] ర్థమయినవాక్యార్థములుగలవేగాని యసంగతార్థంబులుగలవియు, పూర్వాపర [illegible] నవిరుద్ధార్థములు గలవియును గావు. అ [illegible] త యెందువలనఁ దెలియఁబడవలె [illegible]. [illegible] జ్ఞానదృష్టిప్రసన్నమయినదగుచుండఁగా [illegible] [illegible] [illegible] వాక్యములయొక్క [illegible]. [illegible] యయిన జ్ఞానదృష్టియొక్క [illegible], [illegible] లను యథాస్థితిగా గుర్తెఱుంగఁగలవు.

అస్త్రంబుచే నస్త్రంబును, మలంబుచే మలంబును, విషంబుచే విషంబును శత్రు [illegible] శత్రువును, ఇట్లు సజాతీయమయినవానిలో నుత్తమములైనదానిచే నష్టమగునది [illegible] నట్లు పరిపక్వమయినట్టియు, స్వాత్మసాక్షాత్కారహేతువైన ప్రయత్నంబుచే నుత్పన్నము [illegible], ఉత్తమమయినట్టియు విద్యచే నిప్పరమయిన [illegible] [illegible] [illegible] [illegible] రూపమయిన యేవిద్యగలదో [illegible] [illegible] యావిద్య [illegible].

అనఁగా [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

యేవిద్యగలదో అట్టివిద్యయు నవిద్యయొక్క పరిపాకస్వరూపమయినదగుటవలనఁ బరిపక్వమయిన యవిద్యయొక్క పరిణామరూపమయిన విద్యగానుదయించుచున్నదని తాత్పర్యము. నాశాత్మకము యిన యవిద్యయే పరిపక్వమయి యద్వితీయాత్మ తాదాత్మ్యస్వరూపమయిన విద్యయగుచున్నది. కావున నుత్తమమయిన యవిద్యకు స్వాత్మనాశోద్యమత్వము యుక్తమని యెఱుంగవలయును.

మాయాస్వరూపము

మఱియు నేమాయవలన నసత్యమయినదగుచు బ్రహ్మానందము నొసఁగుచున్నదో, ఎందు వల్ల విచారింపఁబడుచుండఁగా నశించుచున్నదో, అందువలననే మాయాస్వరూపము చూడశక్యము గాదో, అట్టి భూతమాయ యనఁగాఁ బ్రాణులయవిద్యాభావ మాయ యనేపాఠమందు సంసారమూలమయిన మాయ యని తాత్పర్యము. ఇట్టిమాయ యసత్యమయినదిగాని నిజమయినదిగాదు.

వాస్తవంబుగా నీమాయ లేదన్న భావనచే నుత్పన్నమయినట్టియు, తెలియఁదగిన బ్రహ్మతత్వ ప్రాప్తిచే స్వరూపజ్ఞానముగలవాఁడవై యీ యవిద్యాస్వభావమును దెలిసికొనఁగలవు. కావున నెంతవఱకు ప్రబుద్ధుఁడవుగాక యుందువో అంతవఱకును బూర్వోక్తమయిన నానావాక్యముచే నవిద్యలేదన్న నిశ్చలమయిన దృఢనిశ్చయము నీకుఁ గలుగుఁగాక. ఈసర్వంబును బ్రహ్మంబేగాని యన్యంబుగాదన్నభావన యెవని యంతఃకరణయందుండునో వాఁడే ముక్తినొందెడివాఁడు. కాబట్టి భేదజ్ఞానమే యవిద్యగావున దానినట్టి ప్రయత్నముచేతనయిన విడువవలయును. స్వరూపసాక్షాత్కారము వినాగా నవిద్యానదియొక్క యంతము నొందబడదు. ఎందువలన నవిద్యాపారమే యతయమయిన కైవల్యమనఁబడుచున్నదో అందువలన నవిద్యానివృత్తిసిద్ధించే వేని హేతుముసిద్ధించుచున్నది.

ఓ శ్రీరామచంద్రా! యీ యవిద్యయెట్లుగా బుట్టినదన్న విచారము నిష్ప్రయోజనము కావున నదినీమది నుంచవలదు. ఈమాయ నిన్ను జన్మదుఃఖంబులయందెట్టుగా నియోగించకుండ నుండునో యాక్రీతిగా దీని నెట్లుజయింతునన్నెడి విచారమున్నీకుఁ గల్గుఁగాక. మిక్కిలి దుస్తరమయిన యీ యవిద్య క్షీణించి యుపశమించినట్టాయెనా పిమ్మట నిది యెందువలనఁ బుట్టినదో యెట్లువృద్ధినొందినదో యెట్లునశించినదో యదియంతయు నీవుగుర్తెఱుఁగఁగలవు. కావున సాంసారికరోగాములకాస్పదమయిన యీ యవిద్య విషయమయి మరల నిన్ను బాధించకుండనుండునట్టి చికిత్స చేయుటకై విశేషప్రయత్నము చేయుము.

మఱియు నాకాశమునందు వాయువాధారమేమియును లేకుండఁ దనచే చేదగుచుండేనకో యాంతరము లేకుండ యెట్లు సంచరించుచున్నాఁడో పరమాత్మయునట్లుగానే తనకన్న నన్యంబుగాని చిద్రూపమయిన స్వాత్మశక్తిచే తనయందే జగద్రూపమైన చాంచల్యమునొందుచున్నాఁడు. అనఁగా నాత్మయే జగంబులకధిష్ఠానము నుపాదానకారణంబును నిమిత్తకారణంబునగుచున్నాఁడని తాత్పర్యము.

నిర్మలమయిన చిత్తమనెడి సముద్రము స్వస్వరూపము యొక్క స్పందములనఁగాఁ జలనంబులచే జగంబులనెడి తరంగముల రూపముగాఁ దనయందు తానే స్ఫురించుచున్నది గావున సముద్రంబువలెనా చిద్వస్తువు నేకాత్మకంబనియు, నఖండితంబనియు, నంతఃకరణంబందు పృథంబుగా భావింపవలయును. చిద్ఘనానందాయవిద్యారూపమయిన చిచ్ఛక్తి కించిచ్చలనరూపము నంద్రై సముద్రమునందుఁ దరంగమువలె నాచిత్తమునందు చిన్మయంబై స్ఫురించుచున్నది.

సృష్టిక్రమము.

ఓ శ్రీరామచంద్రా! చిద్రూపిణియగు నామహాదేవియనంతశక్తులు గలదగుటచే మణిమాత్రమా ప్రకాశముగా స్ఫురించుచున్నదై చెలికత్తెలవలెఁ గూడి సంచరించుచున్న దేశకాలక్రియాశక్తులను సృష్టికొఱకుఁ బ్రేరేపించుచున్నది. ఈ చిన్మహాదేవి స్వస్వరూపము దెలిసినదయి కైవల్యరూపమయిన యున్నతానంతపదమునందున్నప్పటికి, ప్రమత్తతచే స్వస్వరూపమును మఱచినదై రూపమును బరిచ్ఛిన్నభావముచేఁ బరిమితమయినదిగా భావించుచున్నది. ఇట్టి పరమశక్తియగు నమ్మహాదేవిచేనిట్లు పరిచ్ఛిన్నభావమెప్పుడు భావింపబడెనో అప్పుడాదేవిని నామసంఖ్యాదిభేదదృష్టులను సంచరించెను. ఓ శ్రీరామచంద్రా! యీ నామసంఖ్యాదిభేదము జెప్పెద నాకర్ణింపుము.

క్షేత్రజ్ఞాహంకారాదిభేదము.

సంకల్పవికల్పాదులతోఁ గూడినట్టియు, దేశకాలవస్తుక్రియాదులచే నవిచ్ఛిన్నమనఁగా భేదముగల యీ చిద్రూపమే క్షేత్రజ్ఞుఁడనఁగా జీవుఁడనఁబడుచున్నది. అట్టి క్షేత్రజ్ఞుఁడనఁగా జీవుఁడు వాసనలనుభావించుచు నహంకారమనఁబడుచున్నాఁడు. ఆ యహంకారమును వాసనాదులచేఁ గళంకముగలదయి నిశ్చయించు స్వభావముగలదగుచు బుద్ధియైనది. నిశ్చయాత్మికమైన యీ బుద్ధియె సంకల్పాదులతోఁ గూడి మనస్సాయెను. ఆ మనస్సదట్టమయిన సంకల్పవికల్పములు గలదయి బాహ్యేంద్రియత్వమును బొందెను. ఆ యింద్రియంబులె హస్తపాదాదులతోఁ గూడిన దేహమాయెను.

ఇట్లు సంకల్పవాసనలనెడి రజ్జువులచేఁ జుట్టఁబడినవాఁడై జీవుఁడు దుఃఖజాలముచే వ్యాప్తమయినవాఁడగుచుఁ గ్రమంబుగా నీచస్థితిని బొందుచున్నాఁడు. ఈ పూర్వోక్త ప్రకారముగా విచిత్రశక్తియుండగు ఘనమయిన యహంకారముగలదగుచుఁ గోసినగాయి పురుగువలె స్వేచ్ఛచే బంధంబును బొందుచున్నది. తనచే సంకల్పింపఁబడిన భూతతన్మాత్రలైన శబ్దస్పర్శరూ-

[illegible]ంభంబులైన [illegible]లయందుఁ దగులుకొని సంకెళ్ళచే గట్టఁబడిన సింహమువలె చిక్కి [illegible] విశేషత్వంబు నొందుచున్నది.

ఇట్లు నానాశక్తియుక్తంబగు స్వచైతన్యంబే మనస్సనియు, బుద్ధియనియు, జ్ఞానంబనియు, [illegible]యనియు, అహంకారంబనియు, చిత్తంబనియు, ప్రకృతియనియు, మాయయనియు, మలు[illegible]యు, కర్మంబనియు, బంధంబనియు, ప్రత్యక్షంబనియు నవిద్యయనియు, ఇచ్ఛయనియు, నిర్వి[illegible] నామసంజ్ఞలచే నానాత్వము నొందెను. [illegible] నానాప్రకార వివిధాయతనంబులైన శక్తియు [illegible]లుగల యీ సంసారంబును పటభిత్తిపై వటవృక్షంబువలెఁ దనలోన ధరించుచున్నది [illegible] జ్వాలలచేఁ గాల్పఁబడి కోపంబనెడి కొండచిలువచే మ్రింగబడి కామం[illegible], సముద్రతరంగములచే హరింపఁబడి నిజమయిన స్వరూపంబును చిత్తామహత్త్వంబనఁగా [illegible] యున్న మనంబును బక్కబలమువలన గజంబునువలె సంసారరూపమయిన [illegible] దన నుద్ధరించుమీ.

శ్రీ శ్రీరామచంద్రా! ప్రజ్వలించుచున్న జరామరణదుఃఖంబులచే మూర్ఛావేశంబునొంది [illegible], శుభాశుభంబులయిన పుణ్యపాపపుంజంబులచేఁ గొట్టఁబడిన యాకారంబు గలిగినట్టియు [illegible] మనంబును ధరించుటఁ బొందినట్టి యేవనికిఁ గల్గదో వాఁడు నరాకారంబు గల [illegible]చున్నాఁడు.

ఇట్లు ప్రవాహంబునందలి బిందువులవలె [illegible] మాయాసహితమయిన బ్రహ్మంబువలన సంసార, [illegible]గాఁడిన జీవరూపంబులగు ఉద్విలాసంబులు లక్షలకొలఁదిగాను కోట్లకొలఁదిగాను లెక్క [illegible]గా మఱికొన్ని మున్ను పుట్టినవియు, కొన్ని యిప్పటికిని పుట్టుచున్నవియు మఱికొన్ని యిటుపై [illegible]గా పుట్టు నావఱకు జన్మకాలము ముందు కానుకయగుటవలనను, పుణ్యపాపంబుల తార[illegible]వలనను జ్ఞానతారతమ్యము యొక్క వైచిత్రంబువలనను, జ్యేష్ఠకనిష్ఠభావంబువలనను, స్వర[illegible]భావంబువలనను, బహువిధంబులగు సంసారసంకటమందు మునుగుచు [illegible]రు. ఇట్టి భేదంబులుగల జీవులలోఁ గొందఱు మొదటిజన్మ మెత్తగలవారును, కొందఱు నూటకె[illegible] జన్మంబులుగలవారును, మఱికొందఱు అసంఖ్యజన్మంబులు గలవారును, కొందఱు రెండు [illegible]జన్మంబులుగలవారలును, అందుఁ గొందఱు కిన్నరగంధర్వాదులు, కొందఱు [illegible] పద్మజులు[?], [illegible] సూర్యచంద్రాదులు[?], కొందఱు బ్రహ్మక్షత్రియవైశ్య శూద్రులు, గొందఱు [illegible], గొందఱు [illegible] గొందఱు [illegible], గొందఱు సప్తసముద్రంబులును, నదులును, [illegible] పీడితులయి [illegible] ప్రాకేగయుచు [illegible] సంసృతి నిమగ్నులయిన జన్మంబులనొందుచు వివేకశూన్యులయి యజ్ఞానులయి [illegible] సంకటమున బడుచున్నారు.

సముద్రంబునందు ప్రవాహంబువలె బ్రహ్మాండంబుల సృజించినట్టి యాస్తికంబయి త్రిభువన

రచనారూపంబయి యందఱిని మోహింపఁజేయునదియై యొప్పెడి॥ యీ మాయయావ్యర్థరూపంబుగాఁ బుట్టి పెరిగి నశించుచున్నదని యెఱుంగుమని వసిష్ఠమునీంద్రుండు వల్కఁగా శ్రీరామభద్రుం డిట్లనియె. ఓ మహాత్మా! జీవుండు మనఃపదంబు నెట్లు పొందెను. పిమ్మట బ్రహ్మత్వము నెట్లు పొందెను. యది సవిస్తరంబుగా నానతీయుమని వేఁడఁగా శ్రీవసిష్ఠుం డిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! బ్రహ్మము శరీరంబును బరిగ్రహించిన క్రమంబును జెప్పెద నాకర్ణింపుము.

జీవుండు మనఃపదంబు నొంది మరల బ్రహ్మత్వంబు నొందుట.

పిమ్మట స్వప్నదర్శనంబువలన జగత్తు ప్రతిఃస్పష్టముగా నీవే యెఱింగెదవు. ఎట్లనిన దేశకాలవస్తువులచే నపరిచ్ఛిన్నమనఁగా భేదరహితమయిన పరిపూర్ణమగు పరమాత్మతత్త్వము లీలార్థంబుగా స్వశక్తిచే దిక్కాలాదులచే నొప్పుచున్న యే శరీరమును స్వీకరించెను. జీవశబ్దార్థమయిన యా రూపము వాసనావశమాత్రంబునఁ జంచలంబయిన మనంబయి యట్టిమనోరూపశక్తియే విచారించినదగుచు ముందుగా శబ్దతన్మాత్రను భావించి విపన్నదస్స్థలమయిన యాకాశభావనను భావించి యాకాశరూపంబయి యనంతరమా మనంబు ఘనత్వంబు నొందినదగుచు నిరంతరస్పందవశంబున ముందుగా స్పర్శతన్మాత్రను భావించి విదస్సు వాయుస్పందంబును భావించి వాయురూపంబయి యనంతరంబున నట్టిమనంబు శబ్దస్పర్శాత్మకంబులగు నా యాకాశవాయువులతోఁ గూడి దృఢాభ్యాసవశంబుననయిన సంఘర్షణమువలన రూపతన్మాత్రంబయి యా రూపతన్మాత్రభావనా ఘనత్వంబువలనఁ దేజోభూతంబయి పిమ్మట నామనంబు శబ్దస్పర్శరూపగుణంబులతోఁ గూడినదయి రసతన్మాత్రను భావించి క్రమంబుగా జలశైత్యభావన వలన జలసంవిత్తియై పిమ్మట నామనంబు శబ్దస్పర్శరూపరసంబులతోఁ గూడి గంధతన్మాత్రను భావించి యా భావనవలన భూమిసంవిత్తైనది.

ఇట్లు మహాభూతంబుల సృష్ట్యనంతరమందిట్లు భూతంబులతోడను, తన్మాత్రంబులతోడను గూడుకొని యందువలననే సూక్ష్మత్వంబును విడిచినదై సూక్ష్మత్వంబు నొందెనని పాఠాంతరము. ఆమనంబాకాశంబున స్ఫురించెడియగ్నికణమనఁగా మిణుగురువంటి యాకారముగల శరీరంబును భావించెను. అహంకారము యొక్క కళలనఁగా త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులనెడి జ్ఞానేంద్రియంబులయిదును, వాక్పాణిపాదపాయూపస్థలనెడి కర్మేంద్రియంబులయిదును, మనంబనెడి యీ యేకాదశేంద్రియంబులతోటియు. బుద్ధితోటియు, భూతబీజంబులగు శబ్దాది పంచతన్మాత్రలతోటియుఁ గూడి యాకసంబున స్ఫురించెడి యాశరీరము భూతసంఘంబుల హృత్పద్మంబులయందు దుమ్మెదవలెనుండెడి పుర్యష్టకంబనఁబడును. ఇదియే సూక్ష్మశరీరము.

ఈ పుర్యష్టకంబనెడి మనంబు తీవ్రమయినవాసనావేగంబువలన భాస్వరంబగు శరీరంబు భావించి పరిపాకవశంబున బిల్వఫలంబువలె స్థూలత్వంబు నొందెను. పిమ్మట మానసలో

గరగఁబడి నీరైన బంగారంబువలె నిర్మలంబయినట్టియు, నాకసంబున స్ఫురించుచున్నట్టియుఁ బుర్వప్రకరూపమయిన యా తేజంబు స్వభావంబువలననే మీఁదను శిరఃపిండమయంబయి క్రింద నుపాదమయంబయి పార్శ్వంబులయందు హస్తంబులుగల్గి నడుమ నుదరంబుగల్గి యిప్పుడీ సన్నివేశంబును ధరించెను. పిమ్మట నాసన్నివేశంబే కొంత కాలమునకు స్ఫుటత్వంబునొంది నిర్మలశరీరముగల్గినట్టియు, బుద్ధ్యాదులతోఁ గూడినట్టియు, సర్వలోక పితామహుండయినట్టియు, భగవంతుండయిన బ్రహ్మయగుచున్నది.

బుద్ధ్యాదులెట్టివనిన బుద్ధియనఁగా తాత్కాలిక కార్యాకార్యనిశ్చయంబునకు హేతువైన యొక బుద్ధియనంబడుచున్నది. వ్యవసాయంబనఁగా సత్త్వంబును బలంబనఁగా శారీరసామర్థ్యంబును ఉత్సాహంబనఁగా లోకోత్తరకార్యంబులయందలి స్థిరప్రయత్నంబును విజ్ఞానంబనఁగా నిశ్చయంబగు నీశ్వరసాక్షాత్కారరూపమైన జ్ఞానంబును ఐశ్వర్యంబనఁగా నణిమాదులును. వీనితోఁగూడి పితామహుండాయెనని తాత్పర్యము.

అట్టి సర్వజ్ఞుండును నిర్మలాత్మకుండును భగవంతుండును త్రికాలజ్ఞుండును నగు నా బ్రహ్మయం నత్యంతమనోహరంబును ఉత్తమంబునగు స్వకీయశరీరంబును గాంచి చిన్మయంబు, నేకాత్మకంబు, నదృష్టపారంపర్యత్వంబును నై వెలుంగు నీపరమాకాశంబున మొట్టమొదట నేదిగల్గెనని చింతించి గతించిన యనేక సర్గబృందంబులం గాంచి పిమ్మట సకల వర్ణధర్మంబులను, గుణత్రయకర్మంబులును గల సంకల్పములను స్మరించి యనంతరంబున వివిధాచారసమారంభంబులు గల్గినట్టియు, సంకల్పంబువలన సంభవించినట్టియు, చిత్రములయిన ప్రజలను గంధర్వనగరంబులవలె విచిత్రంబుగా గల్పించి వారలకు స్వర్గాపవర్గంబులకొఱకును త్రివర్గంబులచేత ధర్మార్థకామార్థంబులయొక్క సిద్ధికొఱకు ననంతంబులగు విచిత్రశాస్త్రంబులను గల్పించెను.

ఓ శ్రీరామచంద్రా! యీ క్రమముగ నీసర్గంబున బ్రహ్మస్వరూపమయిన మనంబువలన సృజింపఁబడిన ప్రపంచము మాత్రమాసంబునఁ బుష్పసంపదవలె స్థితిఁబొందినదని తెలియుంగుము. అనఁగా బ్రహ్మంబువలన మనంబును దానివలన బ్రహ్మము నా బ్రహ్మమువలనఁ బ్రజలును సృజింపఁబడెనని శ్రుతితాత్పర్యము అని భగవంతుఁడగు వసిష్ఠుండానతిచ్చి వెండియు నిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! యీ నరసురాసురాదులందఱును స్వసంకల్పవశంబుననే జన్మించిరి గావున స్వసంకల్పము నుపశమింపఁ జేసిన తైలరహిత దీపంబునలెఁ దిరుగ నందఱును నశించెదరు. గగనసమానమైన యీ సర్వంబును కల్పనామాత్రముచే నిర్మింపఁబడినదిగాఁ జూడుము.

ఈ జగమంతయు దీర్ఘస్వప్నంబుగానుత్పన్నమైనదిగాని వాస్తవముగా నాలోచింపఁగా నేదియు నించుకంతైన నొకానొకప్పుడును బుట్టుటయు లేదు. నశించుటయు లేదు. ఈ సర్వంబును మనంబుచేతనే యున్నదిగాని వాస్తవంబుగా నేదియును లేదు. మఱియు నాశయనెడి గొప్పసర్పమునకు పెట్టయైన యీ సంసారాడంబరమును విడిచిపెట్టుము? ఇది లేదనియే నిశ్చయించి దీనియందు భావంబును చవకేమి? స్వప్నదర్శనగరమునందున్నను మిథ్య మృష్టింపుము భూషించి...

లవను సుఖదుఃఖంబులెట్లుగలవో అట్లుగానే యవిద్యాకల్పితమైన సుఖాదికమర్మమైన సుఖదుఃఖాదికము విషయమై సుఖదుఃఖభ్రమ మేమియున్నదో యాలోచింపుము?

ధనదారాదులు వృద్ధిబొందినకొలఁదియు దుఃఖమేగాని సంతోషముగలుగదు. మోహకారిణి యగుమాయవృద్ధినొందఁగా నెవరికి శాంతికలుగుచున్నది. ప్రవృద్ధమైన యేభోగములచే మూఢునకనురాగము గలుగుచున్నదో ఆభోగంబులచేతనే ప్రాజ్ఞునకు విరాగముగలుగుచున్నది. కావునఁ దత్త్వజ్ఞుండవైన వ్యవహారపరుఁడవైనప్పుడు నష్టమగువాని నెల్లను ఉపేక్షించి ప్రాప్తము కావానినే గ్రహింపుము.

ప్రాప్తముగాని భోగంబులయెడల లేశమైనను కోరికలేకుండ నప్రయత్నముగాఁ బ్రాప్తమైనభోగంబులననుభవించుటయే పండితునిలక్షణము. కావున సకలవస్తువులయందును నిదిదానికంటె గల్గినదనియు నిదియొక్కటియే వస్తువని తెలిసి పోవుచున్నదో అట్టి సర్వజ్ఞునిమిథ్యాభూతమైన యవిద్యాలేశమైన నావరింపఁజాలదు. నిష్కళంకమైనట్టియుఁ గార్యకారణములకు నదృశ్యచిన్మాత్రములకు మధ్యమైనట్టియుఁ గార్యకారణస్వరూపమైన చిన్మాత్రరూపవస్తువేదిగలదో దానిని బుద్ధిచే నవలంబించి బాహ్యాభ్యంతరములయందున్న దృశ్యమును గ్రహింపకయు విడువకయు నుపేక్షించి యుండుము?

అవశ్యముచేయఁదగిన కార్యమునందు ప్రవర్తించుచున్న జ్ఞాననిష్ఠగలవానికి నిష్టానిష్టములులేనందున భోగంబులయందిచ్ఛయు ననిచ్ఛయును గల్గవు. కావున నతనిప్రజ్ఞ నీళ్ళచేఁ దామరాకువలె హర్షవిషాదాదులచే లేపమునొందదు. ఇంద్రియార్థములసంపద నీహృదయమందు రుచింపకపోయినట్లాయెనా నీ విప్పుడే తెలియఁబడిన తత్త్వముగలవాఁడవును సంసారసముద్రమును దరించినవాఁడవగుచున్నావు.

కైవల్యంబుకొఱకు నీ ప్రజ్ఞావిశేషంబుచేఁ జిత్తంబువలనఁ బరిశుద్ధంబునువలె వాసన వలన నీమనంబును మేలుగాఁ జేయుము. అనఁగా నీ మనంబునందేవిధమైన కోరిక లేకుండఁ జేయుమని తాత్పర్యము. విస్తారమైన వాసనలనెడి జలంబుచేనిండియున్న యీ సంసారసాగరమందు ప్రజ్ఞయనెడియోడ నెవరధిష్ఠించుదురో వారలే యీ సంసారసాగరమును దరించుచున్నారు. కానితక్కినవారలు తరింపఁజాలరు. పరమనఁగా సంసారసముద్రమును దరించుటకు హేతువు విద్యయని యెఱిఁగినవారలు జగత్సంబంధమైన వ్యవహారము విడువకయు కోరకయు యథాప్రాప్తముగా ననుసరించియుందురు. మహాత్ములు శూన్యమందు ఖేదమొందరు. నందనవనమందైన నాసక్తులుగారు సూర్యులువలె నియమించెదరు. అనియిట్లు మునిశ్రేష్ఠుండగు వసిష్ఠమహాముని యానతిచ్చెనని వాల్మీకిమహాముని చెప్పి మరలనిట్లనియె.

ఈవిధంబుగా విమలాశయుండైన వసిష్ఠమహాముని చక్కఁగా సాహాయ్యముచే శ్రీరామ

చంద్రుండును సంతోషసాంద్రుండై మధురమైన జ్ఞానామృతంబుచే విరాజమానమానసుఁడై యంతరంగంబునఁ బూర్ణచంద్రునిబోలి శీతలత్వమునుజెందె యో మహాత్మా! యీ సృష్టి యొకవిధముగా నున్నదో, బహువిధములుగా నున్నదో, చెప్పవలయును. అది తెలియుటచే మాయాస్వరూపము తెలియఁబడినదగుచున్నదని శ్రీరామచంద్రుండడుగఁగా శ్రీవసిష్ఠుండు సృష్టిక్రమంబును సృష్టికర్తల క్రమంబును బ్రహ్మప్రాదుర్భావంబును పృథ్వీస్వరూపంబును వియదాదులపూర్వాపరత్వంబును యుగక్రమంబును నియతంబులుకావని తెల్పుదలంచి వెండియు శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! యీ సృష్టియొక్క కాలంబున శివునిచేతను ఒకప్పుడు బ్రహ్మచేతను మఱియొకప్పుడు విష్ణువుచేతను ఒకానొకప్పుడు మునులచేతను జేయఁబడును. బ్రహ్మ యొకప్పుడు పద్మంబునను ఒకప్పుడు జలంబునను మఱియొకప్పుడండంబునను మఱియొకప్పుడు ఆకాశంబునను బుట్టెను. ఒకసృష్టియందు భూమి వృక్షంబులచే నవకాశము లేకుండా వ్యాప్తమైయుండెను. మఱియొకసృష్టియందు మనుష్యులచే నిరంధ్రమైయుండెను. మఱియొకప్పుడు పర్వతంబులచే నిండియుండెను. ఒకసృష్టియందు భూమి మృత్తికామయంబును మఱియొకసృష్టియందు శిలామయంబును మఱియొకప్పుడు సువర్ణవికారంబును ఇంకొకప్పుడు మాంసమయంబును నై యుండెను. ఒకసృష్టియందు ముందుగా నాకాశంబును, మఱియొకప్పుడు భూమియు ఇంకొకప్పుడు జలంబును ఒకప్పుడు వాయువును ఒకప్పుడు అగ్నియును బుట్టెను

ఓ శ్రీరామచంద్రా! సృష్టినిదర్శనంబులకు నావలన నొకబ్రహ్మయొక్క యుత్పత్తి చెప్పఁబడినదిగాని యొకబ్రహ్మయన్ననియమము లేదు. ఇట్లనేక బ్రహ్మలుపుట్టిరని యెఱుంగుము. మరల కృతయుగంబును తిరిగి త్రేతాయుగంబును తిరిగి ద్వాపరయుగంబును మరల కలియుగంబును ప్రవర్తిలుచు ప్రవర్తించుచున్నది.

ఈ సర్వంబును మరల మరలఁ బ్రవర్తించుచున్నదిగాని కాలాంతరమందైనను తిరిగియేది ప్రవర్తించదో యేవస్తువేమిగిలియున్నదిగాని యట్టి కూటస్థమైనట్టియు నిత్యమైనట్టియు వస్తువు మఱిలేదు. కూటస్థమునఁగా నన్నివస్తువులుఁజేయుటకు స్థానమైన దాఁగలి కూటమనఁబడును. దానివలెనిర్వికారముగానుండెడి వస్తువు కూటస్థమనఁబడును. ఓ శ్రీరామచంద్రా! యీ జగద్రూపమైన మాయాస్వరూపముయొక్క వర్ణనమునకై మీకు దాశూరోపాఖ్యానమును జెప్పెదవినుము.

—•—

దాశూర కథ.

ఈ భూతలంబున విచిత్రమైన పుష్పఫలాదులతోఁ గూడిన కదంబ వకుళ పున్నాగాది వృక్షంబులును విచిత్రమైన విహంగంబులుంగల మగధదేశంబుగలదు, అందుఁ గదళివనంబునకందు

హిమవచ్ఛైల శిఖరమందున్న యొక గిరికందర ప్రాంతంబందు దాశూరుండను ధర్మాత్ముండను మహాతపోధనుండు వెలయుచుండెను. దాశూరుండనెడి మునివరుండొకఁడు గలఁడు. అతని తండ్రి శరలోముండనెడి నామముగలవాఁడును కంజభవబ్రహ్మయున్నట్లుగా సకలజగంబులయందును ప్రసిద్ధినొందినవాఁడునయి యా గిరికందరంబునుండఁగా నతనికి బృహస్పతికి కచుండువలె భూసురవంశవార్ధి పూర్ణసుధాకరుండగు నా దాశూరుండుద్భవించెను. అతనితోఁగూడ నలశరలోముండనేక యుగగణంబులు సుఖముగానుండి గూఢముగ పక్షి విడిచి పెట్టినట్లుగా శరీరంబు విడిచి స్వర్గగాంబునొందెను. దాశూరుండును తలిదండ్రుల వియోగమువలన బహుదుఃఖితుండై హేమంతఋతువునందు బక్కచిక్కిన వలె వాడి శోకింపుచుండఁగా వనదేవత కనికరబడి కొండనుండి యిట్లోదార్చెను.

మహాప్రాజ్ఞుఁడవైన యో మునిపుత్రా! నీవజ్ఞానివలె వ్యర్థముగా నెందుకు దుఃఖించెదవు? ఈ సంసారస్వరూపము చంచలమైనదిగా నెందుకు తెలిసికొనవు? ఎట్టి ప్రయత్నము చేసినను నీ సంసారస్థితి చంచలమైనదియేగాని స్థిరముగానుండేది కాదు.

సూర్యునికి ప్రతిదినము కలిగినట్లుగా నుదయించిన దానికి నస్తమయము తప్పదుగావున నీ జగంబున బుట్టినవారలవశ్యము మృతిఁజెందకమానరు. కాఁబట్టి వృద్ధులగు తలిదండ్రులను గురించి వ్యర్థముగా నెందుకేడ్చెదవు. అని వనదేవత పల్కఁగా నా దాశూరుండా యాకాశవాణినివిని శోకమును విడిచి తపశ్శీలుఁడై దుఃఖమును వదలి తండ్రులకుఁ బారలౌకికవిధులన్నియు తీర్చి తపమాచరించుటకు దృఢనిశ్చయము గలవాఁడై ఘోరతపంబునకుఁ బూనుటవలనను తత్త్వజ్ఞానవిహీనుండగుటవలనను పావనమైన భూతలమందుఁ దప్పటము పవిత్రమైనదని బుద్ధిలో నీ భూతలము పవిత్రమైనదిగాదనియు, వృక్షాగ్రమందున్న పల్లవము మిక్కిలి పవిత్రమైనదనియు తలంచి పక్షివలె నట్టి వృక్షాగ్రస్థితి సంభవించుటకై యగ్నిహోత్రుని గురించి హోమము గావించెదనని నిశ్చయించి జ్వలనుని బ్రజ్వలింపఁజేసి యందు తన భుజమండలమునుండి మాంసఖండంబులనుదీసి హోమము చేయఁగా నగ్ని తనవాఖ్యమున నున్న మాంసమును దేవతలకిచ్చినఁ భస్మముకాదని పోవుగాకయని యాలోచించి బృహస్పతికి బ్రహ్మప్రత్యక్షమైనట్లు దాశూరునకుఁ గరుణతోఁ బ్రత్యక్షమై యో విప్రకుమారా? మనస్సులోనున్న కోరిక నిగ్రహించి నట్లుగా నీకిష్టమైన వరమును గ్రహింపుమని పల్కఁగా దాశూరుండు లేచి సాష్టాంగ దండప్రణామంబులాచరించి గద్గదస్వరముతో నో పావకా! యిదివరకున్న భూతలమందు పావనమైన ప్రదేశమున్నట్లు గనుపించదు గావున బవిత్రమైన వృక్షాగ్రమందు నివసించియుండునట్లు కరుణించి వరమొసంగుమని వేఁడఁగా నగ్ని హోత్రుఁడట్లేయగుఁగాకయని పల్కి స్వస్థానమునకుఁ బరుగమువలె వచ్చుటకంతర్ధానమొందఁగా విప్రుఁడు దాశూరుఁడు మిక్కిలియానందితుండై యంబరంబునాశ్రయించియున్న యొక కదంబవృక్షమునుజూచి దానియగ్రంబు నధిష్ఠించి యంతరిక్షమంతయు వ్యాపించియున్న యొక యున్నతశాఖాగ్రమందున్న రమ్యమైన వృక్షపల్లవమందు గూరుచుండి సకలదిక్కులయందును దృష్టినిబరపి పరికించి మిక్కిలి కౌతుకముతో నాకాశమును చూచి నదీప్రవాహంబులను బర్వతంబులను సమీపముగానున్న మేఘమండలమును గనుఁగొ

నితనమనంబు నన్నిదిక్కులనుండి మగలించి స్వార్థరహితుండనై పరమార్థ జ్ఞానము తేనంభనఁగగ్మల యందేనిష్ఠగలవాఁడనై నశ్వరఫలంబులయందు శాశ్వతమన్నబుద్ధిచే నత్యాసక్తిఁగల్గి మనోరథంబుచే సఖలయజ్ఞంబులను జేయనుద్దేశించి శాఖాగ్రస్థిత పల్లవమునందు మఖాసీనుఁడనై పదిసంవత్సరములనతను బహుదక్షిణలతో వివిధంబులగు నశ్వమేధ గోమేధ నరమేధాది క్రతువరంబులచే దేవతలకుఁ దృప్తిగావింపఁగా నెక్కుల్మషంబైన యత్నవిమనంబునందు బలాత్కారంబుగా నీఖిల దుఃఖంబులను బోఁగొట్టికి పరమార్థజ్ఞానముదయించెను. పిమ్మటఁ క్షీణించిన మాయావరణము గలవాఁడగుటచేఁ బోయిన దుష్టవాసనలుగలవాఁడగుచునుండి యా దాశూరుండొకనాఁడు తానున్న కదంబశాఖాగ్రపల్లవంబుననిల్చియున్నట్టియు, పద్మపత్రంబులవంటి నేత్రంబులుగల్గినట్టియు, భాసురకుసుమంబులంబరంబుగాధరించినట్టియు వినయభూషితయగు వనాధి దేవతనుగ నుంగొని దయాన్వితుండనై నీ వెవతెవు? నీమనంబునయున్న కోరికయేమి? ఇప్పుడు నా యెదుట నున్న కారణమేమియని యడుగఁగా నాతరుణీమణి నిరుపమతపోవైభవముగలయో మహాముసీంద్రా? సుగుణసాంద్రా? యేవిపొందశక్యముగానికో అవిగురుజనుల యనుగ్రహంబువలనఁ బొందఁబడుచున్నది. కావున నిన్నొకవరమును గోరఁదలంచి నీ దరికరుగుదెంచితిని అది యేమనిన.

చైత్రశుద్ధత్రయోదశి దినమున దేవేంద్రుని నందనవనమందు విశేషవైభవంబులో మన్మథోత్సవంబు జరుగుచున్నందున నచ్చట త్రిజగములయందుగల వనదేవతల సభయగుచున్నందుచే నీ వనాధిదేవతనైన నేను తక్కిన వనదేవతలతోఁ గూడ సంతసంబున నచ్చటికేగితిని గాని మారలందరును పుత్త్రికలతోఁగూడి మిక్కిలియుత్సవముతో నుండఁగ గాంచియట్టి పుత్రసంతతిగల్గనందున మిక్కిలి పరితపించుచుంటిని గావున స్వామినాథ? నీవు సకలార్థంబులకును కల్పవృక్షమువంటివాఁడవైనందున నాయందు కరుణించి వేగముగా నొకపుత్త్రిని నాకొసంగవలయును. అట్లుగాకున్న నన్ని హింసాత్మునకీతి నుప్పు నానంబుతోఁగా జేయుదునని పల్కుచున్న యా వనదేవత నాదాశూరుండు గాంచియుండహో సముగానించి తనహస్తమందున్న పుష్పస్తబకము ననుగ్రహంబుతో నొసంగి యో తన్వంగి సద్గుణసంపన్నంబును తలఁ బూనినట్టియు, మనోహరుడైన యొకసుపుత్త్రిని నాకనామసంబునకుఁ గనఁగలవుగాని మరణావేశరూపమైన పాపంబులోఁగూడి నీ చేయాచింపఁబడినందున నా సుతుండు జ్ఞానహీనుండై బహుకష్టంబుచే జ్ఞానవంతుఁడగుచున్నాఁడని పల్కి పరివర్త్య జేయుచున్నానని ప్రార్థించుచున్నట్టియు నిర్మలమైనముఖపద్మముగల యాలలనాలలామను వీక్షించి పెట్టి పరమాత్మపరుండై యుండెను.

— పిమ్మట నాకాంతామయుఁ దనసదనంబు కరిగి మతికొంత కాలంబేగినయనంతరంబునఁ అట్టి

బండ్రెండు సంవత్సరంబుల వయస్సుగల సుకుమారుని వీక్షించికొని యా వనదేవత యా దాశూరునివలకు రుగుదెంచి నమస్కరించి మన్నికమీఱ నచ్చటఁ గూరుచుండి చూతవృక్షమును గూడి యా తుమ్మెదవలె మృదువాక్కులచేఁ బలుక నారంభించెను.

ఓ భగవంత? మనకుమారుఁడైన యీ బాలుండు సకలవిద్యలయందును నాచే ప్రవీణుఁడుగాఁ జేయఁబడెనుగాని జ్ఞానము మాత్ర ముపదేశింపఁబడలేదు. కావున ఓ నాథ? వీఁడు జ్ఞానహీనుఁడైనందువలన సంసారమందు వివశుఁడై పీడింపఁబడుచున్నాఁడు. కాబట్టి కృపచే వీనికి జ్ఞానముపదేశింపవలయునని పల్కుచున్న యా లతాంగనిగనుంగొని యోయబలా? యీ సుతుని నాశిష్యునిగా నిచ్చుట మునిది శ్లాఘ్యమని యాముని పల్కఁగా నా మానినీమణి చనియె.

అంతట నాకుమారుఁడు సూర్యుని యెదుట నున్న సూరుఁడువలెఁ దనతండ్రియొద్ద శుశ్రూష జేయుచుండఁగా నా దాశూరుండు విస్తారమైన కథాక్రమంబులతోఁ గూడినట్టియు, ప్రత్యక్షమైన శబ్దార్థములతోఁ గూడిన యాఖ్యాయికాశతంబులచేతను పరోక్షవృత్తాంతంబులతోఁ గూడిన యాఖ్యానశతంబులచేతను వేదవేదాంతనిశ్చితంబులగు నితిహాస దృష్టాంతంబులచేతను స్వబుద్ధికల్పితంబులైన దృష్టాంతంబులచేతను విచిత్రమైనవాక్యంబులచేతను సావధానముగా బోధించెను.

ఓ శ్రీరామచంద్రా? మున్నొకనాఁడు నేను కైలాసమందున్న నదియందు స్నానమును జేయుటకు వచ్చియుంచి సప్తర్షిమండలమువలన నదృశ్యుండై నభోమార్గముచే నిర్గమించి యర్ధరాత్రసమయంబున నొక్కరుండును వెళ్ళుచుండఁగా నొకవనంబున దాశూరుండున్న యున్నత వృక్షము తటస్థించెను. అందుఁ బద్మమందున్న తుమ్మెదరొదను తిరస్కరించుచున్న మనోహరమైనధ్వని దూరమునుండి వినిపింపఁగా నదత్సమీపంబున కరిగియుంటిని. అప్పుడా మునివరుండు తనకుమారునిఁ బిలిచి పలికినకథను జెప్పెద నాకర్ణింపుము. అది మిక్కిలి యాశ్చర్యకరమైనదియు, పరాత్పరుని వృత్తాంతములో సమానమైనదియుగాన సావధానంబుగా నాకర్ణింపుము.

—•—

దాశూరుఁడు కుమారుని బోధించుట.

ఓ పుత్రక? పరాత్పరుని వృత్తాంతమునకు సరియైనట్టియు, మహాశ్చర్యకరమైన యొక విచిత్రమగు నాఖ్యాయికను వర్ణించెద నాకర్ణింపుము. మహావీర్యుండును, భువనత్రయ విఖ్యాతుండును, శ్రీమంతుండును జగదాక్రమణసమర్థుండును సోఢుఁడని స్వచ్ఛుఁడని నీ మొదలైన నామంబులు గలవాఁడును నగు నొకమహారాజు గలఁడు. ఏ యీ మహారాజు యొక్క యాజ్ఞను సకలభువనాధిపతులు సత్తమమైన చూడామణివలె శిరస్సులచే ధరించుచున్నారో? అట్టి యీ మహాత్ముని యొక్క సాహసము నేతనే ప్రకాశించుచున్నాఁడు మిక్కిలి యాశ్చర్యకరమైన నానావిధవిహారములను గలవాఁడు ముల్లోకంబులలోను నెవనిచేనైనను వశీకృతుండు గాఁడు.

ఎవని యారంభములు సుఖదుఃఖంబులనెడు సంగుప్త సముద్రతరంగంబులవలె శక్యంబగులరి గావో మహావీర్యవంతులైన రిపువనితయును శస్త్రంబులచేనైనను, నగ్నిచేనైనను, జలదేవిచేనైనను, పిడికిటిచే నాకాశమువలె నాక్రమింపబడదో యెలచేనైన నిర్మాణంబులచే భస్మంబులయిన యెవని యొక్క విశాలారంభముల నంత్యోపేంద్రమహారాధులయిన నెంతమాత్రమును నాక్రమింపంజాలరో యట్టి సార్వభౌముడను మహారాజు నవద్వారంబులు గలుగు చుట్టును సముద్రమైనట్టియు, సత్త్వరజస్తమోగుణరూపంబులైనట్టియు నుత్తమ మధ్యమాధమంబులైన మూడుదేహంబులు గలవు. ఆ దేహంబులు సుజ్ఞగంబులును నాక్రమింపబడియున్నవి. ఆ మహారాజా శరీరంబులతో గూడి పత్తనమనె నతివిస్తారమైన యాచిదాకాశంబునందే పుట్టి యచ్చట నేయుండి లీనమగుచున్నాడు.

మఱియు నట్టియనంతమైన చిదాకాశంబునందే యనేకాల్పభువనంబులనెడి విస్తీర్ణమైన వీధులుగలిగినట్టియు, ఊర్ధ్వాధోలోకభేదంబుల నైదిలి భాగత్రయంబునచే నలంకరింపబడినట్టియు, వనోద్యానమాలికలచే వ్యాప్తమైనట్టియు, మేరుమందరాది క్రీడాశైలంబులు గలిగినట్టియు, ముక్తాలతలవంటి నదులచే వ్యాప్తమయినట్టియు, సముద్రంబులనెడి వాపీసమూహంబుచే భూషితంబైనట్టియు, నెన్నటికి క్షీణించకుండ వెల్గుచున్న శోభాగంబులైన చంద్రసూర్యులనెడి దీపద్వయంబుచే బ్రకాశితంబగు బ్రహ్మాండంబనెడి యొకనగరంబా సార్వభౌమ మహారాజుచే నిర్మింపబడియె.

మఱియు నతివిస్తారమయిన యా పట్టణంబునందే సుందరమైనట్టియు, సంచరించుచున్నట్టియు, దేహరూపంబులైన యంతర్గృహంబులా రాజుచే నిర్మింపబడెను. అందు గొన్ని యూర్ధ్వభాగంబునందును, గొన్ని మధ్యభాగంబునందు, గొన్ని యధోభాగంబునందును నున్నవి. శిరోరుహరూపంబులైన తృణంబులచే గప్పబడినట్టియు, శ్రోత్రాదినవద్వారంబులచే నలంకరింపబడినట్టియు, నిరంతరమును నత్యంతవాయుసంచారముగల నాసారంధ్రాదిబహుగవాక్షంబులుగలిగినట్టియు, చక్షురాదిజ్ఞానేంద్రియంబులనెడి దీపపంచకంబుచే బ్రకాశించుచున్నట్టియు, దేహధారణకారణంబులైన వాతపిత్తకఫంబులనెడి మూడాధారస్తంభంబులు గలిగినట్టియు, నెముకలనెడి శుష్కదారువిశేషంబులు గలిగినట్టియు, మాంసంబనెడి మృత్తికయు, చర్మంబనెడి సున్నపైన పైపూతయుం గలిగినట్టియు భుజాద్యవయవరూపమయిన వీధులు గలిగినట్టియు నా గృహములందు మహాత్ముండైన యా రాజు మాచినంతమాత్రంబున నే భయపడెడి యనగా తత్త్వజ్ఞానంబుచే నీవ శీఘ్రంబుగ దగినవాడని తాత్పర్యము.

అట్టి యహంకారరూపమయిన మహాయత్నులు రక్షకులుగా మాయచే నిర్మింపబడెను. ఆ సార్వభౌమ మహారాజు కలాకౌశలంబు ఇత్తులనెలె వానియందు వివిధమయిన క్రీడల నుపల్పించుచుండెను. మఱియు నో పుత్రక! ప్రసిద్ధంబులైన యా శరీరశతంబులయందు నా రాజా యత్నులతోగూడ విలాసముగా నుండి యచ్చటినుండి బయలుదేరి యెప్పటికో నను నాదును. [illegible] యైన యా రాజునకు మందస్మితముగా [illegible] యగుపురవర్ణనగా [illegible] పటంతరమును [illegible]

లయమునకైనది యిట్టిగలుగఁగాఁ బిమ్మట భూతావేశముగలవాఁడువలె బహువేగముగా నవ్వు నుండి బయల్వెడలి గంధర్వనగరమువలెనున్న యీ పురంబును బొందుచున్నాఁడు.

చలచిత్తుఁడైన యీ రాజు తన వినాశమునకై యందియున్న పుట్టినట్టిదాయెనా శీఘ్రంబుగా నశించుచున్నాఁడు. మరల సముద్రమువలనఁ దరంగమువలె సంభ్రమించుచున్నాఁడు. మరల మహారంభములుగల వ్యాపారమును జేయుచున్నాఁడు. తన స్వకీయములైన వ్యవహారమును తానే తిరస్కరించుచున్నాఁడు.

మఱియు నజ్ఞుఁడనైతిని దుఃఖితుఁడనైతిని ఇంకనేమి సేయుదునని శోకించుచున్నాఁడు. ఒకప్పుడు సంతసించుచున్నాఁడు. మఱియొకప్పుడు దైన్యమొందుచున్నాఁడు. మహామహిమగల యీ మహారాజవాయువేగముచేత నాకులత్వము నొందిన సముద్రంబు చందంబునఁ జంచలాత్ముఁడై పానముసేయు చలించు నడచు విజృంభించు మఱియు ప్రకాశించును. భాస్కరుఁడు యుగ్ర ప్రకాశించకయుండునని ఇట్లు దాశూరుండు తన యునికి తెలిసికొనక తెల్పి తానిట్లు శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! దాశూరుండు యీ రీతివల్లఁగా నతని కుమారుండు జంబూద్వీపస్థితకదంబవృక్షాగ్రంబున నాసీనుండైన పితృనాశయుండగు తండ్రిని నిశీథసమయంబున నిట్లు ప్రశ్నించెను. ఓ తండ్రీ! నీచే జెప్పఁబడిన వస్త్వర్థుఁడనెడి యుత్తమాక్షులుగల యీ మహారాజెవఁడు? అతని సంబంధమైన యీ వృత్తాంతమేమి? ఇది యంత్రయు వివరంబుగాఁ జెప్పవలయునని యడుగఁగా దండ్రి యిట్లనియె. ఓ పుత్రకా? దేనివలన సంసారచక్రము తత్త్వము నీవెఱుంగగలవో యుక్తి దానిని వివరించెద నాకర్ణింపుము.

సత్తుగానిదైయభ్యుదితమైన మహారంభములుగలదియు నసుమయంబుగానిదై యత్యంతము విస్తారమైనదియునగు నీ సంసారస్థితి యెదిగలదో యదియే నావేఁశ జెప్పఁబడినది. అందు బరమాకాశంబువలనఁ బుట్టిన సంకల్పమే స్వార్థుఁడనెడి మహారాజు. అతఁడు త్వరగాహయము లేక నేతనంత టతానే పుట్టుచు లీనమగుచున్నాఁడు

విస్తారమైన యీ సకలజగమునతని స్వరూపమని యెఱుంగుము. అతఁడే పుట్టఁగాని సర్వంబును బుట్టుచున్నది అతఁడు నశించెనేని యిదియును నశించుచున్నది. బ్రహ్మవిష్ణురుద్రాదుల తనయందే ఉంచుచున్నట్లు. అతఁడు ప్రతిభాసానుసంధానమునఁగా భావనామాత్రంబుచే బరమేష్ఠిత్వమునొంది శూన్యంబైన యాకాశంబున నీజగత్త్రయంబను పురంబును నిర్మించెను.

ఏపురమందు లోకపాలకులతోఁ గూడ బదునాల్గులోకంబులును మహారథ్యంబులనగా రథసంచారంబునకు దగిన వీథులుగానుండునో, ఏది యూర్ధ్వాధస్థ్యాదిలోకంబులనెడి ఘట్టంబులచేమాఁదు భాగంబులుగానుండునో, ఏపురమందు బరిదృశ్యమానంబులగు వనోపవనములు కలుగు ద్వాదశవనంబులుగానుండునో, ఎక్కడ మేరుమందరసహ్యాదులయా దిగిరివరంబు క్రీడాశైలంబులుగా

నుండుంగ్రానో, ఎచ్చట శీతోష్ణకాంతులుగల చంద్రసూర్యులు గాలిచే నశించని దీపంబులుగాఁ బ్రకాశించుచుండిరో, ఎచ్చోట సూర్యకిరణమువలెఁ జలించుచున్న తరంగంబులే గొప్పముత్యంబులుగాఁ గల్గి ప్రవహించుచున్న నదులే ముత్యాలహారములుగాఁ బ్రకాశించుచున్నవో, ఏపురంబున నిత్య క్షీరాంబుధి జలంబుగాఁ గల్గినట్టియుఁ, మణులే రత్నమణి సాంకురంబులుగాఁ గల్గినట్టియు, బడబానలంబు పద్మంబుగాఁ గల్గినట్టియు, సప్తసముద్రంబులే యోడ్డనబావులుగాఁ బ్రకాశించుచున్నవో యట్టిజగత్త్రయరూపమైన పురంబునందు సంకల్పమహారాజుచేఁ దన క్రీడార్థంబై చిత్రమైన దేహంబులనెడి యంత్రగృహంబులు కల్పింపఁబడియె.

అందుఁ గొన్ని దేవనామంబులుగలవి యూర్ధ్వలోకంబునను, నరనామంబులుగలవి మధ్యలోకంబునను, నాగాదినామంబులుగలవి యధోలోకంబునను నున్నవి. అట్టిదేహంబులనెడియంత్రగృహంబులు వాయుయంత్రప్రసారంబుచే సంచరించుచున్నవై మాంసంబులనెడి మృత్తికావికారంబులుగలవై తెల్లనియెముకలు కమ్మదారువులుగాఁ గలవై, బహువిధంబులైన చర్మంబు లెరువుపైన పైపూఁతగాఁ గలవై, కేశంబులనెడి నల్లనితృణంబులే యుల్లాసంబుచే రచియింపఁబడిన పైకప్పుగాఁ గలవై, కర్ణాక్షినాసారంధ్రాదులు నవద్వారంబులుగాఁ గలవై, కర్ణాక్షినాసాంతాళ్వాదులు గవాక్షంబులుగాఁ గలవై, భుజాద్యవయవంబులు వీధులుగాఁ గలవై, చక్షురాది జ్ఞానేంద్రియపంచకంబు దీపంబుగాఁ గలవై, వాతపైత్యకఫంబులాధార స్తంభంబులుగాఁ గలవియునై, భాసిల్లునట్టిదేహంబులనెడి యంత్రగృహంబులయందు మాయాబలంబునవలన నా సంకల్పరాజుచేఁ బరమాలోకనమునఁ గాఁ దేరిచూచుటచే భయపడెడి యహంకారంబులనెడి మహాయక్షులు రక్షకులుగాఁ గల్పింపఁబడిరి. అనఁగా బరమాత్మావలోకనంబున నశించువారగుటవలనఁ బరమాలోకనమున భయపడుటయని తాత్పర్యము.

మఱియు నసత్యమైన యా సంకల్పమహారాజు మిక్కిలి యసద్భావులగు సకలాహంకారయక్షులతోఁ గూడి దేహంబులనెడి గేహంబులలో మిగులఁ గ్రీడించుచున్నాఁడు. సముద్రంబునఁ దరంగములవలె దేహగేహంబులయందు క్షణమాత్రంబున నభ్యుదయంబు నొందుచు క్షణమాత్రంబున దీపమువలె శాంతించును. ఎందువలన నతండు సంకల్పింపఁబడిన వస్తువులను క్షణమే చూచున్నాఁడో యందువలన ముందునిర్మింపఁబడఁగల పురంబునుఁ గూడఁ గోరినప్పుడే పొందుచున్నాఁడు. తనసంకల్పాభ్యాసంబుచే శీఘ్రంబుగా నశించుచున్నాఁడు. అనఁగా సంకల్పమేస్వరూపముగాఁ గలవాఁడు గావున నట్టిసంకల్పము లేనప్పుడు నశించుచున్నాఁడని తాత్పర్యము.

తనయునికి విస్తారమైన యే జగద్భ్రాంతిదుఃఖము ను వినశింపఁ జేయుచున్నాఁడో ఆ యీ జగద్భ్రాంతిదుఃఖము అనంతమగు నాత్మదుఃఖముకొఱకే యగుచున్నదిగాని తనయానందముకొఱకును సుఖంబుకొఱకు నెన్నఁడును గాదు. తనలేకపోవుటచే నీజగద్భ్రాంతమైన దుఃఖంబును చీఁకటి తను నశించుటచే నంధతను బోఁగొట్టునట్టుగానే పోఁగొట్టుచున్నాఁడు. తన చేష్టచేతనే రో

దనము చేయుచున్నాఁడు. సంకల్పింపఁబడిన యాసందేశముగలవాఁడగుచు నిశ్చితబడిన కంటకముగ లవాఁడై సంతసింపుచున్నాఁడు.

జగత్త్రితికి గారణమైనట్టియు, తమస్సు సత్త్వము రజంబు అనెడి పేరుగలిగినట్టియు, అధమము, ఉత్తమము, మధ్యమము నైన మూఁడు దేహములాధారమునకుఁగలవు. అందుచే మోహరూపమైన సంకల్పము నిత్యము ప్రాకృతచేష్టయనఁగా మూఢత్వముతోఁగూడిన వ్యాపారముచే వికృతి కృపణత్వమనఁగా దైన్యము నొంది క్రిమికీటత్వము నొందుచున్నది.

ధర్మజ్ఞానంబులకునికిపట్టై సత్త్వస్వరూపమైన సంకల్పముసమీపమందున్న కైవల్యమనఁగా బరమాత్మైక్యభావముగలదై సామ్రాజ్యపదమునందున్నట్లుగానుండుచున్నది. రజోరూపమైన సంకల్పము లోకవ్యవహారముగలదై పుత్రదారాదులయందనురాగముగలిగి యెల్లప్పుడు సంసారమందు ప్రవర్తించుచున్నది. అట్టి సంకల్పమీ మూఁడువిధములైన రూపములను బరిత్యజించి పిమ్మట నాత్మపరిక్షయమనఁగా దనయొక్క క్షయముగలుగునప్పుడనఁగా దృశ్యానుసంధానము లేనప్పుడని భావము పరమపదమును బొందుచున్నది.

కావున మహాబుద్ధిమంతుఁడవగు నీవను సమస్తదృష్టులను పరిత్యజించి మనస్సుచే మనస్సును నిగ్రహించి బాహ్యాభ్యంతరంబులైన యర్థంబులయందలి సంకల్పమును క్షయంబు నొందింపుమా?

అట్లుగాక వేయిసంవత్సరములు దారుణమైన తపస్సుచేసినను సంకల్పక్షయము వినాగా సిద్ధిగలుగదు. పాతాళమందున్నను, భూమియందున్నను, స్వర్గమందున్నను, సంకల్పోపశమము వినాగా నింకొకందైనను మఱియొకయుపాయము లేదు. కావున బాధారహితమైనట్టియు, సర్వకారణమైనట్టియు, సుఖకరమైనట్టియు పరమపావనమైన సంకల్పోపశమంబు విషయమై పౌరుషయత్నంబుచే బ్రయత్నము సేయుమా?

సంకల్పంబనే తంతువునందు సకలభావంబులును గ్రుచ్చఁబడియున్నవి. కావున నా సంకల్పము చేతంతువు ఛేదింపఁబడినచో హింసాకరంబులయిన సకలపదార్థంబులును శిథిలంబులై యెచ్చటికిఁబోవుచున్నవో తెలియఁబడవు. కనుక నిస్సంకల్పుండవై జ్ఞానవశమునఁ బ్రాప్తమైన వ్యవహారమును జేయుచుండుమా? సంకల్పక్షయముగలుగఁగా చిత్తనఁగా నాత్మ దృశ్యంబునకభిముఖత్వంబునొందకుండెననఁగా స్మరింపకుండనుండుచున్నది.

కావున నీవు పరమార్థత్వంబునొంది ముందుగా వికల్పజాలంబును బొత్తుగా విడనాడి సుషుప్తియందువలె నిశ్చలమయిన చిత్తవృత్తిగలవాఁడవై యనంతమయిన సుఖంబుకొఱకు రెండవ వస్తువులేని పరమపదంబెద్దిగలదో దానినిబొందుమని యానతిచ్చిన తండ్రివాక్యములువిని పుత్రుండిట్లనియె. ఓ తండ్రీ! యీ సంకల్పమెటువంటిది? ఎట్లుద్భవించినది? ఎట్లువృద్ధినొందుచున్నది? ఎట్లునశించుచున్నదని యడుగఁగా దాశూరుండిట్లనియె.

సంకల్పస్వరూపము.

ఓ పుత్త్రికా! ద్రష్టృదర్శనదృశ్యస్వరూపమునఁగా సంపుటసమమగు నీజగత్కంటకమైయున్నదన్ని చిత్తమాత్రస్వరూపమయినట్టియు, అనర్థకమయినట్టియు, ఆత్మసంకల్పరూపమయిన యేచిత్తముగలదో దానికి ప్రతికూలముగాను దృశ్యభోగాభిముఖముగను గలదో యాసంకల్పము యొక్క యాకారమునఁగా సూక్ష్మస్వరూపము తెలియఁగలదు. చిత్తముయొక్క సూక్ష్మముచేత జారి స్వప్రతిష్ఠమయిన స్వరూపముగల దృశ్యాభిముఖస్వరూపమయిన యీ సంకల్పాంకురము మెల్లమెల్లగా జీవస్వరూపమును దృఢముగాఁ జూరించియుండునయిన ప్రపంచభావముగాఁ బలిసి పెంచుచు ఘనత్వమును బొందుచున్నది. ఎట్లనిన.

మేఘము మొదలగు నాకాశరూపమున గర్భమునొంది మెల్లమెల్లగా నానావిధముల నల్లుకొని నిబిడత్వమునఁగా జలరూపనిర్మలించుటకొఱకు ఘనత్వమును బొందుచున్నది. అట్లుగాఁ జేయుట తాత్పర్యము. అట్టియాత్మచైతన్యము దృశ్యమును దర్పణమువలెఁగా భావించుచున్నదై బీజమంకురమునువలె సంకల్పత్వమును బొందుచున్న దానివలె నుండుచున్నది. అనఁగా దృశ్యమును చిత్తముతోఁ గూడఁ జేయునట్లు భావించుటయే సంకల్పమని తాత్పర్యము. సంకల్పత్వమును బొందుచున్నదివలె నుండుచున్నదనుటచే నీదృశ్యము భ్రాంతిమాత్రకల్పితముగాని వాస్తవముగాదని తాత్పర్యము.

ఏందువలన నసత్కల్పనమే యనఁగా లేనిదానిని స్మరించుట యేసంకల్పమగుచున్నదో అంటుపడిన నా సంకల్పము దినదినాంతరము సాపేక్షించినదగుచు జలిన స్వయముగానే పుట్టుచున్నది. స్వయముగానే శీఘ్రముగా వృద్ధిఁ బొందుచున్నది. అట్టిసంకల్పము కేవలము దుఃఖముకొఱకే యగుచున్నది గాని యొకప్పుడును సుఖముకొఱకుఁగాదు. కావున విడువఁదగినదేయని తాత్పర్యము. దానిని విడువఁదగిన యుపాయము వినుము. నోపుత్త్రికా! సంకల్పమును బ్రవర్తింపఁజేయక యుండి యనఁగా దృశ్యమును స్మరింపకుండనుండి జగద్భ్రాంతియందు భావమునుంచకుండవలెనని యట్టి నిస్సంకల్పమాత్రముచేతను జగద్భ్రాంతిలేదన్న భావముచేతను నీవును శుభయోగ్యురాలవగుచున్నావు.

ఈ సంకల్పనాశనమును సాధించుటకు ప్రయత్నము నక్కరలేదు. ఎట్లనఁగా సంకల్పమును బ్రవర్తింపఁజేయకయుండుట మాత్రముచేతనే యణఁగిపోవుచున్నది. అతిమృదువైన మల్లికాపుష్పమును నలిపివేయుటకు ప్రయత్నమెంత గావలయునో యింతమాత్రముగాని యీసంకల్పనాశనమునకు ప్రయత్నమక్కరలేదు.

సుఖసాధ్యమయిన యుపేక్షచేతనే నివర్తింపఁదగినదని తాత్పర్యము. మనన శీలుండవైన యో పుత్త్రికా? అంతర్ముఖమునఁగా నాత్మానుసంధానపరమయిన సంకల్పముచే బహిర్ముఖమునఁగా జగద్భావనామయమయిన సంకల్పమును భేదించియు శాస్త్రసజ్జనులయొక్క సాంగత్యముచే ధీరత్వమొందినట్టియు, అందువలననే పరితపించని మనస్సుచే నిరంతరము చింతచేఁ బరితపించుచున్న మనస్సును భేదించియు, సంతతంబును సుఖప్రదంబగు స్వాత్మానందపదమునొందుము. ఇంతమాత్రయునకు మహత్కార్యమయినదేదిగాగుచున్నది.

సంకల్పమనకు బహిర్ముఖత్వమే దిగఁబడో దాని నివృత్తికొఱకు జగమునకాకాశమువలె శూన్యత్వమును జెప్పుచున్నానువినుము. ఈయాకాశమెట్లు శూన్యమయినదో అట్లుగానే యీజగంబును శూన్యమయినది. వికారణంబువలన నీజగంబు నాయాకారంబును నీయందు నజ్ఞానమయమయిన వికల్పమువలనఁబుట్టినవో విస్తారముగా వ్యక్తమైనవో ఆకారణంబు వలన వికల్పముచేఁ గల్పింపఁబడినట్టి రెంటియందును సమముగానుండుటచే శూన్యమయినవని తాత్పర్యము. ఓ వత్సా? స్వాభావికమయిన మలము పురుషప్రయత్నంబువలన నెట్లు నివారించుచున్నదనిన నవహననమనఁగా దంపడము మొదలయిన క్రియలచేఁ దండులములయొక్క తుష రూపమయిన మలమెట్లుపోవుచున్నదో అమలము వర్షాకాలచేఁ గరుగుటవలనఁ దామ్రముయొక్క కళంకరూపమయిన మలమెట్లుపోవుచున్నదో అట్లుగానే శ్రవణమననాది క్రియలచేఁ బురుషునియొక్క యజ్ఞానరూపమయిన మలము పోవుచున్నది.

ఓపుత్రికా! తండులమునకువలె జీవమునకు నజ్ఞానరూపమలము సహజమయినప్పటికి తప్పక నశించుచున్నది. సందేహములేదు. కావునఁ బ్రయత్నము సేయుమా! ఓపుత్రికా! విస్తారమయిన సంపదలయొక్క స్ఫురద్విలాసంబులు మదీయంబులను వృథాభ్రమ నియంత్రణ యందు లేఁపోవుగాఁక, నీవున్న విస్తారమయిన యావిలాసంబులను యీసర్వంబును దానేదే యు యాత్మతత్త్వమే ప్రకాశించుచున్నదని దాశూరుండు తనతనయునితోఁ బల్కెనని తెల్పి వెండియు శ్రీవసిష్ఠుండిట్లనియె.

రఘుకులంబనెడి యాకాశంబునకుఁ బూర్ణచంద్రుఁడైన ఓ శ్రీరామచంద్రా! శీతమందిల్లుచునుకుచున్న వారలకులుకులువిని పత్త్రిపుష్పములచే వ్యాప్తమయిన యాకదంబవృక్షాగ్రమందు నేనాకాశమునుండి దిగియుండఁగా నచ్చటికి వచ్చియున్న నన్ను దాశూరుండు చూచి విశాలమయిన శాఖాగ్రమునసుఖాసీనుం జేసి పత్త్రపుష్పాదులచే విశేషము పూజఁగావించెను.

పిమ్మటఁ గాంతాకాంతులకువలె మాకిరువురకును బరస్పరము విచిత్రకథలచే నారాత్రి ముహూర్తమాత్రమువలె నతిక్రమించెను. పిమ్మట నేనా దాశూరునివీడి కొయ్యనడిగి స్నానార్థమయి యరిగితిని. ఓ శ్రీరామచంద్రా? ఈదాశూరాఖ్యాయిక నీకొఱకు చెప్పఁబడినది. దీని వంటిదే జగంబని నీచే భావింపఁదగినది.

గద్య. ఇది దూర్వాసాన్వయ సారసమిత్ర వేంకటనారాయణ శాస్త్రిపుత్త్రి
తత్సత్పుత్ర శ్రీసుందరరామశాస్త్రి భ్రాతృ సూర్యనారాయణ సోమయాజి
నామధేయ విరచితంబగు సంసారతరణి బిరుదంబను వాల్మీకీయ
వాసిష్ఠరామాయణ వచనకావ్యంబున స్థితిప్రకరణంబున
దాశూరాఖ్యానంబను పదిమూడవ సర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము.

ఉపదేశోపాఖ్యానము.

మున్ను వసిష్ఠాచార్యులయిన యతఁడు జగత్తునకు మాయికత్వము చెప్పఁబడియె. ఉత్పత్తిస్థితి ప్రకరణతాత్పర్యంబును సంగ్రహించి యుపదేశప్రకారంబును ప్రతిపాదింపఁగలవాఁడయి శ్రీవ సిష్ఠుండిట్లనియె, ఓ శ్రీరామచంద్రా! అంతము లేనట్టి కాలంబునకు నూఱుసంవత్సరములు ప రిమాణముగల కాలమన్న నల్పకాలమగుచున్నది. అంతమాత్రమునఁగా నీనూఱుసంవత్సరములుమాత్ర మే మహాయువుగాఁ గలవాఁడట్టి స్వల్పాయువునందేమియాస్థను బొందుచున్నాఁడు.

కావున సర్వప్రకారములందు మహాసత్తయనఁగా నాత్మస్వరూపముచేఁ దానంతట పరి పూర్ణుఁడయి యున్నాఁడన్న భావనయేది గలదో యట్టి మహాసత్తారూపమయిన భావము నా శ్రయించినవాఁడవై సుకల్పితమయిన యాస్థను విడిచిపెట్టి నిర్వాసనుఁడయి యనఁగా సంకల్పవిక ల్పాత్మకమయిన మనస్సు లేనందున నైరాశ్యముగలవాఁడవై మిగిలియుండునట్టి యాకారము కలవాఁడవై జగంబున విలాసముచే విహరింపుము?

రత్నము తన కాంతిని దిక్కులయందుఁ బ్రసరింపఁజేయుచున్న యిచ్ఛ లేనిదయి నప్పటికి నా రత్నకాంతి యెట్లు వ్యాపించుచున్నదో పరమాత్మయు నట్లనే నిరిచ్ఛుఁడయి యున్న ప్పటికి నా పరమాత్మసన్నిధి సత్తామాత్రముచే నీజగజ్జాలంబులు ప్రవర్తించుచున్నవి. కావు న నా పరమాత్మయందుఁ గర్తృత్వాకర్తృత్వంబులు రెండు నుండుచున్నవి. ఎట్లన, ఆపర మాత్మ నిరిచ్ఛుఁడనఁగా నిచ్ఛలేనివాఁడగుటవలన నాకర్తయు సన్నిధిమాత్రంబువలనఁ గర్త యు నగుచున్నాఁడు.

ఇట్లు కర్తృత్వాకర్తృత్వంబులు రెండు నాత్మయందున్నందున నందులో దేనియందు నీక భిరుచి యున్నదో యట్టి కర్తృత్వంబైన నకర్తృత్వంబైనను నీ గవ భావనావలంబించి యుం డుము? అట్లుగాక మఱియుం గర్మయందును జేసెదననియెడి యేదృఢభావనగలదో దాని చేఁ బడి ప్రవాహపతితమయిన కార్యమును జేయుచున్నప్పటికి నిరహంకారత్వబుద్ధిచేఁ గర్మముల వా నిచే నీవు ముక్తుఁడవు.

స్వకీయమైయున్న [illegible] విషయంబుల యందు [illegible] కావున [illegible] నిత్యంబును [illegible] భావనచేఁ [illegible] మిగిలియుండు [illegible]. మఱియు [illegible] చేయుచున్నాఁడు [illegible] చెప్పుచున్నారు. [illegible] సకలభోగములను జేయుచున్నాఁడు [illegible] నిశ్చలమైన [illegible] రాగద్వేషములెట్లుగా సంభవించుచున్నవి.

[illegible] మొదలయినవారిచే [illegible] స్వజన్మ [illegible] జగజ్జాలము [illegible] తెలిసి [illegible] మోదంబులు [illegible] గలుగుచున్నది.

[illegible] స్వాత్మ [illegible] సంకల్పరూపమయిన [illegible] మిగిలియుండును. [illegible] బ్రహ్మపరమయిన స్థితి [illegible] చున్నది.

[illegible] బ్రహ్మమయమయిన [illegible] చిత్తము [illegible] జన్మంబని [illegible]! [illegible] సర్వంబును [illegible] కాఁవున [illegible] చేయుచున్నాఁడని [illegible] సర్వకర్తృత్వము [illegible] [illegible] సర్వంబును [illegible] చెప్పుచున్నాను [illegible] నిశ్చయము చేయుచున్నాను [illegible] భావన [illegible].

మఱియు [illegible] బుద్ధి [illegible] స్వపక్షమున [illegible] [illegible] మహాత్ములు [illegible] [illegible] [illegible] ప్రస్తుతమైన [illegible] [illegible].

సహస్రనేత్ర [illegible] ప్రబలతరమైన నేత్రపటలము వీడి రోగరేఖవలె దూరముగా వి
డువంబడినదగుచుండఁగా శుద్ధ [illegible] యగుటవలన సంసారసముద్రము తరింపఁబడుచు
న్నదో యట్టిపరమపదము మేఘపటలము విడిచిపోయిన పిమ్మట వెన్నెలవలె నుదయించుచున్నది.
[illegible] పరిచ్ఛిన్నుఁడనుగాని యంతఃకరణము స్ఫుటంబుగా నాయొక్క
భావనయు నేను సర్వకర్తనని సర్వాత్మకుండనని యెఱుంగుట రెండవభావనయు నట్టి కర్తృ
త్వాధ్యాసలేకుండగు [illegible] సర్వోత్కృష్టుఁడగు [illegible] యగునని యు
[illegible] భావనయు వీనిలో దేనినైన నాశ్రయించి పరమపదవిదులను జ్ఞానులనగు
సాధులచే స్వపదమందుచుకో యట్టి సర్వోత్తమపదంబునను [illegible] యానతిచ్చె. వెండియు శ్రీవ
శిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! వాసనాబంధమే బంధంబును వాసనాక్షయమే మోక్షంబును గా
వున నీవు సకలవాసనలను విడువుము, మోక్షమును గోరుటయు వాసనావశేషమేగావున దాని
గూడ విడువుము. శబ్దస్పర్శరూపరసగంధా భోగవిషయంబులగు మనస్సంబంధంబులైన వాసన
లు ముందుగా విడిచిపెట్టి నిర్మలమైన మైత్రి మొదలగు నామంబులుగల వాసనను గ్రహింపుము.
అనంతరంబు [illegible] సుఖదుఃఖ పుణ్యపాప విషయంబులగు మైత్రి
కరుణ ముదిత ఉపేక్ష మొదలగు [illegible] గలుగుచున్నట్లు
గా [illegible] భావించుచు భోగవాసనలను విడిచితేని మనస్సు నిర్మలముగా ను
డుచున్నది.

పిమ్మట నా మైత్ర్యాది వాసనలతోఁ గూడి వ్యవహరించుచున్నప్పటికి నంతఃకరణమందు
వానిని గూడ [illegible] చిన్మాత్రవాసనయున్న గాజ్ఞానమాత్రస్వరూ
పమైన పరమాత్మయందే యిచ్ఛలేనివాఁడవై యుండుము. పిమ్మట మనోబుద్ధులతోఁ గూడిన
యా చిన్మాత్రవాసనను గూడ విడిచిపెట్టి సకలవాసనలచేతను విడువఁబడి మిక్కిలి యున్న చి
[illegible] చిరకాలము సమాధిగలవాఁడవై యే ప్రయత్నంబుచే నీ వాసనను విడుచుచు
న్నావో దానిఁ గూడ విడువుము. ఇది స్వరూపచైతన్యంబనియు నిది యంతఃకరణంబనియు నిది
[illegible] యనియు నిది ప్రపంచమనియు నిది తేజస్సనియు నిది తమస్సనియు నిది ఘటాదులనియు ని
[illegible] విషయమైన వాసనను నీవాసనకు మోక్షమను ప్రాణాపానములు మొదలగు వా
నిన్నింటిని సమూలంబుగా విడిచిపెట్టి యాకాశంబువలె సౌమ్యుఁడవై ప్రకాశించుచుండువాఁడవై ని
[illegible] గుచున్నావో నిజంబుగా నివృత్తివాఁడవైతివి.

మనస్సుచేత నన్నింటిని విడిచిపెట్టి పరిపూర్ణమైన మనస్సుగల యే మహాత్ముఁడే [illegible]
కాంత నిరంతరానందము [illegible] యుండునో యామహాత్ముఁడే ముక్తుఁడును పరమే
శ్వరుండును నగును. ఏమహాత్ముఁడు సకలభూతంబులయందును మనస్సునే మిక్కిలి యనాదర
[illegible] యుండుచున్నాఁడో నిర్మలచిత్తుఁడై యామహాత్ముఁడు సమాధి [illegible] సినను చే

యాగపోయినను సకలకర్మంబులు చేసినను చేయపోయినను ముక్తుండేయని నిశ్చయించెదము. ఏ వనియును విచారించునట్టివాని కైనను వాసనలేకుండ నుండుచున్నట్టి వాని? వైరాగ్యము ప్రతిఘటించనగా గామ్య కర్మంబులు జేయునట్టి వానికిని లోకంబుల జేసిన యుండ ప్రయోజనంబును లేక. అటులనే కామ్యజపము లచేతను ప్రయోజనము లేదు.

సిద్ధాంతము.

ఓ శ్రీరామచంద్ర! సకలశాస్త్రంబులు వచేకకర్త్యాయులలో చించితిని. రహస్యస్థం బులంగని స్వబుద్ధిచే బాగుగ బరిశీలించితిని. ఎన్నిసారులు నాలోచించినప్పటికి సకలవాసన లనుండి విముక్తమైన జ్ఞానమునకన్న సత్యమైనది యుత్తమమైనది మరిలేదు. అనగా సకలశాస్త్రంబులును రహస్యస్థలముల యందుంచి స్వబుద్ధిచే ఎన్నిసారులాలోచించినను నిర్వా సనమైన జ్ఞానమునకన్న సత్యమస్తిమత్వ మదని నిశ్చయింపబడినదని తాత్పర్యము. శ్రీఘ్రము నగా భ్రమవలన సకలదిక్కులు తిరిగితిరిగి చూచుచున్నయట్టివాని గాని జగంబులవలన వాస్తవముగా దత్త్వజ్ఞులయినవారలక్కడక్కడ స్వదిక్కుగా నున్నారుగాని తిరుగుచుండరు.

జనులయొక్క యేయే సమారంభము లుగలవో యేయే క్రియాక్రమంబులు గలవో యవి యన్నియు శరీరపోషణమాత్రమే ప్రయోజనముగా గలవేగాని యాత్మకొఱకుగా నమలంబ [illegible] యోగించినవిగావు. స్వర్గమర్త్య రసాతలంబులయందుండెడు బంధభూతంబు లేయున్నవిగాని యాఱవది యుండుటైనను లేదు. అనగా సకలలోకంబులును పంచభూ తవికారములయినవేగాని యన్యమైనది లేదని తాత్పర్యము.

అభూతంబులు జనంబులును నశ్వరంబులును గావున ధీరుని బుద్ధి సౌచ్ఛ్వాసక్రమము నందు న్నదనగా నాత్మస్వరూపమే విశ్రమించునది గాని యితరము గాదని తాత్పర్యము. పరిపూర్ణ బ్రహ్మభావనారూపమైన యోగముచే సంభవించుచున్న జ్ఞానికి ఘోరమైన సంసారము గో ష్పదాకారముగానుండుచున్నది. దూరముగా విడువబడిన యోగముగల వానికి మహోన్నతా చలచే వ్యాప్తమైన సముద్రముతో సరిగానుండుచున్నది. నాగరిక స్త్రీలకు ప్రియుండైనవాని తాత్ప్రియముగానుండు స్త్రీలు రంజింపజేయజాలనట్లు తన జ్ఞాని జగద్వ్యాపారంబులన్నియు రం జింపజేయజాలవు. విస్తారమైన పరబ్రహ్మమనెడి మహాంబుధి. సకలమైన లోకంబులును ఫేనజాలముగా నుండుచున్నది. జగత్ప్రభు బ్రహ్మయు జీవనాది సూర్యునియొక్క యొండ యందు స్ఫురించుచున్న యోగమార్గ లుగదా? అనగా సకలజగంబులు ఉద్భవ మాత్ర కల్పింపంబడినవి తాత్పర్యము. ఓ శ్రీరామచంద్రా! ఈవస్తువు విషయమై పూర్వము బృహస్పతి పు త్రుండైన కచునకు గాసము చేయుచున్న గాథను చెప్పుచున్నారు వినుము.

కచుని గాథలు.

ఒకానొకప్పుడు కచుడు సమాధినుండి బహిర్ముఖుండై సంతోషించుచున్న మనస్సుతో వాండ్రై యేకాంతస్థలమందొక్కండు గద్గదస్వరముతో నిట్లనెను. ఏమిచేయుదును? ఎచ్చటికి పోదును? ఏమిగ్రహింతును? ఏదివిడుతును? ఈవిశ్వమంతయు మహాకల్పాంబుచేతవలె ఆత్మచే పరిపూరింపబడినది. ఈదేహముయొక్క బాహ్యాభ్యంతరములయందు నూర్ధ్వాధోభాగంబులందును దిక్కులయందు నెక్కడెక్కడ నంతట నాత్మయే యున్నది గాని యితరమ్రియమగు నాత్మకన్యముగాని వస్తువెచ్చటను లేదు. నేను కనియెడు దుఃఖము యదిలేదు. ... గా నాత్మ సకలజగంబులను సృజియించి తానందు ప్రవేశించియున్నాడన్న శ్రుతిప్రకారముగా నంతర్యామిస్వరూపముచే నంతటనున్నాడని తాత్పర్యము. నాయందే విలేదో యదిలేదు. ...గా సర్వాధిష్ఠానమైన పరమాత్మయే తానుగాన సర్వంబునకును దాకేస్థానమైయున్నాడని తాత్పర్యము.

ఇట్లు సర్వంబును సత్యమైన చిన్మాత్రస్వరూపమైయుండఁగా నంతకన్నవేఱుగా దేనిగానో మనుకొని యిట్లు కచునిచే గానముచేయఁబడెనని పల్కి చెందియు శ్రీవసిష్ఠుడిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! యెవరుజ్ఞానస్థులో శమదమాదిమహాగుణములతో బాహ్యేనిత్యాభ్యుదయముగలవారును పరమపదమును సంతోషించుచున్నారను. గగనంబునఁ జంద్రులువలె నగంబులనున్నవారలు.

రాత్రిసువర్ణపద్మమువలె వికసించియాశయమంకుచునే వారదు. అవశ్యముసేయఁదగిన దానికన్న దితరమునుగోరరు. శిష్టులసంచరించెడిమార్గమందల్యాసక్తిచే సంచరింతురు. అంబరమువలె నిర్లేపత్వము, చంద్రునివలె సుందరమైన నిత్యపరిపూర్ణత్వంబును, చంద్రునివలె శీతలత్వంబును నెన్నటికిమార్పునయందుండెదరు. మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష యనఁగా నంతటనమైత్రియు, దుఃఖితులయెడ కరుణయు, పుణ్యశ్రేయస్సునందు ముదితయు, పాపాత్ములయెడ నుపేక్షయు, నిమిత్తమైనయుండు సద్గుణగణంబులచే మనోహరులయిన స్వస్వభావముచేత ప్రకాశించుచున్నారు. రాగద్వేషాదిరహితులై సర్వగతమయిన బ్రహ్మంబునందే యెల్లప్పుడు నిరతిగలవారై సౌమ్యమయి సాత్త్వికమూర్తిగలవారై సముద్రమువలె స్థిరమయిన మర్యాదగలవారై మహాశయులనఁగా గంభీరమయనభిప్రాయముగలవారై ప్రకాశించుచున్నారు.

కావున నామహాత్ములయొక్క స్వస్వరూపావస్థానరూపమయిన పరమపదమే ... దినదియు, సకలదేవతలచేతను గోరఁదగినదియు, అపర్ణసముద్రమునందు మునుంగనిదియునగు. అట్టి పదంబును నేనెప్పుడందును, ఈ జగంబేమిటి, ఈ సంసారంబు నన్నెపుడు విడునో ... కో అని సాధువులతోడను ప్రాజ్ఞులతోడను సతతంబును విచారణజేసి సర్వప్రయత్నంబులచేతను బొందవలయును.

క్రూరకర్మంబులనంగీకరించకూడదు. దుష్టజనులతో స్నేహముచేయకూడదు. సర్వసంహర్తయగు మృత్యువు పునర్మరణముచేఁ జూడఁజాలదు. అస్థిమాంసాదులతోఁ గూడియున్న యీ స్థూలదేహముగా నట్టి ఈ శరీరమును విడిచి సర్వభూతంబులయందు ముక్తాత్ములయందుండునట్టి పరమాత్మ నను సూర్యాంతరాత్మయందే యున్న పరమాత్మ యెల్లప్పుడు తానుగా నవలోకింపవలయును.

ఏదిత్తుగాఁగనముకలంకారమై వెలుఁగుచున్న సూర్యునియందు వెలుఁగుచున్నదో యాదివ్యత్వ భూమియందుఁబుట్టలో నున్న క్రిమికీటకములయుదరంబులయందును బ్రకాశించుచున్నది. రాజస, తామస, జన్మంబులను నికృష్టజాత్యంతరములను బొందినసత్పురుషులు స్వప్రయత్నంబులచే సాత్త్విక జన్మంబులనొందగలరు.

గద్య. ఇది దూర్వాసాన్వయ సాంకసముద్ర వేంకటనారాయణశాస్త్రి
పుత్త్ర తత్సదృశ శ్రీసుందరరామశాస్త్రిచ్ఛాత్ర సూర్యనారా
యణ సోమయాజినామధేయ విరచితంబగు సంసారతరణి
వితరణమను వాల్మీకీయ వాసిష్ఠరామాయణ వచ
నకావ్యంబున స్థితిప్రకరణంబున నవదే
శోపాఖ్యానంబను పదునెనిమిదవ
సర్గ సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠరామాయణము.

వచనకావ్యము.

ఉపశమప్రకరణము.

మున్ను జగదుత్పత్తిస్థితులకు ననేకకారణంబులు చెప్పంబడియె. ఇప్పుడీయుపశమ ప్రకరణంబున నాజగదుపశమంబు చెప్పంబడు. ఇందు జనకోపాఖ్యానంబును, పుణ్యపావనోపాఖ్యానంబును, బల్యుపాఖ్యానంబును, ప్రహ్లాదోపాఖ్యానంబును, గాధ్యుపాఖ్యానంబును, ఉద్దాలకోపాఖ్యానంబును, సురఘూపాఖ్యానంబును, భాసవిలాసోపాఖ్యానంబును, వీతహవ్యోపాఖ్యానంబును, జీవన్ముక్తుల కాకాశగమనాద్యభావసూచకోపాఖ్యానంబును, సమాధిలయోపాఖ్యానంబులు చెప్పంబడు. అందు మొదట జనకోపాఖ్యానంబును జెప్పనుద్దేశించి శ్రీవసిష్ఠుండిట్లనియె.

జనకోపాఖ్యానము.

ఓ శ్రీరామచంద్రా! విస్తారమైన యీ సంసారమాయ స్తంభములచే మంటపమువలె రజస్తమోగుణ ప్రధానులైన పురుషులచే నిత్యము ధరింపఁబడుచున్నది. గుణలక్షణసత్త్వము, లఘుప్రకాశము, రజము, ఇష్టము, అవష్టంభకము, బలము, తమము, గురుత్వము, ఆవరణకము, సత్త్వగుణప్రధానులైనట్టియు, మైత్ర్యాదిగుణములుగల నీవంటిధీరులచే నీ సంసారమాయ సపదిముచేఁబరిపక్వమైనకంచుకమువలెఁగా పారనశైలాసముచే విడువఁబడుచున్నది. ఈ సర్వము బ్రహ్మమే గదా? విస్తారమైనయీదృశ్యమంతయు నాత్మస్వరూపమైయున్నది. కావున నేనన్యుండనని, యిజ్జగంబన్యంబని యిట్టి భ్రాంతినిడువుమా?

నిత్యంబును సుఖస్థిరూపంబునగు బ్రహ్మంబె వ్యాప్తమైయుండఁగా నితరకల్పనలేశమాత్రము సంభవించదు. ఒకప్పుడున్నట్టు తోఁచినప్పటికి సముద్రజలమందు భేదంబుగా దోఁచుచున్న తరంగాదిరచనలన్నియు నా జలమయంబులైనట్లుగానే యాకల్పనలన్నియు బ్రహ్మమయంబులేగాని యన్యంబులుగావు. కావున శోకమోహజన్మాదులు లేవు, జన్మమునొందువాఁడును లేఁడు; చిన్మాత్రుఁడనఁగా జ్ఞానమాత్రస్వరూపమయిన యేవస్తువు సర్వంబుగానున్నదో యావస్తువే సత్తాస్వ

రూపముచేఁ బ్రకాశించుచున్నది. కావున విగతజ్వరుండవై యుండుము. శీతోష్ణాదిద్వంద్వముల వలన నాక్రమింపఁబడనివాఁడవై నిత్యము సత్త్వగుణమందే నిష్ఠగలవాఁడవై యిష్టవస్తుసాధనరూపమైన యోగంబును నిష్టపరిహారరూపమైన క్షేమంబును విడిచినవాఁడవై నిరంతరాత్మానుసంధానమును మఱువనిధృతముగలవాఁడవై యాత్మేతరవస్తువున్నదన్న భేదభావన లేనివాఁడవై నష్టవస్తువునుగుఱించి శోకించని మనస్సుగలవాఁడవై సంతాపరహితుండవై యుండుము?

సర్వసముండవై, స్వస్వరూపనిష్ఠుండవై స్థిరచిత్తుఁడవై, ఫలాపేక్షచేఁ గర్మంబుల నాచరింపనివాఁడవై, శాంతమైన మనస్సుగలవాఁడవై మననశీలుండవై శ్రేష్ఠమైన మణివలె స్వచ్ఛమైనవాఁడవై, విజ్వరుండవై యుండుము. ప్రారబ్ధకర్మవశంబునఁ బ్రాప్తమైన దాని ననుభవించుటవలనను ప్రాప్తముగాని దానినొందుటకు గోరకుండుటవలనను ఇష్టముగానిదాని విడుచుటయు నిష్టముగుదానిని గోరుటయు లేని సంతాపరహితుండవై యుండుము. ఓ శ్రీరామచంద్రా! యెవని జన్మము నిరుగా జన్మాంతరమును పొందింపకుండ చిట్టచివరజన్మమై యుండునో వానిని జ్ఞానహేతువులైన విద్యలు నిర్మలమైన ముక్తాఫలంబులు ఉత్తమమైన వేణువిశేషంబునువలె భోంచుచున్నవి. అవిద్యలే వనిస, నార్యతియనఁగా సదాచారము దానశక్తిగల్గుటయు సర్వజనసమ్మతియు సకలభూతంబులయందును మైత్రియనఁగా గరుణయు సౌమ్యతయనఁగా సంతోషశీలతయు ముక్తతయనఁగా నిస్సంగతయు జ్ఞాననిష్ఠయు నివియన్నియును తేజఃపుంజంబునగాంతులవలెనట్టి చరమజన్మంబుగల మహాత్ముని నాశ్రయించుచున్నవి.

ఎవఁడు సదాచారముచే మనోహరమైనవాఁడో యామహాత్ముని సకలజనులును వన్యమృగంబులు వేణునాదము యొక్క మధురధ్వని నివలెఁ గోరుచున్నారు. ఓ శ్రీరామచంద్రా! సకలజంతువులకును సమానమైన యీ జ్ఞానక్రమము నాచేఁ జెప్పఁబడినది. ఇంకఁ జెప్పఁబడెడి యీ విశేషమును వినుము. ఈ సంసారసంరంభమునఁ బుట్టిన దేహధారులకు మోక్షప్రదంబులును త్తమంబులు నగు రెండు క్రమంబులు గలవు. అందుగురూపదిష్టప్రకారంబుగా నడచుటవలన మెల్లమెల్లఁగా నొకజన్మంబుచేనైనను రెండుమూఁడు జన్మంబులచేనైనను సిద్ధినొందించునది.

ఒక క్రమంబునందు కొందఱు సంస్కారము గలవానికి నాకాశంబువలన ఫలంబుపడినట్లు తనంతటతానె శీఘ్రంబుగా జ్ఞానసంప్రాప్తి యగునది. రెండవక్రమంబునందు గగనంబువలనఁ బడిన ఫలంబువలె నకస్మాత్తుగా జ్ఞానప్రాప్తి విషయమై పురాతనమైన యొకవృత్తాంతము జెప్పెద నాకర్ణింపుమని శ్రీవసిష్ఠుం డిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! పొగడ్తఁ బడసిన సకలాపదలుగల్గినట్టియు వృద్ధిఁ బొందింపఁబడిన సకలసంపదలు గల్గినట్టియు అద్భుతమైనట్టియు ఉత్తమబుద్ధిగల్గినట్టియు అర్థిజనులకుఁ గల్పవృక్షంబైనట్టియు మిత్రజనులను వికసితపద్మంబులకుఁ బద్మమిత్రుండైనట్టియు సౌజన్యంబను వదిరత్నములయంబునకు సముద్రుండైనట్టియు భూమియందవతరించిన విష్ణుమూర్తివలెనున్నట్టియు వీర్యవంతుడైనట్టియు విదేహమండలాధీశ్వరుండైన జనకుండనెడి యొకమహారాజుగలఁడు.

అతండొకదినంబున మదించినకోకిలలయొక్క మధురాలాపంబులచే నొప్పుచున్నట్టియు, నానావిధంబులైనపుష్పవృక్షలతాదులచే మనోహరంబైన యుద్యానవనంబునకు దేవేంద్రుండు నందనవనంబునకువలెఁ జనియె. నానాసూనవితానంబుల పరిమళమిశ్రితంబైన మారుతసంచారంబుచే మనోహరమైనయాపవనంబున హారంబుగా నుంచఁబడిన యనుచరులు గలవాఁడై యొక్కరుండును మంజులతాకుంజపుంజంబులయందు సంచరించుచుండఁగా నందుఁ దమాలతరుకలితంబగు నొకప్రదేశంబున గిరిగృహాంతరచారులు నదృశ్యులు నత్యంతవిరక్తిమానసులునైన సిద్ధులచేఁ బ్రసంగవశంబునను దహరింపఁబడినట్టియు మనోహరములైనట్టి స్వాత్మానుసంధానప్రకారంబుగల గీతలవలెఁ గానుపనిషదర్థసంగ్రహరూపంబులైన శ్లోకంబులుగలయుత్తమవాక్యంబులను వినెను. అందు ప్రథమసిద్ధునివాక్యము.

ప్రథమసిద్ధుఁడు.

ద్రష్టయగుపురుషునకు దృష్టిప్రియమైనవస్తువుతోఁ సమాయోగము గల్గుటవలన జీవునకు నైజమైనబ్రహ్మభావంబుచేఁ గల్గిన యేప్రత్యయానందనిశ్చయము గలదోఁ యనఁగా బుద్ధియఁ దైన యే యానందావభాసగలదో యట్టినిశ్చలమైన యానందాత్మకంబగు స్వకీయాత్మను భావించుచున్నాము. అనఁగా వాంఛితార్థము ప్రాప్తమగుచుండఁగాఁ జరితార్థమగుటవలన మనస్సు నిశ్చలమగుచుండఁగా నట్టిమనస్సునందుఁ బుట్టినయానందమే బ్రహ్మానందమని తాత్పర్యము. మఱియు నభీష్టమైనవస్తువు చూడఁబడుచుండఁగా బుద్ధియందానందము యొక్క ప్రకాశమేదిగలదో నిశ్చలమైన యాబ్రహ్మతత్త్వంబునే భావించుచున్నాము.

రెండవసిద్ధుఁడు,

ఓ శ్రీరామచంద్రా! ఇంక రెండవసిద్ధుఁడు పలుకుచున్నాఁడు. ద్రష్టృదర్శనదృశ్యంబులనెడి త్రిపుటియందు ద్రష్టయనెడి యహంకారములోఁ గూడిన పరమాత్మయు, దర్శనంబనెడి చక్షురాదీంద్రియవ్యాపారంబులోఁ గూడిన వృత్తిజ్ఞానంబును దృశ్యంబనెడి తద్విషయంబును నీమూఁడిటిని వానివాని వాసనలతోఁ గూడ విడిచిపెట్టి దర్శనంబనెడి వృత్తిజ్ఞానంబుకన్న మున్న సామాన్యముగా నేది ప్రకాశించుచున్నదో యన్నిటికంటెను ముందుగాఁ బ్రకాశించుచున్నదియు తనప్రకాశముచే సర్వంబును ప్రకాశింపఁజేయునదియు నగునట్టి యాత్మనుపాసించుచున్నాము. అనఁగా నిది యిట్టిదనెడిజ్ఞానము ఆత్మప్రసాదమువలనఁ గల్గిన సామాన్యజ్ఞానమనియును దాత్పర్యము. ముందుగా నే యాత్మప్రకాశించుచుండఁగా దానిప్రకాశముచే నీసర్వంబును జూడఁబడుచున్నదో యట్టిదర్శనమనెడి వృత్తిజ్ఞానమునకన్న మున్న సామాన్యముగాఁ బ్రకాశించుచున్న యాత్మనుపాసించుచున్నాము.

మూఁడవసిద్ధుఁడు.

ఇఁక మూఁడవసిద్ధుఁడు పల్కుచున్నాఁడు. అస్తి నాస్తి యనెడి పక్షద్వయంబులకును మధ్య నిలింపైనట్టియది గా సద్రూపంబగుటవలన నున్నదన్న పక్షంబునకును, అసద్రూపంబనఁగా నిరాకారంబగుటవలన నాస్తియను పక్షంబునకును సాధారణంబై యనఁగా స్వస్వరూపము చేయున్నదని రూపాంతరము నితాత్పర్యము. సూర్యచంద్రాగ్న్యాదులసంబంధమైన జడప్రకాశములకు ప్రకాశకీభూతమైన యానన్నము పాసించుచున్నాము, ఆకారమనఁగా స్వస్వరూపములోఁ గూడిసంచున్నదనియు, శూన్యంబనఁగా నిరాకారంబైనందున లేనిదనియు వేద్రపక్షంబును సరుతెంచెవరో యట్టినిరాకారంబును సద్రూపంబుగను దానినుపాసించెదము.

నాల్గవసిద్ధుఁడు

సురనరతిర్యగాద్యనేకాకారంబులయందును నంతర్యామియై యున్నట్టియు, సకారమకారమధ్యమందున్నట్టియు, హకారసకారయందున్న హంసమంత్రము నెల్లప్పుడు నుచ్చరించుచున్నట్టి స్వకీయంబగు నాత్మను పాసించెదము. ఇట్టిహృదయకుహరకేశ్వరుఁడైన దేవుని విడిచిపెట్టియున్యుఁడైన దేవునియెవరుచేఁ జెవరోవారు తమహస్తగతంబైన కౌస్తుభమణిని విడచిపెట్టి రత్నముగాని గాజురాతిని గోరుచున్నారు. వీరు ముముక్షు వైహికాముష్మికములనఁగా నిహపరలోకములయందైన సకలసుభోగభంబులను విడిచిపెట్టి యిట్టిస్వాత్మోపాసనారూపమైన ఫలంబు నొందుచున్నాఁడో, యట్టిస్వాత్మోపాసకునిచే సంతాపహేతువులైన దురాశలనెడి విషలతలకు మూలమైన యజ్ఞానసంతానమనఁగా నజ్ఞానపరంపర ఛేదింపఁబడుచున్నది.

పర్వతాగ్రమెవఁడు దృశ్యమానంబులైన పదార్థంబులన్నియు నాద్యంతములు గలిగి నిస్సారంబులని యెఱింగియు మరలవాసియు సుఖాపంబు నుంచుచున్నాఁడో యాన రాభముందు గార్దభముగాఁ దనియుదుబ్ధము. మఱియు నింద్రియంబుల నెడి సర్పంబులు ప్రతిక్షణమును లేచుచుండఁగా నింద్రుఁడు వజ్రంబుచేఁ బర్వతంబులన్నటుల వివేకంబను నెడి దండంబుచే నాయింద్రియసర్పంబులను ముముక్షువు మర్దించుచుండవలెను. హస్తంబుచే హస్తంబును పీడించియు దంతములచే దంతములను గాఁ గీటించియు అంగములచే నంగముల నాక్రమించియు స్వకీయమైన మనస్సును జయింపవలయును. ముందుగాను ముముక్షువు పవిత్రమైన యుపశమసుఖంబును సంపాదింపవలయును. పిమ్మటనట్టి శమవంతుని కా యుపశమ సాహిత్యంబువలనఁ జిత్తంబు విషయసుఖంబులయందు విరక్తిని మంబు నొందుచున్నది. అనంతరంబున నట్టియుపశమముతోఁ గూడినమనస్సుగలవానికి, స్వస్వరూపసుఖంబునందు త్రమస్థితి శీఘ్రకాలంబుననే సంభవించుచున్నది. అనియుప్పగంబుగా సిద్ధులు పల్కిరని వాండిదియు శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! యీరీతిగా సిద్ధగణంబులచే గానముచేయఁబడిన మహాత్త్వముగల భావములయందు గలగీతలనన్నియందు వలన జనకమహారాజు భయస్వభావముగలవాఁడు భీకరంబైనర ణాభేరీరవంబునలన వశవిషాదంబు నొంది తీరవృక్షంబులతోఁగూడి నదీప్రవాహము సముద్రంబును వలెఁబరివార జనంబులతోఁడఁ దనగృహంబుగకడిగి నిజపరివారంబును విడిచి తానొక్కరుండును సూర్యుండుదయాద్రినివలెఁ దనయత్యంతపురహర్మ్యాగ్రంబు నధిష్ఠించి యాకాశంబున సంచరించుచున్న పక్షులరెక్కలువలె నతిచంచలంబైన లోకులగతుల నాలోకించుచు నిట్లువిలపించెను.

...♦...

జనకవాక్యము.

అనేకవయినకష్టంబుల కాలయంబైనట్టియు నతిచంచలంబైన లోకదశలయందుఁ బాషాణంబులయందుఁ బాషాణమువలె బలాత్కారంబుగాఁ బొరలుచుంటిని. హా! యెంతకష్టము? అంతములేని కాలములో నేనేపాటికాలము జీవించెదను. అట్టిబహుస్వల్పకాలమందు సంసారాస్థను బొంది యున్న బుద్ధిహీనుఁడనైన నన్ను ధిక్కరింపవలయును. ఈనారాజ్యమెంతమాత్రము? ఇట్టిస్వల్పరాజ్యమందు జీవితాంతమువరకును బుద్ధిహీనుఁడనువలె వ్యర్థంబుగా నలరుచుంటిని. ఏవస్తువు వాస్తవమైనదో ఏదినిర్దోషంబైనదో ఏదియుత్కృష్టంబైనదో ఏదికల్పింపఁబడనిదో అట్టివస్తుజగంబున లేదుగదా?

ఇంక నాప్రీతి దేనినవలంబించుచున్నది? ఓచిత్తమా! ఎంతయాశ్చర్యము? ఇప్పుడు మహాత్ముల శిరంబులయందే పియున్నవో ఆనిక్కొద్దిదినంబులలోనే క్రిందబడుచున్నవిగదా? ఈమదీయంబైన మహత్త్వయందు నీకేమివిశ్వాసము. ఆమహావిభవంబులు నాభోగంబులు నాపెద్దలు నాప్రియబంధువులు సందఱు మస్కరింపఁదగిన యవస్థను బొందిరిగాని బ్రహ్మయొక్కజగంబులెక్కడ కానఁబడవైరిగదా? ఈవర్తమానమునందు మాత్రమేమివిశ్వాసము? భూపాలకులఘనంబులెక్కడ? ప్రాచీనమైనవన్నియు గతించుచుండగా నాయందేమివిశ్వాసమో చెప్పుమా? బ్రహ్మకోట్లు గతించినవి. స్వర్గాపవర్గపరలును గతించినవి భూపవాగంబులువలె భూపతులు వెళ్ళిపోవుచున్నారుగదా? తనజీవితమందు మాత్రమేమి విశ్వాసము. తమోమయమైన సంసారమనియెడిరాత్రియందు దుస్స్వప్నమువలె దుఃఖప్రదమైన దేహరూపభ్రాంతియేదిగలదో దానియందాసక్తుండనై యుంటి నిట్టిస్థితిని గురించి ధిక్కారమగుగాక. అనఁగా నిట్టిస్థితిబహుకష్టమగుచున్నదని తాత్పర్యము.

మున్నుగడచినయాదివంబులేయిప్పుడును నడుచుచున్నవి. గానిప్రాప్తమైన సద్వస్తువుగలదినమిప్పటికిని జూడఁబడలేదు. యౌవనమందు మనోహరంబైన దేహాదికంబును, పక్వసమయంబునమనోహరంబైన చూతఫలాదికంబును మెట్టమెదట మనోహరంబైన మాలతీకుసుమాదికంబు

ను. ఈసర్వమునపవిత్రంబును మిథ్యాభూతంబును నశ్వరంబును గావున నవియు మనోహరంబులు గావు. మూఢజనులుమాటిమాటికి పాపసంబంధమైనట్టియు, క్రూరమైనట్టియు దుఃఖసంబంధమైనట్టియుదశలనుబొందుచున్నారు. బాల్యమునందజ్ఞానముచేతను యవ్వనమందు స్త్రీలచేతను వార్ధకమందు కుటుంబచింతలచేతను కొట్టబడుచున్న మూఢుండెప్పుడేమి సేయుచున్నాఁడు.

ఏదిసత్యమునిత్యమంచెదవో దానితుదను అసత్యయనఁగా నభావమేయున్నది. అట్లుననేర జ్ఞవస్తువులతుదను అరమ్యత్వయు సౌఖ్యంబులతుదను దుఃఖంబులున్నవి. కావునదేనినాశ్రయింతును? ఏ మహాత్ములయొక్క నిమేషోన్మేషంబులనఁగా నిద్రాప్రబోధంబులే జగంబులయొక్క ప్రళయస్థితులగుచున్నవో యట్టిపురుషశ్రేష్ఠులనఁగా బ్రహ్మాదులుండఁగా మావంటివారలకేమి గణనయున్నది.

దుఃఖయుక్తమైన మనస్సుగలవానికి సర్వము అసహ్యముగానున్నదన్న న్యాయము చేబంధువియోగాదిదుఃఖముగల మనస్సుగలవానికి విచిత్రమైన సంపదలు హితముగాకుండుటవలన మహారంభము గల్గినట్టిసంపదలనునాపదలగా జే తలంచెదను. విచిత్రమైనయాపదలు మహాభ్యుదయమంత్రమందు గలవగుటచే హితంబుగానుండుటవలన మహారంభముగల్గినట్టియాపదలను సంపదలనుగా జే తలంచెదను. ఈ సంసారమందు దుఃఖంబులకెల్ల హేతువని చెప్పఁబడుచున్నదిగదా? అట్టిసంసారమునందున్నవానికి సుఖమెట్లుసంభవించుచున్నది.

రాగద్వేషాదులే యంకురములుగాగల్గినట్టియు, పుత్రాదులే శాఖలుగాఁగల్గినట్టియు, దేహమేమానుగాగల్గినట్టియు, సుఖదుఃఖములే ఫలంబులుగాఁగల్గినట్టియు, నానాసుఖదుఃఖహేతువులే పల్లవంబులుగాగల్గినట్టియు, నెట్లువేలతరబడిగా శాఖాంకురాదులుగల యీ సంసారవృక్షమునకు మనస్సేమూలంబని చెప్పఁబడుచున్నది. సంకల్పమే యీ మనస్సు కావున సంకల్పోపశమంబుచే నా సంసారవృక్షంబు శోషించునట్లుగాఁ జేయుచున్నాను.

ఆహాహా! నే నిప్పుడు ప్రబుద్ధుఁడనైతిని. మిక్కిలి ప్రబుద్ధుఁడనైతిని. ఆత్మనపహరించిన మనస్సనేచోరుండిప్పుడు నాచేజూడఁబడెను. కావున నే మనస్సచేఁ జిరకాలము నేనపహరింపఁబడితినో యీ మనశ్చోరుని నిప్పుడు సంహరించుచున్నాను. మనస్సనెడిగొప్పముక్తాఫల మిదివఱకును విద్ధముకాలేదు. అనఁగా మనఃపక్షము శిక్షింపఁబడలేదనియు, ముక్తాఫలపక్షముతొలవెయ్యఁబడలేదని తాత్పర్యము.

ఇప్పుడు విద్ధమైనది గావున యోగ్యమైనగుణమునకుఁదగియున్నది. అనఁగా మనస్సిప్పుడు శిక్షింపఁబడినందున శమాదిగుణములకర్హమగుచున్నదనియు, ముక్తాఫలముతొలవెయ్యఁబడినందువ గుణమనఁగా సూత్రమునకర్హమగుచున్నదనియును తాత్పర్యము. ప్రాజ్ఞులును, సాధువులునైన పెద్దలచే లెస్సగా నేనుబోధింపఁబడితిని గావున నింకఁబరమానందసాధనమైన పరమాత్మను

సరించుచున్నాను. ఓ వివేకమా? నీఁడు, వాఁడు, నేను, ఇది, నాదియని యంతరంగమునఁ బలాత్కారంబుగా స్ఫురించుచున్నట్టియు, నసత్యంబైనట్టియు, విస్తారమైన నానాత్వమును నీవలనఁ బరిత్యజించి బలశాలివైనచిత్తంబనెడి శత్రువును సంహరించి ప్రశమంబునొందితినిగావున నీకు నమస్కరించెదను అని జనకుండిట్లు చింతించెనని యానతిచ్చి వెండియు శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! జనకమహారాజిట్లు విలపించి శాంతించినచాపల్యంబుగల చిత్తముగ వాఁడగుటవలనఁ జిత్తరాత్రిమునందు లిఖింపఁబడినట్లుగా నిశ్చేష్టుండై చిరకాలంబుండి కొంతసేపటికి బహిర్ముఖుండై ఆత్మగతజీవన్ముక్తుఁడై శ్రమాదులచే నొప్పుచున్న మనస్సుగలవాఁడగుచు నిట్లు చింతించెను. ఎట్లనిన నింక నుపాదేయమైనవస్తువేమియున్నది. ప్రయత్నముచే దేనిని సాధింతును. స్వతఃనిష్కళంకమైనట్టియు, శాశ్వతసమంబుగానున్నట్టియు, చిన్మాత్రమే స్వరూపముగాఁగల నాకు నేమి కల్పనయున్నది.

అప్రాప్తమైన దానిని గోరను. దైవాత్తుప్రాప్తమైన దానిని విడువను. నిర్మలమైన స్వాత్మయందే స్వస్థుఁడనైయున్నాను. నాకేది గలదో యదేకలుగుఁగాక యని యిట్లు జనకమహారాజు చింతించి ప్రాప్తమైన క్రియను సూర్యుండు దినమునువలె నాసక్తిలేనివాఁడై జరుపుచుండెను. కాగల కార్యంబును గుర్తించి యాలోచింపక గతించినదానికి విచారించక వర్తమానమును మాత్రము నిమేషమాత్రము మందహాసముచేసి చేయుచుండెను.

ఓ శ్రీరామచంద్రా? స్వవిచారముచేతనే యీ జనకమహారాజు సకలముముక్షువులచేతను పొందఁదగినవస్తువును బొందెనుగాని యితరమైనక్రియాసహాయము చేఁబొందలేదు. సుందరమైనట్టియు, కాఠిన్యరహితమైనట్టియు, ప్రశస్తమైన తనప్రజ్ఞచేతనే పరమపదము పొందఁబడుచున్నది కాని యితరమయిన క్రియచేనైనఁ బొందఁబడదు. కావున సర్వజనులచేతను సకలమయిన బాహ్యార్థఫలంబులు నాశింపుటవిషయమయి యేప్రయత్నము చేయఁబడుచున్నదో ముందుగా ప్రజ్ఞాభివృద్ధికయి యట్టిప్రయత్నమే చేయందగినది.

సకలదుఃఖంబులకు హద్దయినట్టియు, సకలాపదలకును మంచిపెట్టెయయినట్టియు, సంసారవృక్షంబులకు బీజమయి ప్రజ్ఞామాంద్యమును పోఁగొట్టుకొనవలయును. వివేకవంతుని హృత్కోశమందున్న చింతామణివంటి ప్రజ్ఞ కల్పలతవలె సకలాభీష్టఫలంబులనొసంగుచున్నది. మహోన్నతముగానట్టియు, వివేకవంతుఁడయిన ప్రాజ్ఞుని యాశావశంబునఁబుట్టిన సంసారదోషంబులు కవచముగలవాని శరంబులువలె బాధింపఁజాలవు. పరమాత్మయనెడి సూర్యునిగప్పివేసినట్టియు, దట్టమయినట్టియు, జడమయిన యహంకారంబనెడి మేఘము ప్రజ్ఞయనెడి గాలిచేఁ బోఁగొట్టఁబడుచున్నది. సస్యాదిఫలమును గోరుచున్న వ్యవసాయదారునిచే ముందుగా భూమి బాగుగ దున్నఁబడినట్లుగాన సమానమయిన యత్యున్నతపదంబు నందగోరిన పురుషునిచే ముందుగాఁ జిత్తము లాలన చేయ్యఁదగినది.

గద్య. ఇది దూర్వాసాన్వయ పారశమిత్ర వేంకటనారాయణ శాస్త్రిపుత్త్రి
తత్సత్పుత్త్ర శ్రీసుందరరామశాస్త్రి భ్రాతృసూర్యనారాయణ సోమయాజి
నామధేయ విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ
వాసిష్ఠరామాయణ వచనకావ్యంబున నుపశమప్రకరణంబున
జనకోపాఖ్యానంబను పందొమ్మిదవ సర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచన కావ్యము.

పుణ్యపావనోపాఖ్యానము.

మున్నాకాశంబువలన ఫలంబు పడినట్లుగా కాకతాళీయంబుగా సిద్ధగీతలనాకర్ణించుటవలన జనకమహారాజునకు చిత్తోపశాంతి కల్గెనని చెప్పఁబడియె. ఇప్పుడు గడచిన బహుజన్మంబులందలం [illegible] చుటవలన స్వాభావికబోధయు, సంయమనంబున చిత్తోపశమంబును గల్గునని పుణ్యపావనోపాఖ్యానంబున నిరూపింపఁదలంచి, ముఖ్యముగఁ జిత్తోపశమోపాయంబుపదేశింపఁదలచినవాఁడై శ్రీవసిష్ఠుం డిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! పరులగు బ్రహ్మాదులకుఁ [illegible] నిష్కృష్టులకు [illegible] రోగరూపమగు సంసారమనఁబడుచున్నది. సర్వోత్కృష్టుఁడయిన యా పరబ్రహ్మము తనకన్న అన్యముగాకుండ తానుగాఁ జూడఁబడినచో మోహమనెడి తన బలము [illegible] యు, సకలాపదలను బోగొట్టునట్టి [illegible] భాగ్యోదయమును [illegible] నిర్మలమగు అంతఃకరణమునందాత్మవిచారమును [illegible] వాంఛితార్థంబులకు [illegible] స్వస్వరూపమయిన పరమాత్మ ప్రసన్నమగుచున్నది.

సంసారంబున [illegible] వారలను స్వప్రయత్నమే [illegible] దానిని విచారింపగా ద్రవమయినను, కర్మమయినను, ధనమయినను, బంధువులయినను, సంరక్షకములు గావు. [illegible] సంకల్పమనఁగా [illegible] సకలభువనంబులును తానయి [illegible] మయిన [illegible] మేయుదయించుచున్నది.

ఈ దేహమే [illegible] నీ దేహమాత్రమే [illegible] యే [illegible] తమోమయంబగుటవలన [illegible] సర్వగతంబయినట్టియు [illegible] రమయినట్టియు [illegible] పరమాత్మయే తానన్న తత్త్వజ్ఞానము స్వయముగా నుదయించుచున్నది. గ్రహింపఁదగినదానిని గ్రహించుచుండుటయు, విడువఁదగినదానిని విడచుచుండుటయు, [illegible] యున్ఫియేమనోరుపము. [illegible] ఓ శ్రీరామచంద్రా?

[illegible]యములనఁగా విడువఁదగినవానియందు ఖేదంబును ఉపాదేయంబులనఁగా గ్రహింపఁదగిన వానియందు ప్రీతియు లేకుండ నిది హేయంబనియు నిది యుపాదేయంబనియు భేదదృష్టి లేకుండ ప్ర[illegible]ర్తించుచుండి స్థిరంబుగా నుండుమా?

[illegible]

సమదృష్టియందున్నవాని లక్షణము.

ఓ శ్రీరామచంద్రా! యిట్టి సమదృష్టియందున్నవాని లక్షణముం జెప్పెద నాకర్ణింపుము. యిచ్ఛానిచ్ఛ లనఁగా యిది కావలెనని తృష్ణ లేకుండుటయును నిత్యానిత్యంబులను [illegible] సఖేదయ [illegible] దేనివలనను భయము లేకుండుటయును నిర్భయత్వంబును [illegible] దేహము నశించినట్టు [illegible]గా నున్నట్టియు, నిత్యమైన యాత్మయే తానన్న భావనయు, సమ[illegible] గా నంతఃకరణము పరిపూర్ణుండైయున్నానన్న తృప్తియు, జ్ఞాతయనఁగా జ్ఞానమయుఁడు, నిరహంకృతియనఁగా గ్రహింపఁదగినవానియందుఁగూడ నిచ్ఛ లేకుండుటయు. నిష్క్రియత్వమనఁగా ప్రాప్తమైన [illegible]బులయందుఁ జికీర్షలేకుండుటయు, శాంతియనఁగా పరులను సంతోషపెట్టఁజేయుటయు. నిర్వికల్పతయనఁగా భేదరహితమైనయేకాగ్రతయు, ధృతియనఁగా [illegible] [illegible]మును, మైత్రియనఁగా నంతఃకరణ మిత్రత్వంబును, సంతుష్టియనఁగా యథాలాభసంతుష్టియు, మృదుతయనఁగా పరిపూర్ణత్వముఁ గల్గుటయు, మృదుభాషితయనఁగా ప్రియవాక్యములు [illegible]టయు, నిది హేయోపాదేయంబులు లేని జ్ఞానియందు వాసనారహితంబుగా నుండునని యెఱుంగుము.

సంసారమను నడి జలముచే వ్యాపింపఁబడినట్టియు, చింతలనెడి తుఫానులచే వ్యాప్తమైనట్టియు, గ్రహింపఁబడిన యాశలనెడి మత్స్యంబులు గలిగినట్టియు. వాసనాజాలమను [illegible] [illegible] [illegible] శరీరంబులచే [illegible]జాలములను [illegible]చేతనున్న [illegible] ఛేదించి పరిపూర్ణమైన పరమాత్మపదమునొందుము మా? [illegible] చిత్తంబును సత్త్వప్రధానమైన మనస్సుచే ఛేదించి పావనమైన యఖండాత్మపదంబునొందితివేని [illegible]? నడచుచు నిలుచుచు స్మరించుచు [illegible] [illegible] కార్యములను జేయుచు సర్వావస్థయందు నీనిజంబు సత్యంబని నిశ్చయించి దానియందాస్థనొందుమా?

స్వభావముచేఁ జంచలమైన మనస్సు గజమును సంహరించిన సింహమును గజమాంసలోభముచే మార్గాంతరమనుసరించినట్లుగా భోగశక్తిచే జ్ఞానాత్మకమైన చిత్స్వరూపమును నుసరించుచున్నది. సృగాలాదులనఁగా నక్కలు మొదలగు నల్పమృగములుగా నసమర్థములైనప్పటికిని సింహము [illegible] [illegible]నట్లు [illegible] మనస్సును జడమైనందున స్వయముగా నసమర్థమైనప్పటికిని [illegible] సామర్థ్యంబువలన విషయంబులను భుజించుటయందు సమర్థమగుచున్నది. కావున నో శ్రీరామచంద్రా! యీ దృశ్యము [illegible] [illegible] మనస్సు గలవారగుచున్నారు. కావున [illegible] [illegible]. దృశ్యము [illegible]

మనస్సులేనివాఁడవగుచున్నావు. కావున మోక్షంబునొందుచున్నావు. అనఁగా దృశ్యానుసంధానమే మనస్సు గావున నదిబంధహేతువనియు దృశ్యత్యాగమేయమనస్కంబుగావున నదియే మోక్షహేతువనియుఁ దాత్పర్యము.

అట్లు కావున ఓ శ్రీరామచంద్రా! నేనీ శరీరముగాననిని యీజగంబంతయు నసత్యంబని ధ్యానించుచుఁ బర్వతంబువలె నచలుండవైయనంతమైన యాకాశంబువలె నిర్మలుండవైన హృదయంబుగలవాఁడవై హృదయేశ్వరుండైన పరమాత్మయందే యుండుమా? అనఁగా నేనీశరీరమంతమాత్రమే యున్నవానిగాననిని దీనియందున్నట్టుగానే యీజగముయొక్క లోపలు వెలుపలనంతటను పరిపూర్ణుండనైయున్నానని విమ్మట నీజగంబంతయు స్వప్నంబువలె నసత్యంబని భావించుచు పరమాత్మస్వరూపుండవైయుండుమని తాత్పర్యము.

ద్రష్టయనఁగాఁ జూచువాని కును చూడఁబడే జగంబునకును మధ్యను ద్రష్టృదర్శనయనఁగా నా దర్శనము దృశ్యదశయనఁగా జూడఁబడేధర్మమునకు [illegible] జ్ఞానమాత్రస్వరూపుండైన యేచూపుగలదో యట్టిచిత్స్వరూపమైన స్వాత్మనెల్లపుడు భావించుచుండుమా? రసనేంద్రియంబునైన పానకాదులకును రసయితయనఁగా వానిననుభవించువానికి మధ్యమందున్న తృప్తియనఁగా కర్తయనఁగా పానకాదివస్తుధర్మముచేతను వానిననుభవించు వానిధర్మముచేతను విడువఁబడి [illegible] యున్నయొక్క రసానుభవరూపమైన జ్ఞానమునే యేవస్తువులుగలదో [illegible] ధ్యానించుచు పరమాత్మరూపుఁడవైయుండుమా? అనుభవింపఁదగిన కాంతాదికనునమనే వానిననుభవించువానికి మధ్యనుండెడి కర్తృకర్మంబులనగా భోక్తచేతను భోగ్యముచేతను స్పర్శింపఁబడనట్టి నిరాలంబమైన యేసుఖానుభవముగలదో యట్టిసుఖస్వరూపము నవలంబించియుండుము [illegible]?

ఎవ్వరిచిత్తబంధంబువలననైనను విడువఁబడుచున్నారుగాని యాశాబంధంబువలన నెవరును విడువఁబడరు. కావున సంకల్పత్యాగంబువలనఁ దృష్ణాత్యాగంబుగావించుమా? శరీరంబు నేనను [illegible] భావనగలదో యట్టి యహంభావనామయంబైనట్టియు దుర్లంఘ్యమైన యీపాపపుభావనయను ఈ శరీరము నేనుగాననెడి భావనయనే సలాకుచే భేదించి దానివలన సకల భూతంబులవలనఁ గల్గెడి భయంబుచే విడువఁబడినవాఁడవై సంసారపు దరిని జేరియుండుమని యానతిచ్చెనని శ్రీరామభద్రుండిట్లనియె.

ఓ భగవంతా! యాశతోఁగూడిన యహంకారమును విడువుమని మీరుపల్కిన వాక్యము [illegible]. అహంకారము విడువఁబడినట్టాయెనా యందువలన సకల [illegible] [illegible] నీదేహము [illegible] బడుచున్నది. అనఁగా దేహసంబంధము అభిమానము [illegible] గావున నట్టియహంకారపరిత్యాగంబువలన దేహత్యాగమే యగుచున్నాదని తాత్పర్యము.

అట్లుగావున నహంకారమువలన మూలచ్ఛేదమువలన వృక్షంబువలె దేహంబవశ్యము నశించుచున్నదిగదాయని శ్రీరామభద్రుండుపల్కఁగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా!

వాసనాత్యాగము ధ్యేయమనియు, జ్ఞేయంబనియు, రెండువిధంబులుగానుండె. అందు ధ్యేయంబను వాసనాత్యాగమును జెప్పెద నాకర్ణింపుము.

—•—

ధ్యేయవాసనాలక్షణము.

జీవిత వాంఛలకును [illegible] పదార్థంబులు నాకును [illegible] జీవితంబులుగా నుండెదరు. [illegible] పదార్థంబులు [illegible] పదార్థంబులంటాకే నేను జీవింపం జాలనెడి నిశ్చయంబును విడిచిపెట్టి యనగా నాత్మకును దేహమునకును బరస్పర సంబంధమునకుం గారణమైన యే యభిమానము గలదో యట్టి యభిమానరూపమైన యహంకారంబును విచారపూర్వకంబుగా మనస్సుతో [illegible] విడిచిపెట్టుమని తాత్పర్యము. [illegible] పదార్థంబులతోను నాకును [illegible] సంబంధము లేదని భావించుచున్నప్పుడు [illegible] రాగద్వేషాది రహితమైనదియు [illegible] బుద్ధిచే [illegible] గలిగిన యే వాసనాత్యాగంబు గలదో యది ధ్యేయమనంబడుచున్నది.

———

జ్ఞేయమనెడి వాసనాలక్షణము.

ఇంక జ్ఞేయమనే నామాంతరముగల రెండవదైన వాసనా త్యాగమును జెప్పెద నాకర్ణింపుము. భేదరహితమైన సమబుద్ధిచే నాయందు వాసనామయము నాశించి [illegible] ది యహంకారము నాదియగు [illegible] స్థూల సూక్ష్మ కారణంబులైన త్రివిధ శరీరంబులును విడచుచున్నాడో యట్టి వాసనాత్యాగము జ్ఞేయమనియు [illegible] జెప్పంబడుచున్నది.

ఈ ధ్యేయ జ్ఞేయ వాసనాత్యాగంబులు రెండును క్రమంబుగా జీవన్ముక్త [illegible] ముక్తులయం దున్నవి. ఎట్టివాడు అహంకారమయంబగు వాసన [illegible] చే విడిచిపెట్టి ధ్యేయంబనెడి మొదటి త్యాగము గలవాడై యున్నాడో [illegible] జీవన్ముక్తుడనంబడుచున్నాడు.

ఎవ్వాడు నిర్మలుడై [illegible] గలుగనట్టుగా సకలవాసనలను [illegible] చున్నాడో వాడే [illegible] త్యాగమయుండైన విదేహముక్తుడని గుర్తింపుము. [illegible] ఈ ధ్యేయ జ్ఞేయ త్యాగంబులు రెండును సమమైయున్నవియు [illegible] ఈ త్యాగంబులు గల జీవన్ముక్త విదేహముక్తులిద్దరును బ్రహ్మత్వంబునొందినవారలును, సంతాపరహితులునని తెలియుంగుము.

—

జీవన్ముక్తిలక్షణము.

ఓ శ్రీరామచంద్రా! యింక జీవన్ముక్తిలక్షణముం జెప్పెద వినుము. ఆ యా కాలంబులయందు సుఖదుఃఖంబులు ప్రాప్తంబులగునపుడు వానియందాదరము లేనివాఁడై సంతోషించకుండ వ్యర్థకుండనై యెవ్వఁడుండునో వాఁడే ముక్తుఁడనంబడుచున్నాఁడు. ప్రియాప్రియవస్తువులను జూచినపుడెవనిమనంబునందిష్టానిష్టంబులేకుండ నిద్రించినవానివలె నుండునో వాఁడు జీవన్ముక్తుఁడనఁబడుచున్నాఁడు.

హర్షమును అమర్షమనఁగా సహింపలేకుండుట యనెడి యీర్ష్యయు, భయంబును, క్రోధమనఁగా నితరులకపకారముచే మనస్సు ప్రజ్వరిల్లుటయు, కామమనఁగా నక్కరలేనివియు, కార్పణ్యమనఁగా దైన్యంబు మొదలయిన దృష్టిచే నెవనియంతఃకరణము స్పృశింపఁబడదో వాఁడు జీవన్ముక్తుఁడనఁబడుచున్నాఁడు. ముముక్షువు జాగ్రద్దశయందును సుషుప్తిదశయందువలె శాంతింపఁబడు హర్షవిషాదాదివృత్తులుగల చిత్తముతోఁ గూడియున్నాఁడో షోడశకళాపూర్ణుఁడైన చంద్రుఁడువలె బుధులచే నెల్లపుడు సేవింపఁబడుచున్నాఁడో వాఁడు జీవన్ముక్తుఁడనఁబడుచున్నాఁడు అని యిట్లు పరిచ్ఛేదించి శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! బాహ్యవస్తువులయందైన వాసనలతోఁ గూడిన తృష్ణ బంధహేతువైనదనియు సకలవాసనలను విడువఁబడిన తృష్ణ ముక్తిహేతువనియు నెఱుంగుము.

...◆...

తృష్ణాస్వరూపము.

ఇఁక తృష్ణాస్వరూపమును జెప్పెదనాకర్ణింపుము. ఈ వస్తువు తనకుఁ గల్గుఁగాక యని యే భావనయంతఃకరణయందుండునో యదియే తృష్ణయనియు, నదియే బంధహేతువైన శృంఖలమనియు నెఱుంగుము. సకలప్రపంచంబులునుండినను లేకున్నను ఎల్లప్పుడు నట్టితృష్ణను విడిచిన మహాజనుఁడు పరమోదారస్వభావుఁడగుచున్నాఁడు. కావున బంధమోక్షముల నిదిసత్తనియు నిదియసత్తనియునైనట్టి పదపదార్థులను, సుఖదుఃఖదశలను, విడిచి నిస్తరంగసముద్రంబువలె క్షోభము లేనివాఁడవై యుండుము. ఓ శ్రీరామచంద్రా! మఱియొక రహస్యమును జెప్పెద సాకల్యంబుగా నాకర్ణింపుము, సర్వోత్కృష్టమైన సాధుజనులచేఁ దెలియఁబడినదియు మనస్సునందును నెవని కెఱుకయగునట్టిదో అట్టి నిశ్చయమొకటియైనదే యహంకారము నాలుగువిధంబులుగా నున్నది.

—◆—

వచనకావ్యము.

చతుర్విధాహంకారస్వరూపము.

ఆపాదమస్తక పర్యంతమైన దేహమే నేననెడి యహంకారము ప్రథమాహంకారము. సర్వాతీతుండను పరమసూక్ష్ముండను నన్నెడి యహంకారము రెండవది. నేను సర్వాత్మకుండ నెడి యహంకారము మూఁడవది. నేను, జగము శూన్యమైన యాకాశములో సములమనెడి యహంకారము నాల్గవది. వీనిలో ప్రథమము నేననెడి ప్రథమాహంకారము బంధహేతువైన తృష్ణతోఁ గూడినందున బంధమునకే యగుచున్నది. తక్కిన మూఁడహంకారములును శుద్ధమైన తృష్ణగలవగుటవలన స్వచ్ఛమైనవిగాను జీవన్ముక్తునియందే ప్రకాశించుచున్నవి. ఇందులో నున్న నేను సర్వాత్మకుండ నెడి మూఁడవది శ్రేయస్కరమైనదని చెప్పఁబడుచున్నది.

ఇందు ప్రథమాహంకారమును వివరించెద నాకర్ణింపుము. తల్లిదండ్రులచే నిర్మింపఁబడినట్టియు, పాదము మొదలుకొని శిరస్సు పర్యంతము గలిగిన దేహమే నేననెడి యహంకారము దుష్టమైన దృష్టిగల్గుటవలన బంధమునకే యగుచున్నది. ఇంక రెండవ యహంకారము యొక్క వివరము. సకలదృశ్యవస్తువులను నతిక్రమించినవాఁడనని శిరోరుహాగ్రంబుకన్నను మిక్కిలి సూక్ష్మమైనవాఁడనని యిట్టినిశ్చయమే రెండవయహంకారము. ఇది మోక్షమునకే యగుచున్నది. ఇంకఁ దృతీయాహంకారవివరము. నేను సకలజగత్పదార్థ స్వరూపుండను సర్వాత్మకుండను అవ్యయుండను నను నిట్టియహంకారము మూఁడవది. ఇదియు మోక్షంబునకే యగుచున్నది.

ఇంకఁ జతుర్థాహంకారవివరము. నేను నీజగంబును శూన్యంబైన యంబరంబులలో సములము అను నిట్టినిశ్చయము నాల్గవ యహంకారము. ఇదియు, మోక్షంబునకే యగుచున్నది. ఇందు దేహసంబంధము గలుగుటచే బంధహేతువగు తృష్ణతోఁ గూడిన ప్రథమాహంకారము దక్క తక్కిన మూఁడహంకారంబులును దేహసంబంధము లేనందున శుద్ధమైన తృష్ణతోఁ గూడుటవలన స్వచ్ఛంబులును జీవన్ముక్తులకుపయోగంబులు నగుచున్నవి. ఇందులో సర్వము నాత్మయనియు నిట్టి ఆత్మయే నేననియు నే నిశ్చయంబుగలదో ఆనిశ్చయము నవలంబించియున్నవాఁడు ప్రపంచమునఁ గా స్వరూపమును మఱచుటకైనను దుఃఖమునకైనను గాఁడని నిశ్చయము.

ఓ శ్రీరామచంద్రా! నాల్గవయహంకారంబునందు సర్వమును తాను శూన్యమైన గగనముతో సములమని శూన్యంబుగాఁ జెప్పఁబడుచుండఁగాఁ నాత్మనిశ్చయంబట్లుంటకేని కేవలము శుద్ధబుద్ధస్వరూపమైన పరమాత్మము నీవాక్కులకు గోచరంబు గానందున శూన్యవాదశంకను నివారించుటకై శూన్యాదిశబ్దంబులాత్మకు నామాంతరములుగాఁ జెప్పఁబడుచున్నవి. ఎట్లనిన.

ఆత్మస్వరూప నిరూపణము.

ఆత్మ నిరాకారంబగుటవలన శూన్యంబనియు, పరోక్షంబగుటవలనను శబ్దంబులకుపాదానకారణంబగుటవలనను ప్రకృతియనియు, వివిధవిక్షేపంబులకు హేతువగుటవలన మాయయనియు, ప్రవృద్ధంబగుటవలన బ్రహ్మంబనియు, విశుద్ధమైన జ్ఞానస్వరూపంబగుటవలన విజ్ఞానంబనియు, కల్యాణస్వరూపంబగుటవలన శివుండనియు, పూరకమగుటవలన పురుషుండనియు, ఈశత్వమునఁగా శాసించునదగుటవలన నీశానుండనియు, నిత్యాదిపదంబులచే నిత్యమునాత్మయే చెప్పఁబడుచున్నది.

అట్టి పరమాత్మయొక్క చిచ్ఛక్తియే జగంబులను నిర్మించుచున్న లీలచే ద్వైతాద్వైతంబులతోఁ గూడినప్పటికిని తరంగాదిభేదంబులతోఁ గూడిన సముద్రమొక్క రీతినట్లుగానే అద్వైతస్వరూపియయ్యెయున్నది. జగన్నిర్మాణలీలనంగీకరించినపుడు కార్యకారణభావంబులయందు గోమయంబువలన వృశ్చికంబుద్భవించినట్లుగా నొకప్పుడు ద్వైతమై మఱియొకప్పుడు సువర్ణంబువలనఁ గటకకుండలాదులుద్భవించినట్లుగా నద్వైతంబై క్షీరదధ్యాదులువలె నొకప్పుడు ద్వైతాద్వైతంబై తోఁచినప్పటికి నన్నిటియందును సచ్చిదానంద స్వరూపుండైన పరమాత్మకంటె భిన్నంబుగాకనే విజృంభించుచున్నది. ఓ శ్రీరామచంద్రా! నీవును స్వకీయపరకీయంబులగు సకల కార్యంబులయందును సంతతము లాభనష్టంబులయందు సుఖదుఃఖంబులనొందకుమని యానతిచ్చి వెండియు శ్రీవసిష్ఠుండిట్లనియె.

అన్నిటికంటె సర్వోత్కృష్టంబైనపదంబు నవలంబించి పూర్ణచంద్రునివలె చల్లనైన యంతఃకరణగలవాఁడై ఖేదమోదంబుల నొందకుండ నెవఁడున్నాఁడో వాఁడు సంసారమునందు దుఃఖింపఁడు. శత్రుమిత్రులయందు సముఁడై దయాదాక్షిణ్యంబులుగలవాఁడై నిత్యము యథాప్రాప్తమనఁగా నెప్పుడేది ప్రాప్తమగుచున్నదో అట్టి కార్యమును జేయుచు నెవఁడున్నాఁడో వాఁడు సంసారమందు దుఃఖింపఁడు. ఏ ముముక్షువు దైవాత్ప్రాప్తమైన సుఖదుఃఖములఁ గాంచియు, తత్సాధనంబులను గాంచియు హర్షవిషాదంబులనొందఁడో యిష్టమగు వస్తువునష్టమగునపుడు శోకింపఁడో అదిప్రాప్తంబుగాకున్నను దానినిగోరఁడు యిట్టుల నిష్టానిష్టములచే సమస్థుఁడైనయా పురుషుండు సంసారమునందు దుఃఖింపఁడు. అనఁగా జన్మాది దుఃఖంబులచే ఖేదమొందఁడని తాత్పర్యము.

హర్షద్వేషములు, శోకాభిలాషలు, ఇష్టానిష్టములులేనివాఁడు దుఃఖింపఁడు. సకలభూతంబులయొక్క యభిప్రాయమును గుర్తెఱింగినవాఁడై స్వభావంబులచే మృదువాక్యంబులు పల్కుచు పరులచే మాకుహితముం జెప్పుమని యడుగఁబడినవాఁడై యందఱికినభిమతమును దెల్పుచుండు నతఁడు సంసారదుఃఖంబునొందఁడు.

హితోపదేశము.

ఓ శ్రీరామచంద్రా! నేను జెప్పిన ద్వయాత్యాగంబనెడి యహంకారరూపవాసనాత్యాగంబునే స్మరించుచున్న పరిపూర్ణబ్రహ్మస్థితి నవలంబించి జీవన్ముక్తుండవగుటచే స్వస్థచిత్తుండవై లోకమందు వ్యవహరించుమూ? నీయందుగల యభీష్టమందాశయు వర్తమానమందను రాగమును, గతమునందలి వాసనయును, ఆశ్రితయంబును నంతస్సునందు విడిచిపెట్టి పూర్వకాలమునందే సన్నికార్యంబులు సల్పుచు సంచరించుము. శరీరపోషణార్థమై చేయవలసిన కార్యంబులు సల్పునపుడు పైకల్పింపబడిన రాగద్వేషాది వికారంబులుగలవాఁడవై వాసనారహితుండవగుటచే నంతఃకరణమునందు నిర్వికారుండవై పైకి కర్తవై యంతస్సునందకర్తవై లోకంబున సంచరించుమూ?

విడువఁబడిన సత్త్వాహంకారముగలవాఁడవై సుఖుఁడవై మనస్సు ధ్యానంబు గావించి యాకాశంబునకుఁ బ్రకాశించుచున్న శోభనాకృతిగలవాఁడవై [illegible] సంచరించుమూ? [illegible] గళంకములు [illegible] మన్నాదులంబులు [illegible] బ్రకృతి [illegible] చిహ్నములు [illegible] వ్యవహరించుమూ? మృదువైన వ్యవహారముగలవాఁడవై నిరంతరము నాత్మానుసంధానపరుఁడైన విద్వాంసుఁడు సర్వకర్మములను నంగీకరింపవలయునను భగవద్గీతా [illegible] సకలమైనవారి యాచారంబులను సంగ్రహించుము నంతఃకరణమందు సర్వంబును బరిత్యజించిన యెల్లపుడు నాత్మానుసంధానపరుఁడవై సంచరించుమూ? అంతస్సునం [illegible] మిక్కిలి [illegible] వ్యాపారముగలిగినట్లుగా సంతసించుము నంతస్సునందు [illegible] సంచరించుమూ?

[illegible] బంధువులు [illegible] నీవు అనెడి మిథ్యాభూతంబులైన [illegible] లేకపోవుఁగాక. శరీరమాత్రము [illegible] భావనగలవారలకు [illegible] బంధువులని [illegible] విచారింపగిని యుండుము [illegible] సర్వపరిపూర్ణమైన బ్రహ్మంబే తానన్న బ్రహ్మనిష్ఠగలవారలకు సర్వప్రపంచము ను [illegible] యుండును. [illegible] మనుష్యులైన [illegible] దినవిపర్యాసములచే [illegible] జగంబునందు [illegible] భావము [illegible] మాత్రము [illegible] వాస్తవంబుగా [illegible] విచారింపఁబడినదగుచున్నది. [illegible] సంబంధము నిత్యము గాదు గావున బంధువుగానివాఁడును చిరబంధువే యగుచున్నాడు.

[illegible] బంధువులు [illegible] తాత్పర్యము. అని యిట్లానతిచ్చి వెంతియు. శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! ఈయర్థమందు గంగాతీరవాసులయినట్టియు, బుషిపుత్రులయినట్టియు, అనదమ్ములయి [illegible] పురాతన [illegible] మొక్కదానిని జెప్పెదనాకర్ణింపుము.

పుణ్యపావనులకథ.

ఈ జంబూద్వీపమందొక దిక్కున వనసమూహంబుచేఁ బ్రకాశించుచున్న మహేంద్రమను పేరుగల శైలరాజముగలదు. ఆపర్వత ప్రాంతమంతయు విస్తారమైనట్టియు, మనోహరంబులైన రత్నసానువులయందు గంగ ప్రవహించుచున్నదియొక పుష్పవనమందు నుదారచిత్తుఁడును, విజ్ఞానతత్త్వంబెఱిఁగినవాఁడును, తపోవంతుఁడును నగు దీర్ఘతపుఁడను మునివరుండు ముక్తిఁ బొందిన తపస్వివలెనుండెను. ఆమునీంద్రునకు చంద్రునివంటి సౌందర్యముగల్గినట్టి పుణ్యపావనులను పేరుగల యిద్దఱు పుత్త్రులు బృహస్పతికి కచునివలెఁ గల్గిరి. ఆముని సత్రమునందా పుత్త్రులతోను భార్యతోను గూడి సకలస్తోత్రపూర్ణంబైన యోగగంగాతీరంబున నుండఁగా కొంతకాలంబున కాముని శ్రేష్ఠునికి కుమారులలో జ్యేష్ఠుండును సకలగుణశ్రేష్ఠుండును నగు పుణ్యుండు జ్ఞానపూర్ణుఁడై ధన్యుండయ్యె. ఆమహాత్ముఁడు నిర్మలంబైన భావనచేత మూఢభావంబువలనఁ బొందఁబడిన యాత్మభావనగలవాఁడై ప్రాప్తకాలంబునందువలె సకలమును వీక్షించిన ప్రబోధగలవాఁడగుచు దోలయాత మనస్కుఁడై పరమాత్మపదమును బొందఁగలవాఁడాయెను. అంతకొంత కాలమునకు జననమరణాది కారణంబగు కాలంబు ముగియుచుండఁగా నాత్మపదనిష్ఠుండగు నమ్మునిశ్రేష్ఠుండు, జరాజర్జరితశరీరంబునందును, సుఖరహితంబగు సంసారంబునందును విరక్తుఁడై ధైర్యంబుతో నొక గిరిగుహాంతరాళంబున నహంకారంబు నెడలి పవిత్రుఁడైన దేహంబును, కాష్ఠభారస్వరూపుండా భారంబును వలె వదలి రయంబున విధివిశ్రాంతిఁ జెందిన ఇంద్రియవృత్తులుగల సంకల్పాదులుగల్గినట్టియు, దృశ్యాకారరహితంబైన శుద్ధచిత్తునకాస్పదంబైనట్టియు, రాగాదిరహితమైన కైవల్యంబను బ్రహ్మగంధంబంబునంబునువలెఁ బొందఁగా నతనిభార్యయు తనపతిశరీరంబు జీవరహితంబైయుండఁగాఁ గాంచి తుమ్మెదపద్మినిని వలెవాఁడని భర్తృవర్తనవృత్తి విడిచి పతిసాన్నిధ్యంబు నొందెను.

వారికుమారులలోఁ బుణ్యుండు ధైర్యంబునవలంబించియుండెను. పావనుఁడు శోకసంతప్తమానసుండై యావనంబులందు సంచరించుచు దనయన్నను గనుఁగొనలేక మిక్కిలి పరితపించుచుండెను. అంతనాపుణ్యుండు తలిదండ్రుల కౌర్ధ్వదైహిక కర్మంబులు సల్పి కాననంబులకేఁగి తన తమ్ముఁడగు పావనుఁగాంచి ప్రీతితో నిట్లనియె. ఓ సహోదరా! వర్షాకాలమేఘము వర్షించునట్లుగా నశ్రుధారాపూరితంబగు దుఃఖంబువంటిత్వము గల్గునట్లుగా వ్యర్థంబుగా నేమిటికు వ్యసనొందుచున్నావు.

పాపిష్ఠుండును, ధీమంతుఁడు నగు నీతండ్రి నీతల్లితోఁగూడ స్వకీయంబైనట్టి మోక్షము పేరుగలపరమాత్మపదవిని బొందెను. సకలజంతువులకు నాశ్రయస్థానము. చిత్తమనువిధముననిచ్చిన వారలెపేరుగను గదా. అట్టి నైజభావమునొందిన తండ్రిని గురించి యిట్లు శోకించనేల.

ఓనిర్మలాత్మక! జలప్రవాహంబునకుఁ బ్రతివనమందును పల్లవంబులువలె నీకుఁ దలిదండ్రులు సహస్రంబులనేకంబులుగా నతిక్రమించిరి. నీవనన్నింటిలో నెవ్వరిమిను? ప్రతిజన్మమునందును వృక్షంబులకు నాకులవలెఁ బుట్టిపెరిగిన మనుష్యుల జంతువులకు మిత్రులు బంధువులు బృందముల

కొలఁది గల్గి గలించుచున్నారు. తల్లిదండ్రులయందయిన ప్రేమచేఁ బుత్రులు దుఃఖింపఁదగినవారా? జనగత్రజన్మంబులయందయిన తల్లిదండ్రులు మొదలయిన సకలబంధువులను గుఱించి యెంతకు దుఃఖింపఁ గూడదు.

ఓ పుత్రకా! అజ్ఞానపు జడి విస్తారమైన మరుభూమియందు స్వకీయవాసనయనెడి యింద్రజాలముచేఁ గల్పింపఁబడిన మరీచిరూపమైన యేఱుముగలదో అట్టి జలస్థానీయంబైన అనఁగా యెండమావుల వంటిదని భావము. ఈ జగంబు శుభాశుభంబులైన పరిస్పందంబులనఁగా నీసంకల్పంబులనెడు అట్టి నానావిధరూపంబులయిన తరంగంబులచే ననంతరూపమై ప్రకాశించుచున్నది. అనిష్టము లేయుత్తమ్ము లందఱు పుణ్యులందెల్లరియు.

ఓ పుత్రికా! బంధువులు, మిత్రులు, సుతులు, సఖులు, మొదలగువారియెడఁ జూపఁబడిన స్నేహము, మోహము, ద్వేషము, మొదలయినవాని విస్తారమైన ప్రపంచము తనసంజ్ఞయనఁగా భావముచేతనే విస్తరింపఁబడి ప్రకాశించుచున్నది. విపర్యయమనఁగా జీవమన్న భావనచే విరమించు, అన్యభావన్న భావనచేత వర్తించునట్లుగానే బంధువన్న భావనచే బంధువుఁడు, పరుఁడన్న భావనచేఁ బరుఁడును, తనమనంబున దుష్టభావనచేత నే కట్టఁబడుచున్నారు.

పరుఁడన్న భావనవిషమువంటిదియు, బంధువన్న భావన యమృతమువంటిదియునని తాత్పర్యము. వాస్తవమున సర్వగతుఁడైయున్న పరమాత్మ కిందఱ వస్తువకేవలుఁడై సౌఖ్యుఁడైయుండఁగా పేఁరుబంధువుఁడనియు, వీఁడు పరుఁడనియు గట్టికల్పనయొట్టగానున్నది. ఓపుత్రకా ఆలోచింపఁగా రక్తమాంసాదులవల్లనుభవించినట్టి యస్థిపంజరమైన యీ దేహమాత్మ కాదు. అయినప్పటికి నిట్టిదేహంబునుబట్టి నేనని యాలోచించుచున్నావు? ఇంక నీవిచారముతో నేమికార్యము. పారమార్థికాత్మదృష్టి నవలంబింపుమని చెప్పుచున్నాఁడు.

ఓ పావన, పావనమైనట్టి పరమార్థవిచారము చేయనట్టి దృష్టిచే విమర్శింపఁగా నీవనేపదార్థమొకటియు లేదు. జీవ చదిలేదు. మఱియేమన్నిన మిథ్యాజ్ఞానమనఁగా భ్రాంతిమాత్రమే యిటువంటిదని, పావనుఁడని, స్ఫురించుచున్నది. అనఁగా నీవు పావనుఁడవని, నేను పుణ్యుండనని, మిథ్యాజ్ఞానంబుచేఁ గల్పింపఁబడిన దానివలన భ్రాంతిమాత్రమేగాని వాస్తవంబుగాదని తాత్పర్యము.

చలించుచున్న మృగతృష్ణలయందు బహుజన్మంబులెత్తితివి కావున నామృగసంతతికి బంధువులగు మృగంబుల పేరంబులు గాఁగలవు కాన వానినిగుఱించి యేఁదుకు దుఃఖింపవు? కైలాసశిఖరంబులయందు బూర్వమందు సింహంబై జన్మించితివిగదా. ఆ సింహసంతతికి చెందిన బంధువులు మృతులైరి కావున వానిగుఱించి యేల దుఃఖించవు? నీవు మున్ను దశార్ణదేశంబున గ్రీవణమై వనగజంబవయితివి, తుషారదేశంబున రాజపుత్రుఁడవయితివి, పౌండ్రదేశంబున గాలవాయి సంభవయితివి, హైహయదేశంబున సామంతుఁడవయితివి, త్రిగర్తదేశంబున గర్దభమవయితివి, సాల్వదేశంబునఁ దేనెటీఁగవయితివి, సరళవృక్షంబునఁ బక్షివయితివి, జన్మించుటయే కాక యన్యంబులైన బహుయోనులయందును జంబూద్వీపంబునందు శతసహస్రసంఖ్యలుగల జన్మంబులఁ బొందితివి.

ఈ జగంబున సంసారులగు పురుషులకు వనవృత్తంబులకు బంధనంబులుగా నట్టివలగు ఫలితంబులు గల్గినవారై యుండరుగావున క్రియను నన్యభావాభావంబులనగా జననమరణంబులంటే వానిగా నన్యగ్రహించిన యుండును. ఇక్కడి యుదాహరణము చెప్పెదవుగాక? పుత్రకళత్రాదియామనం బులయాలయున యిచ్చారూప శోకంకము లెవట్టియవి స్వచ్ఛమైన స్వభావంబులు యుపకారణచే సంభ్రమంబు జడబాసి స్థిరయంబే ప్రశాంతోపమంబు నొందుమని పుణ్యుండను చెప్పె నీ యాసరిబ్బి వెలడియు శ్రీవసిష్ఠుంటిట్లనిరి.

ఇట్లు పావనుండు పుణ్యునిచే బోధింపంబడి పాత్రికాలాపంబుల భూతలంబునందే ప్రకాశమానంబగు ప్రబోధను బొందినవాడై శోకంబును విడిచిపెట్టెను. పిమ్మట వారిద్దరు తపస్సిద్ధిగలవారై సంతోషాంతరంగులై జ్ఞానపారగులైయభేద్యముగా వనంబున సంచరించుచు గొంతకాలంబునకు గామంతి పిమ్మట నిర్వాణపదంబు నొంది స్వదేహాభావంబులను విడిచి తైలరహితదీపంబుల వలె శాంతిబొందిరి. ఓ శ్రీరామచంద్ర! ఇట్లు మున్ను పొందినశరీరసంబంధమైన బంధువుల కెన్ని యుగలవు. వారలయొక్క తృష్ణ నొందుచేయుట క్రమో, త్యజించుటయు క్రమో, ఆలోచించగా ననంతంబైన యాత్మజ్ఞానంబు పొందుటయే యుపాయంబుగాని వానినిర్మించుట సాధ్యంబు గాదు. నాశిష్యసిద్ధి నెట్లు గనని విచారించుటయే బ్రాంతయనంబడును.

ఇష్టార్థకామములను మరలమరల స్మరించుట యేదిగలదో లవిచింత్యనమనంబడును. అట్టి చింత నసేక జంతువులకు పెంపొందించుచు దేహాన్నితో వృద్ధిబొందుచున్నది. ఇంద్రియంబులు తీసపృథ్వికి తెగుచు నట్టిగా నట్టి సంతనక్షేత్రమైన చింతయు నశించుచున్నది. కావున బాహ్యవస్తువైన త్యాగంబునకు రథంబధిరోహించి యుదారమైన కరుణాదృష్టిచే దీనజనుల నాలోకింపుచు సుఖంబుగానుండుము?

జీవన్ముక్తిసిద్ధికై ప్రయత్నంబు సేయుము? విస్తీర్ణపు జైనది యంతే ద్రవను మోహంబు నొందదో అట్టి సాక్షిసాంబంబుడు స్వచ్ఛంబునగు ప్రాప్తిస్థితినాచే నీకొఱకు చెప్పబడినది. వివేకమనెడి యొకగ్నిహితుడైనను ప్రౌఢసఖియగు నైష్కబుద్ధినైనను గ్రహించి విహరించుచుంటయందు సంసారసంకటంబున మోహంబు నొందడు. సాంసారికప్రయోజనంబులగు సర్వాంగకారంబులను నివారించునట్టియు, శాస్త్రంబులచే మరవిడంబడిన బంధువులు గల్గినట్టియు, వివేకవైరాగ్యంబులతో గూడిన స్వకీయచతుష్టయనంబుచే నాగా పేశ్వేయేదికను సంసారసంకటమునుండి యుద్ధరింపంచాలనగా చునవట్టి స్థైర్యమును సంపాదించుకొనే క్రమమును తెల్పెద నాకర్ణింపుము,

ఉత్తమంబైన వైరాగ్యంబుచేతను, శాస్త్రంబులచేతను, ఉత్కృష్టంబైన సాధనంబులచేతను. సంసారనివృత్తికొఱకు మనంబునందు యోగ్యయుక్తమైనది గాంచేయవలెను. మహాత్మ్యగుణములచేత నౌన్నత్యమునొంది చిత్తంబువలన నైకైవల్యఫలంబు పొందబడుచున్నదో ఆ ఫలంబు త్రిభువనైశ్వర్యంబులచేనయినను రత్నపూరితమైన ధనాగారంబువలననైనను బొందబడదు. పాదరక్షలు తొడిగినవానికి నీ భాగమంతయు చర్మంబుచే గట్టబడినట్లుగా మనస్సంతుష్టిగలవానికి సకలజగంబమృతరసంబుచే దడపబడినట్టి సుఖంబుకొఱకే యగుచున్నది.

మనస్సునకట్టి పూర్ణత్వంబెట్లుగల్గుచున్నదనిన, వైరాగ్యంబుచే సకలాశలయొక్కయు

వచనకావ్యము.

సంతమను బొందినమనస్సువలె గాంభీర్యముఁబొందుచున్నదిగాని యాశాపాశముఁబొందినమనస్సువలె చాంచల్యముఁబొందలేదు. నిర్మలమైన శరత్కాలనదివలె మనస్సు ఆశచే కాలుష్యత్వంబును బొందుచున్నది. అనఁగా నాశ్యాదివిహీనమనస్సుచే నగ్ని శాంతింపకుండ తొల్లి వృద్ధిఁబొందుచున్నవారలట్లుగానే మనస్సు గూఢఁగామ్యములనుభవించుటచే వృద్ధిఁబొందుచున్నదిగాని శాంతిఁబొందదని తాత్పర్యము.

ఆశచేవివశమైన చిత్తముగలవాని హృదయము ప్రకటింపఁబడిన కోటరముగలదగుటచే గ్లానిగాఁదెలియఁజేయఁబడిన యంతర్గత తృష్ణగలదయి యగస్త్యునిచే పానము చేయఁబడిన సముద్రమువలె శూన్యత్వమును బొందుచున్నది.

అన్నిటియందు నిస్పృహమైన మనస్సు ఎట్లు ప్రకాశించునో యట్లు పూర్ణచంద్రుండు ప్రకాశించును. క్షీరసాగరమైనను ప్రకాశించును. మనోహరమైన శ్రీమహాలక్ష్మిముఖము నట్లు ప్రకాశించును. అనఁగాఁ బూర్ణచంద్రుఁడు మొదలగువానికి వృద్ధిక్షయములుగలుగుటవలన నిత్యశోభ గలుగదనియు, నిస్పృహమనస్సు సుఖదుఃఖాదులయందు సమమైన వృద్ధిక్షయములు నొందనందున నిత్యశోభగల్గియుండుననియును తాత్పర్యము. చంద్రుఁడు మేఘపంక్తివలనను, తెల్లని మసివలనను, వసునినాశాపిశాచిక ప్రకాశింపకుండఁ జేయుచున్నది.

ఓ శ్రీరామచంద్రా! యేకారణమున నీ చిత్తంబునందు ప్రవర్తించుచున్నట్టియు, మర్మతంబులగు పుత్రమిత్రకళత్రరూపంబులయిన యాశలు శృంఖలంబులవలె బంధహేతువులగుచున్నవో అట్టి నకల నవిగళితంబులైనప్పుడే మనుజుఁడు ముక్తుఁడగుచున్నాఁడు? కావున నీవున్ను ప్రశమితసకలేషణుండవై సంసారబంధంబులను బాసి ముక్తచిత్తుండవై యుండుము?

గద్య. ఇది శ్రీమార్కండేయ సారసమిత్ర వేంకటనారాయణ శాస్త్రి పుత్ర
తనసృష్ట శ్రీసుందరరామశాస్త్రి భ్రాతృ సూర్యనారాయణ సోమయాజి
నామధేయ విరచిత. బహు సంసారతరణి ... వాల్మీకీయ
వాసిష్ఠరామాయణ వచనకావ్యంబున ముముక్షుప్రకరణంబున
పుణ్యపాపమాహాత్మ్యానంబును నిరువదియవ సర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వ చ న కా వ్య ము.

బల్యుపాఖ్యానము.

మున్ను గరచిన యనేక విస్మయంబులం దలంచుటవలనం గల్గిన స్వరూపజ్ఞానంబువలనం జిత్తోప శాంతి చెప్పంబడియె. ఇప్పుడు పుణ్యాతిశయంబువలన నొకానొకసమయమున చిరకాలభోగానుభవం బువలన భోగ్యవస్తువులయందు రుచిగల్గియుండుటవలన వైరాగ్యసుఖంబు గూడం జిత్తోపశాంతికి యొకయునని బల్యుపాఖ్యానంబునం దెల్పంగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. రఘువంశంబను గగనంబునకుం బూర్ణచంద్రుండవైన యో శ్రీరామచంద్రా! యట్లు కాకున్నం బుద్ధిభేదంబుగలన బలిచక్రవర్తివలె నిశ్చలజ్ఞానంబునొందుము. అని వసిష్ఠమహాముని పల్కంగా శ్రీరామచంద్రుం డిట్లనియె.

ఓ గురుప్రవర! వినుతులొసంగుచు మదీయకర్ణముల చిన్నవాని భోధించుటకై సత్పురుషులు ఖేదమొందరు. కావున నా బలిచక్రవర్తి జ్ఞానంబువొందిన విధంబంతయు బోధనప్పుడి కాలము మరల నానతీయుమని వేడంగా శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! యీజగత్కోశంబునకావలి దిక్కున భూమికి నధోభాగంబునం బాతాళంబనే ప్రసిద్ధమయిన యొకలోకంబు గలదు. మహారాక్షసుల భుజస్తంభములచే ధరింపంబడి భారముగల యాలోకంబున బలిచక్రవర్తి యుండెను. లీలచేజయింపంబడిన సకలభువనాభోగంబునకును భావమగుచుండయున్న విరోచనసుతుం డగు నా బలిచక్రవర్తి పదికోటిసంవత్సరములు రాజ్యపరిపాలన మొనరించెను. అంతట సుదీర్ఘకాలం బిరువుట్టిస్వభావముగల కృతత్రేతాదియుగంబులనేకపర్యాయంబులు దిరుగుచుండంగా సురాసుర బృందంబులు వృద్ధిక్షయంబులొందుచుండంగా సకలలోకంబులయందుంగల భోగజాలంబులెల్లప్పుడు ననుభవింపంబడుచుండంగా నా దానవరాజయిన బలిచక్రవర్తి యొకప్పుడు భోగంబులయందు రుచినిపొందనివాఁడయి మేరుగిరిశిఖరమునం గొండంత మహారత్నశిఖరంబులచే రచియింపంబడిన మహాప్రాసాదాగ్రమందున్న గవాక్షమునం గూర్చుండి యీ సంసారస్థితిని దనమనంబున నిట్లు చింతించెను.

బహువిస్తారమైనట్టియు, త్రిలోకవాసులకు నాశ్చర్యకరమైనట్టియు, భూరిభోగంబులకు స్థానమైన యీ మహారాజ్యము నిరంతరము ననుభవించుటచే నేమి కార్యము. ఇదియేమియని విమర్శించి చూచినను ప్రథమదృష్టియందు మాత్రము మనోహరముగా నుండునట్టియు, తప్పకుండ నశించునట్టియు, భోగోపభోగంబులకు మాత్రము పయోగించెడి యీ రాజ్యము నాకేమి సుఖము నియ్యగలదు? కాంతమాటిమాటికి నాలింగనము చేసి భోగించుచున్న పిల్లవానిచేఁ జేయఁబడునట్టి యిట్టిక్రీడ పెద్దలకు లజ్జావహముగనుండదుగదా! అనఁగా మఱి యిట్టివి తిరుగ ననుభవించుట కహాదముగా నందున లజ్జనొందించుచున్నదని తాత్పర్యము. ఇట్లుభుక్తమైనట్టియు, రసహీనమైనట్టి సకలమయిన వ్యాపారములను ప్రతిదినంబును తిరుగఁజేయుచు ప్రాజ్ఞులెందులకు లజ్జింపరు? తిరుగ పగలును, మరలరాత్రియు, మరలఁగార్యపరంపరలు నిట్టిప్రవృత్తియేదిగలదో అది ప్రాజ్ఞులకు సహ్యముగానున్నదని తలంచెదను.

చేయఁబడిన సకలప్రయోజనములుగల యీ వ్యాపారము నిత్యము చేయఁబడుచున్నప్పటికి నింతలో నే కార్యము చేయుటవలన మరలఁ జేయవలసినది లేకపోవుచున్నదో? అట్టి కార్యమేమి యున్నది. అనఁగా కృతార్థత్వమునకు హేతువయిన కార్యమొకటియుఁ జేయఁబడలేదని తాత్పర్యము భోగరూపమయిన విషయసుఖమును విడిచి యితరమయినట్టియు, నొందదగినవస్తువేదిగలదో అవస్తువునాలోచింతునని నిశ్చయించి యీ పవిత్రవస్తువుఁ జింతించెను. పిమ్మట సకలమును తన సన్నిధానంబు దాలోచింపఁబడెను. యథకామును వంచించబడిన కిమువోజులు గల్గునట్లుగా వైరాగ్యవృత్తిగాఁ దన బుద్ధియందు భావించుచు క్షణమాత్రమయిన పిమ్మట నావా! జ్ఞానకము వచ్చెనని సంతోషముతో నిట్లు పల్కెను.

చూడఁబడిన లోకముల సాధ్యంత కారణంబులుగ గల్గినట్టియు, సర్వజ్ఞత్వజ్ఞుండైనట్టియు, భగవంతుఁడయినట్టియు నహల్యుండయినట్టి తన తండ్రియగు పితామహుఁ డెందు మున్న నా జైనిల్లడుగఁబడి యానతి చ్చెను.

మహామతివైన యో తండ్రి! సకలదుఃఖంబులకును వైరాగ్యయుక్తసుఖంబులకును భూమావధియే సకలభ్రమలును దేనియందు శాంతించుచున్నవో ఆ యీ వస్తువేదియో దానిని నాకెఱింగింపుము. మనోవ్యాపారము దేనియందు శాంతించునో, చిత్తంబులన్నియును దేనియందు లీనంబులగుచున్నవో, విరాగరహితంబుగానుండగా నరుఁడెట్లు దేనియందు చిరకాలము శాంతించి యుండఁబడుచున్నదో, ఏవస్తువునందు నాయొక్క రూపము విస్తారమయిన యానందముచే సుందరంబైనదగుచు నెట్టిదని చెప్ప శక్యంబుగానిదై యున్నదో, ఆవస్తువునందుండి చిరకాలము విశ్రమించెదను గావున నట్టి వస్తువును జెప్పుమని యున్న నేనడుగఁగా నా తండ్రి పల్కెను.

ఓ పుత్త్రక! విస్తారమైన కోటరముగల యతినిపుల దేశమొకటి కలదు. దేనియందు వేల కొలఁది త్రిలోకంబులనఁగా బ్రహ్మాండంబులోకమాలికయినను రాశింపఁ బ్రకాశించుచున్నవో

దేనియందీ పృథివి, ఆకాశము, సముద్రంబులు, గిరులు, వనంబులు, తీర్థంబులు, నదులు, సరస్సులు, లెక్కలేని యత్యద్భుతపు దేశంబులను సర్వమును జూచే దృక్స్వరూపుడును, సర్వగతుడును, శాంతుడును, ఉత్తమ తేజోవంతుడు నైన రాజపుంగవుడొక్కడే ప్రకాశించుచున్నాడు, అతడెప్పుడు నూతనోదయుండెను. ఆమహారాజునొక్క నిస్పృహాశక్తి యనగా సృజించుదను న్న యుపాయమాత్రముచే గల్పింపబడిన మంత్రియొకండు గలడు. ఆరాజు కార్యంబులన్నియు నామంత్రివలననే జరుగుచున్నవి. ఆమంత్రి యఘటితమైన దానిని క్షణమాత్రమున ఘటనచేయుచున్నాడు. ఘటితమైన దానిని నట్లనే విఘటనము చేయుచున్నాడు. స్వల్పమైన ననుభవించుటకు శక్తుండు గాడు. కించుకంతైనను గుర్తెఱుంగడు. అనగా జడంబు చేతనజుని తాత్పర్యము. ఈమంత్రియే సకలరాజ్యకార్యములను జేయుచున్నాడు. ఆరాజు కేవలము స్తబ్ధుడై యేకాంతముందున్నాడు. అనియిట్లు నాతండ్రియైన విరోచనుండు పలుకగా మరల నేనిట్లు ప్రశ్నించితిని.

ఓతండ్రీ! అతివ్యాసులు లేని యాప్రదేశమెచ్చటనున్నది? అదెట్లు పొందబడుచున్నది? ఎవనిచే బొందబడినది? ఆరాజవరేణ్యుడెవడు? ఆమంత్రియెవడు? ప్రభువైన యోతండ్రీ! లోకసకలజగజ్జాలమును జయించిన మనచే జయింపబడని మహాబలుడైన యామహారాజెవడు? ఈసర్వమును జెప్పుమని నేను వేడగా నాతండ్రి పల్కెను.

ఓపుత్రక! అచ్చటనున్న బలవంతుడైన యామంత్రి లక్షలకొలదిగా దేవాసురగణంబులేకమైనప్పటికి స్వల్పముగానైన నాక్రమింపబడడు. అసి, ముసల, పాశ, వజ్ర, చక్ర గదాద్యాయుధ విశేషములన్నియు శిలయందు కలువపూవులవలె నామంత్రియందు మొక్కవోవుచున్నవి.

ఓపుత్రక! ఆమంత్రి యాప్రభువుచే జయింపబడినచో నప్పుడామంత్రి సుఖముగా జయింపదగినవాడగుచున్నాడు. లేనిచో నచలమువలె జలింపకుండ నుండుచున్నాడు. అనగా నాప్రభువుతో నేకీభవించి యాయన ద్వారా జయింపబడుచున్నాడని భావము. ఈమంత్రి యుక్తిచే గ్రహింపబడినచో క్షణమాత్రములో వశ్యుడగుచున్నాడు గాని యుక్తి నాగా గ్రహించినచో మిక్కుటమైన కృష్ణసర్పమువలె దహించుచున్నాడు. ఆదేశము మొదలైన విషయములన్నియు విశదముగా నీకు దెల్పుచున్నాను వినుము.

దేశమనే పేరుచే జెప్పబడినదేదో అది సకలదుఃఖములను పోగొట్టునట్టి మోక్షము. ఆదేశమందు సర్వభువనములను నాక్రమించియున్న భగవంతుడైన ఆత్మయేరాజు. ఆరాజుచే మనస్సే మహాప్రాజ్ఞుడైన మంత్రిగా నాజ్ఞాపింపబడెను. ఎల్లభోగంబులను గుర్తించియు నెల్లప్పుడు నాస్తికే కుండుటయే మనోజయము కీమయమైన పరమాయుక్తి. ఈయుక్తిచేతనే విక్కిలిమదించియున్న

మనస్సుచే మదగజంబు శృంఖలింబుగా వశమైయున్నది. చిత్తజయక్రమము వక్ష్యమాణభేదముచే చె ప్పెదనాకర్ణింపుము.

చిత్తజయక్రమము.

చిత్తముయొక్క వ్యవహారకాలంబును నాలుగు భాగంబులుగా విభజించి జ్ఞానాభ్యాస మందు ప్రవృత్తిలేనివనఁగా శిక్షింపఁబడని చిత్తంబునకు మొట్టమొదట విషయభోగంబులచే రెండుభాగంబులకాలంబును అధ్యాత్మశాస్త్రావలోకనంబుచే నొకభాగంబును గురుశుశ్రూషచే నొ కభాగంబును బూరింపవలయును. కొంతదెలిసిన చిత్తంబునకు భోగంబులచే నొకభాగంబును గురుశుశ్రూషచే రెండు భాగంబులును శాస్త్రార్థచింతచే నాల్గవభాగంబును జరుపఁబడ వలయును.

ప్రవృత్తియనఁగా జ్ఞానయుక్తంబైన చిత్తంబునకు రెండుభాగంబులకాలము అధ్యాత్మ శాస్త్రవిచారంబుచేతను భోగంబులయందు విరసత్వమనే విచారంబుచేత తక్కిన భాగద్వయంబును ధ్యానసహితంబైన గురుపూజచేతను జరుపఁబడవలయును. ఇట్లు ప్రజ్ఞావశంబునను విచారవశం బునను చిత్తోపశమంబును, తత్త్వసాక్షాత్కారంబును, ఆత్మావలోకనంబును, సంపాదింపవలయును.

విషయసుఖంబులందు దోషదర్శనంబువలనఁ బురుషార్థవిచారము, పురుషార్థవిచారంబువ లన విషయసుఖంబులయందు దోషదర్శనము ఈరెండును సముద్రంబువలన మేఘంబును మే ఘంబువలన సముద్రంబునువలె నన్యోన్యంబును వృద్ధిబొందవలయును. దేశాచారంబునకు విరు ద్ధంబుగాకుండ బంధుజనసమ్మతంబుగాఁ బౌరుషప్రయత్నంబుచే మొట్టమొదట ధనంబునార్జింప వలయును. పిమ్మట సాధనంబులవలన సత్కారపూర్వకంబుగా సద్గుణసజ్జనులగు సాధువుల నార్జింపుము. అట్టిసాధుసమాగమంబువలనఁ బుట్టిన విషయవైరాగ్యంబువలన సద్గుణంబులు గలు గుచున్నవి.

మొట్టమొదట విచారమున్ను పిమ్మటజ్ఞానమున్ను తరువాతశాస్త్రార్థసంగ్రహమున్ను ఆనంతరంబున క్రమంబుగాఁ బరమపదప్రాప్తియును గలుగుచున్నవి. లేశస్వల్పదోషయుక్తమైన దేశక్రమమున ధనమునార్జింపుము. అందువలన సన్మానపూర్వకంబుగా సజ్జనులను సంపాదిం చుము? వారిసంగమమువలన వైరాగ్యమున్ను, అందువలన విచారమున్ను, పిమ్మటపరమాత్మ జ్ఞానమున్ను, సద్గుణములు గలుగుచున్నవని యానతిచ్చెనని బలిచక్రవర్తి జ్ఞాపకముతెచ్చుకొని తనమన స్సున నిట్లువిచారించెను.

సువిచారపరుండును, ధన్యుండును, అనఘుండునగు మాతండ్రి మున్ను చెప్పిన వాక్యం బులిప్పుడు జ్ఞాపకమునకు వచ్చినవి. మిక్కిలి సంతోషమైనది. ఇదిబహుసుదినము. దైవాత్తునే నిప్పుడు ప్రబుద్ధుండనైతిని. భోగంబులయందురతి యిప్పుడు స్ఫుటంబుగాఁ దగ్గెను. దైవవశం బున నమృతమువలె శీతలంబైన సమసుఖంబు నింకఁ బ్రవేశించెదను. అహహా! మిక్కిలి రమ్యమై నట్టియు, శీతలంబైన అంతర్యము కల్గినట్టిదగు సీశమదశ ప్రకాశించుచున్నది.

ఇందువలన నాయొక్క సుఖదుఃఖదృష్టులన్నియు నేఁడెడఁబాసినవి! కావున నిప్పుడు

నిమేషమాత్రంబున కేవలానందితుండగుచు, అంతనాత్మ సాక్షాత్కారముఁ బడసి, గురుండును, మహోన్నం
దుఁడు బ్రహ్మవేత్తయు నగు శుక్రాచార్యుని ఆహ్వానము పడంబున కథనంబును, ఆత్మస్వరూపం
బును, అజ్ఞానోపశాంతికై యతిగనాఁడని నిశ్చయించెనని వసిష్ఠమహాముని శ్రీరాముని కడ నుడివెను.
బలవంతుండైన బలిచక్రవర్తి నిర్మలాత్ముండై కమలపత్రాక్షుండైనట్టి ఆకాశమే మందిరముగా
గల శుక్రాచార్యుని ధ్యానించెను. పిమ్మట సర్వగతుండనంతుండునగు చిన్మయరూపముగల దైత్య
కులగురుండైన శుక్రాచార్యుండు తపశ్శక్తిచేఁ బలిచక్రవర్తియున్న మణిమయగవాక్షసమీపంబు
నఁ బ్రాదుర్భవించెను. పిమ్మట నా బలిచక్రవర్తి రత్నసహితార్ఘ్యపాద్యదానంబు చేతను, మందారపుష్ప
సమూహంబుచే నర్చించుటచేతను, పాదంబులకు సాష్టాంగనమస్కారంబు చేయుటచేత
ను బూజించి, ఓ భగవంతా! నీ ప్రసాదంబువలనఁ బుట్టిన యీ ప్రతిభ [illegible] కార్యంబులను
చేయుటకు నియోగించుచున్నది. మీ రిపుడు చెప్పఁబడుచున్న నన్ను ప్రేరేపించుచున్నది.

ఇది యెంతమాత్రమైనది? ఇది యేమి? నేనెవ్వఁడను? నీవెవ్వఁడవు? ఈలోకంబులేమిటివి?
అది యంతయుఁ దెలుపుము అని పలుకఁగా, నాకు గాననతియై పలుకుమని బలిచక్రవర్తి యడుగఁగా శుక్రాచార్యుం
డిట్లనియె. ఓ దానవరాజేంద్రా! నేను స్వర్గంబునకు పోవలయునని త్వరపడుచున్నాను. కా
వున శిష్యవాక్యములు వినుటచే నేమి కార్యము. సారమైన హితమును సంకేతముగాఁ బల్కు
చున్నాను వినుము. ఎట్లనిన.

అంతయు చిన్మాత్రమేయున్నది. ఇదియు నేను చిన్మాత్రమే. నీవున్నూ, నేనున్నూ, ఈలో
కంబులున్నూ, చిన్మయంబులే గాని చిత్తునకన్న నన్యమైనదించుకంతైనను లేదు. ఇదియే సంగ్రహము
నీవు సత్పురుషుండవైతివని నిశ్చయమాత్రంబువలననే సర్వంబును నీకు సంక్షేపంబుగా తెలిపికొనుచున్నాను.
అట్లుగాకున్న బహువాక్యంబులు చెప్పినప్పటికి నీ యెడ భస్మమునందు హోమంబు చేసినట్లుగానే
వ్యర్థమగుచున్నది. చేత్యమనఁగా దృశ్యము. అట్టి దృశ్యంబుతోఁ గూడిన చిత్తబాధపడుచున్నది.

దృశ్యరహితమైన చిత్తము శ్రేయస్కరమగుచున్నది. దృశ్యరహితమైనచిత్తే పరమాత్మయన
బడుచున్నది. ఇదియే సకలసిద్ధాంతములయొక్క సారసంగ్రహము. ఈ నిశ్చయంబును బొంది పరి
పూర్ణమైన బుద్ధిచే నీయంతట నీవే స్వరూపమును జూచితివేని సర్వంబును బొందఁగలవు.
ఇప్పుడు [illegible] కార్యమునుగూర్చి సప్తమహర్షులు స్వర్గంబునకు వచ్చియున్నారు. కావున నేను
న్ను వేగముగ నచ్చటికేఁగవలయు. కాన నేనచ్చటికేగుచున్నానని పల్కి భగవంతుండగు శుక్రాచార్యుం
డానతిచ్చి నభోమార్గంబున బోయెను.

పిమ్మట బలిచక్రవర్తియు నిజగురుండయిన సత్యమయుండగు [illegible] భగవంతుండైన
శుక్రాచార్యుని చేయుత్తంబు గానఁ జెప్పఁబడినది. ఇట్టి [illegible] నేను, ఈలోకంబులు, నీది
క్కులు, నీత్రిపుటి, ఇది చిన్మాత్ర స్వరూపంబే గాని యన్యంబుగా [illegible] ఘూర్ణమయంబైన సకలదృశ్య
జాతము దశేంద్రియములనగా జ్ఞానసాధనంబులును [illegible] వ్యాపించినట్టిదియు,
అంతటను కేవలనిర్మలస్వరూపమైనట్టిదియు, నిత్యప్రకాశయుక్తమైనట్టిదియు, ప్రకాశింపఁజేయు

నితరవస్తువులయొక్క యుపేక్ష లేనట్టియు, సర్వసాక్షిస్వరూపమైన పరమేశ్వరుండే నేనైతిని. దృశ్యరహితమైనశుద్ధచిన్మాత్రస్వరూపమైనట్టియు, విశ్వముయొక్క బాహ్యాంతరములయందంతటను బాధింపఁబడనట్టియు, గ్రహింపఁదగిన సకలవిషయవాసనలు గలిగినట్టియు, పరిపూర్ణమైన సచ్చిన్మాత్రమే నేనైతిని.

అని యిట్లు పరమతత్త్వజ్ఞుఁడైన బలిచక్రవర్తి యీ ప్రకారముగా నంతరంగంబునఁ జింతించుచును సోహంకారముయొక్క యథార్థమాత్రార్థమైన బ్రహ్మంబును భావించుచు ధ్యానించుచుండెను. శాంతించిన సకలసంకల్పములుగలవాఁడై పోఁగొట్టఁబడిన సకలేషణములుగలవాఁడై నిశ్శంకముగా దూరముగా విడువఁబడిన చిత్తమున్నంగా దృశ్యమున్నదంతయుఁ గానంగా దృశ్యములు [illegible] మనమూ నిరతిశయానందమునుపొంది పరిపూర్ణుఁడయ్యెను. తత్త్వజ్ఞానము [illegible] తాత్పర్యము. ధ్యానింపఁదగినదియు, ధ్యానించువాఁడు, ధ్యానమును నివర్తించినవాఁడై యుండఁగా నిశ్చలమైన సుఖగతిని పొందినవాఁడని తాత్పర్యము.

చిత్రలిఖితమైన బొమ్మతో సమానమైనవాఁడైయాబలిచక్రవర్తిపొందఁబడిన బ్రహ్మపదముగలవాఁడయి నిర్వాతస్థితదీపంబువలె నిశ్చలుఁడయియుండి శమించినసకలచేష్టలుగలిగినట్టియు, సర్వపరిపూర్ణమైనట్టియు, సంతోషములచే విడువఁబడినట్టియు నిర్మలమైనసత్త్వముచే బలిచక్రవర్తి చిరకాలము [illegible] సకలాత్మలనిభంబు స్వచ్ఛతచేతనువలె ప్రకాశించెను. విశ్వసృష్టిసమయమున [illegible] స్ఫటికశిలాకారమైనదేహమును మాత్రమున [illegible] యీ బలిచక్రవర్తియు చిరకాలము నిర్వికల్పసమాధియందుండి యీ దానవులు చూచుచుండఁగా బహిర్ముఖుఁడయ్యెను.

పిమ్మట విరోచనసుతుండైన యీబలిచక్రవర్తి ధ్యేయత్యాగంబనఁగా నహంకారమమకారాదిభావనాత్యాగదశయనఁదగినయదియైన మనంబుచే రాజ్యకార్యంబులం జేయుచు నాపదలను సంపదలను సమదృష్టిచే జూచుచుండెను. అట్లుండుటచే నతని ప్రజ్ఞ సుఖదుఃఖంబులయందు దయాపరమైయుండెను. [illegible] ప్రియములనూహించుట యోహాయని, అప్రియమునూహించుట అపోహాయని, యనఁబడును. అట్టియూహాపోహలయొక్క సహస్రంబును సకలపదార్థములయొక్క [illegible] జూచుచున్న స్ఫటికశిలవలె యీ బలిచక్రవర్తి విధ్యానములేనివాఁడయి [illegible] రాజ్యపరిపాలనముచేసెను.

కావున ఓ శ్రీరామచంద్రా! నీవును యీలోకంబునను, పరలోకంబునను, వివయసుఖంబులయందాసక్తిలేనివాఁడవు [illegible] యు, ధనార్జనాది లౌకికవ్యాపారములయందత్యాసక్తి [illegible], స్వకీయమైనచిత్తంబును [illegible] సాధనంబులచే నిరోధించి [illegible] నిర్వికల్పమైన పరమాత్మానుసంధానపరుండవగునట్లుగా వర్తింపుము. చిత్తంబు [illegible] మనంబును [illegible] సన్న్యాసికి [illegible]

యాయాప్రదేశంబులనుండి లేవనెత్తి తత్త్వానుసంధాన తత్పరంబగునట్లు నియోజింప వలయును. ఇట్లభ్యాసముసొందింపఁబడిన చిత్తంబును మత్తగజంబునువలె సర్వభావంబులచేతను బంధింపబడితేని నిరుపమశ్రేయస్సును బొందఁగలవు.

గద్య. ఇది శ్రీమదాన్యసాన్వయ సారసమిత్ర వేంకటనారాయణశాస్త్రిపుత్త్ర
తత్కృపా శ్రీమద్ధరగాదుకా. శ్రీ భాగతి సూర్యనారాయణ సోమయాజి
నామధేయ విరచితంబగు సంసారతరణి వివరణమను వాల్మీకీయ
వాసిష్ఠరామాయణ వచనకావ్యంబున నుపశమప్రకరణంబున
బల్యుపాఖ్యానంబను నిరువదియొక్క సర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచన కావ్యము.

౬ ప్రహ్లాదోపాఖ్యానము.

మున్ను బల్యుపాఖ్యానంబునఁ బుణ్యార్థకతచే విషయాసక్తియందుఁ గొందఱకు మోక్షశాంతి కలుగునని చెప్పఁబడియె. ఇప్పుడీశ్వరానుగ్రహమువలన నాత్మానాత్మవస్తు తత్త్వబోధకముగునని ప్రహ్లాదోపాఖ్యానంబున, జెప్పఁగలవాఁడై యచ్చెరువుగఁ బ్రహ్లాదు వృత్తాంతంబును జెప్పనుద్యోగించి శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! విజ్ఞానమును బొంది కృతకృత్యుఁడై దైత్యేశ్వరుండైన ప్రహ్లాదుండు నంతటఁ జేసినట్టి మతియొక్క క్రమమును జెప్పెదనాకర్ణింపుము. దేవబృందములకు శత్రుఁడైన హిరణ్యకశిపుఁడు నృసింహమూర్తిచే సంహరింపఁబడఁగా ప్రహ్లాదుఁడు దుఃఖాక్రాంతమానసుండై యిట్లు చింతించెను. తన తండ్రి మొదలయిన రాక్షసశ్రేష్ఠులందఱును కల్పాంతవాయువుచేఁ గులాచలంబులవలె విష్ణుమూర్తిచే సంహరింపఁబడిరి. అవైరముదీర్చుకొనుటకుఁ బరస్పరము ప్రయోగింపఁబడిన పర్వతంబులు గ్రిన్నట్టియు, భయంకరంబులైన యసురసంరంభంబులు గలవో అవియన్నియు మాపూర్వులతో సమముగా విష్ణుమూర్తిచేతను నభ్యసింపఁబడినవి.

కాలనన్నిమిక్కిలి భయంకరమైన యీరాక్షసేశ్వరుల యుద్ధంబులయందు భయంపడని యావిష్ణుమూర్తి యిప్పుడు నాదపకారమునకుమాత్ర మెట్లు భయంపడుచున్నాఁడు? అట్లుగావున నావిష్ణుమూర్తినాక్రమించుటనిమయమై భక్తిరూపమైన యీ యొక్కయుపాయము మాత్రమే స్పష్టమైనదిగాఁ దలంచెదను గాని యింతకంటె వేఱుప్రతిక్రియ లేదు. కావున నన్నిప్రకారంబులచేతను, సర్వసంరంభములచేతను, సర్వప్రకారమైనబుద్ధిచేతను, నా శ్రీమహావిష్ణువే నాకు శరణంబును, అమహావిష్ణువే నాకుగతియును, గానియంతకంటె వేఱునాకుగతిలేదు. కావుననిఁక యీ నిముసంబు మొదలుకొని యెల్లప్పుడున్న జన్మాదిరహితుఁడైన యీ నారాయణమూర్తినే భక్తిభావంబుచే పొందుచున్నాను. సర్వాంతర్యామియును నేనే నారాయణుఁడనయి యుండెదను.

సర్వార్థలాభమును సాధించెడి నమోనారాయణాయ యను మంత్రరాజము వాయువునా

శమను దాయనట్లు నా హృదయకోశంబు చెడకాయకుండను మఱిగాక. విష్ణువును బూజించే వాఁడా విష్ణుస్వరూపుఁడై యుండు. నాయనకంటె వేఱుగానుండి పూజించినచో వాఁడా విష్ణుపూజా ఫలంబు నొందఁడని చెప్పఁబడుచున్నది గావున నేనా విష్ణుస్వరూపుఁడనయ్యె యా విష్ణువును బూజించుచున్నాను. అని యిట్లు ప్రహ్లాదుఁడు నిశ్చయించి తనమనంబునఁ దనను నారాయణస్వరూపమైనట్లుగాఁ జింతించి యా విష్ణువే తాను గా భావించి యా విష్ణుపూజకొఱకు మరల నిట్లాలోచించెను.

పరాత్పరుండనఁగా పరుఁడైన బ్రహ్మాదులు పరుఁడనఁగా వానినంటే తక్కిన గాక యున్నాఁడో అతఁడు పరాత్పరుఁడనఁబడుచున్నాఁడు. సర్వోత్కృష్టుఁడని తాత్పర్యము. అట్టి పరుఁడయిన యీ విష్ణువు విష్ణువయ్యెనైన యీ నా శరీరంబునుండి ప్రాణవాయుస్వరూపుఁడయి ప్రాణవాయుసంచారమార్గంబున వెలికి వెడలి నాసాగ్రమందున్నాఁడో ప్రాణస్వరూపుఁడయి నాసాగ్రమందున్న యా యీ విష్ణువును పరివారసమేతుంబుగా మనస్సుచేఁ గల్పింపఁబడిన సకలసంభారములతో నుగూడిన పూజచేఁ బూజించెదనని ప్రహ్లాదుఁడు నిశ్చయించి సకలసంభారములు మనస్సుచేఁ గల్పించి సువర్ణనిర్మితమైన యర్ఘ్యపాద్యాచమనీయ పాత్రలచేతను, సుగంధపుష్ప ధూపదీపనైవేద్యంబులచేతను, నీమొదలయిన మనఃకల్పిత పదార్థంబులచే విష్ణుమూర్తిని బూజించెను.

పిమ్మట నా ప్రహ్లాదుఁడు ప్రతిదినంబున నీప్రకారంబుగా నే పరిపూర్ణమైన పూజచేఁ బరమేశ్వరుని బూజించుచు సనత్పురంబున దేవాలయంబులయందుఁ దనవైభవంబుకొలఁది కైనసంపాదింపఁబడిన సకలసంభారములచేతను భక్తిచే నామాధవుని యథావిధిగాఁ బ్రతిదినము బూజించుచుండెను. సకలాచారంబులకును రాజే కారణంబుగావున రాజెట్లు సంచరించుచుండు ప్రజలు నట్లుగానే సంచరించుచుందురన్న న్యాయంబున నాపట్టణంబుననున్న సకలదైత్యులు నదిమొదలుకొని విష్ణుపూజాపరాయణులై యుండిరి.

ఇట్లు దైత్యులందఱును సహజమైన విష్ణుద్వేషంబును విడిచిపెట్టి విష్ణుభక్తులై యున్నారన్న వార్తా స్వర్గలోకంబున కనర్గళంబుగా వేగఁగాఁ బిమ్మట నింద్రాదిదేవతలందఱును నత్యాశ్చర్యంబునొంది దేవతాగణంబులతోఁ గూడ స్వర్గమును వెడలి క్షీరసాగరంబున శేషశాయియైన విష్ణుసన్నిధికేగి సాష్టాంగదండప్రణామంబులు గావించి ఓహో భగవంత! యో జగదీశ! యో దేవదేవ! మీ విరోధులైన దానవులందఱును తదేకభక్తిచే మీస్వరూపులై ప్రకాశించుచున్నారు. ఇది మిక్కిలి యాశ్చర్యముగానున్నది. అదేమో మాయయనితోఁచుచున్నది. పర్వతముల భేదించునట్టి అత్యుగ్రమున్న శత్రులైన యా దానవులెక్కడ? చరమజన్మమునఁగాఁ బుట్టఁదగిన జన్మముగల మహాత్ములచేఁ బొందఁదగిన జనార్దనపాదపద్మభక్తి యెక్కడ? దుష్టులు సద్గుణవంతులైనారన్న మాట యేమిగలదో అదియకాలమందుఁ బుష్పించిన పువ్వులతీవలె సుఖంబుకొఱకు భయంబుకొఱకు నగుచున్నది.

దానవజాతి యత్యంతమై దురారంభములుగలదై హీనకర్మంబులుగలదయిన కాకమనఁగా

బు రాము కేయఁ జొత్తె తన్మూర్తియుండఁగా నిత్యశరీరాభావశాలికి బరమకష్టముచే లభ్యంబైన కైవల్య భక్తిమార్గంబున నీయూనతి యుండదని దేవతలత్యంత భక్తిపూర్వకంబుగా శ్రీకళ్యాణమూర్తిని గొలిచిరి. ఓ దేవతలారా! ప్రహ్లాదుని భక్తి శక్తి గల్గియున్నాఁడని మీరెంత మాత్రము విచారింపవలదు. ఎవఁడు సనసనత్కుమారాదుల మోక్ష మైయున్నాఁడన నీజన్మమే చరమజన్మమైనది. కావున యత్ని ప్రకృతినదిగ్గన్నది. మీరతని యెడల భయంపడవలదు. లోకంబున సుగుణవంతుఁడు సుకృతావంతుడయిన భక్తిసద్గ ముక్తులకుగూని యందున గానిరుడుగ ణవంతుండు సంసారంతుండయిన సిద్ధికొని కోరెయగుచున్నది.

ఓ విబుధోత్తములారా! యీప్రహ్లాదుని సంబంధమైనసుకృతసంపద యుష్మత్సమ్మతంబైనంతన మీకనిష్టమైనది కాదు. కావున మీరు సుఖంబుగా మీగృహంబులకుఁ జనుఁడని భగవంతుం డానతిచ్చి సాంత్వన్యకము నశింపుమువలె క్షీరసాగరతరంగంబులయందంతర్ధానమునొందఁగా నాదేవతాబృందంబు శ్రీహరికి బూజించి యాంబరంబునకేగెను. పిమ్మట దేవతలా ప్రహ్లాదుని సుచరితనిగానే జెంగి వైరములు పూని స్నేహము గల్గియుండిరి. ఆప్రహ్లాదుఁడు భక్తియుక్తుఁడయి మనోవాక్కాయకర్మంబులచే దేవదేవుఁడయిన యా వాసుదేవుని పూజనిరంతరము గావింపుచుండెను. పిమ్మట నిట్లుపూజింపుచున్న యా ప్రహ్లాదునకు కొంచెము కాలములో వివేకానందంబులు వైరాగ్యసంపదయు మొదలగు సద్గుణసమృద్ధి బొందెను.

ఇట్లుత దాయత్తమైన యతనిచిత్తము నేను బైనమర్త్యంబుపై మర్త్యంబు నిలుపనట్లుగా భోగరాగాదులయందేన్వమైన నేమాత్రమైనను సుఖముగా విశ్రమించదాయెను. ఇట్లు ప్రహ్లాదుని చిత్తము భోగంబులయందాసక్తినొందనందున, ముక్తిదేనియందును విశ్రాంతి నొందనందునను, ధ్యేయంబుఁ జూచునట్లుగా నూగుచుండెను.

ఇట్లున్న యా ప్రహ్లాదుని స్థితిని క్షీరసాగరంబ పెద్ద గృహంబున శయనించియున్న యా విష్ణుమూర్తియచ్యుతుండెరిఁగె సర్వగతుండగుటను. పరమశాంతంబునగు బుద్ధిచే దెలిసికొని భక్తానుగ్రహంబుగలవాఁడగుటవలన భక్తులయినపరివారజనులను సంతోషింపఁజేయుచు క్షీరవారధినుండి పాతాళమార్గంబున ప్రహ్లాదుని దేవపూజాగృహంబునకు నొందెను. అంతట ప్రహ్లాదుఁడును తన దేవపూజాగృహంబునకుం బత్యక్షమైన పుండరీకాక్షుని గాంచి ప్రార్థనైన పూజాదిద్విగుణంబుగా బూజించి యతిసంతుష్టాంతరంగుఁడగుచుఁ బరిపూర్ణార్థమైన వాక్యములచే నిట్లు స్తుతించెను.

ప్రహ్లాదునిస్తుతి.

ముల్లోకంబులనెడి గృహంబునకు మనోహరంబైన ధనరాశియైనట్టియు, సకలవిపద్బంధులను హరించునట్టియు, పరమప్రకాశము గల్గినట్టియు, దీనరక్షకుండును, సర్వేశ్వరుండును జన్మాదిహీనుండునగు శ్రీహరిని శరణముకోరుచున్నాను. పర్వతసమానమైన పల్లగలు నక్షత్రరాశితో

సమానమైనట్టియు, శరత్కాలమందు నిర్మలమైన యాకాశముతో సమానమైనట్టియు, తన్నాద [illegible]క్కలయొక్కయు, గాఢతమస్సుయొక్కయు, [illegible] నిస్సంగముగా జేసెడి [illegible] సకాటుకయొక్కయు, శాంతి[illegible]గట్టియు, శంఖచక్రములను ధరించిన శ్రీహరిని శరణము నొందుచున్నాను.

[illegible] మైన [illegible] రాద్యలంకారములచే మనోహరములయిన సకలావయవంబులుగల్గి, [illegible] శంఖము గల్గి, వేదంబులచే ధ్వనించుచున్న బ్రహ్మయు [illegible] నాభికమలము గల్గి [illegible] నారాయణ హృదయంబనెడి పద్మంబునకు సర స్సునకు స్థానమైన శ్రీహరిని శరణము నొందుచున్నాను.

[illegible] నక్షత్రంబులచే వ్యాప్తమైనట్టియు, [illegible] మందహాసంబుచే [illegible] [illegible]గల ముఖమనెడి గొప్ప చంద్రబింబముగల్గినట్టియు, వక్షస్థలమందున [illegible] [illegible] [illegible]గల్గినట్టియు, శ్రీహరియనెడి [illegible]మైన శరత్కాలాకాశంబును శరణము నొందుచున్నాను. త్రిభువనము లనెడు సరస్సునకు [illegible] [illegible]నట్టి [illegible] [illegible]స్వరూపుడయినట్టియు, జ్ఞానప్రతిబంధకమగుచున్న తిమిరసమానమైన [illegible] వనమును [illegible]ట్టినట్టియు, మిక్కిలి స్ఫుటముగా ప్రకాశించుచున్నట్టియు, చిదాత్మస్వరూపమై నట్టియు సకలజగంబుల దుఃఖంబులను హరించెడి శ్రీహరిని శరణము నొందుచున్నాను.

అప్పుడు వికసించిన పద్మము యొక్క పరాగము వలె పసుపురంగుగల్గినట్టియు, వక్షస్థలమం దున్నట్టి శ్రీమహాలక్ష్మియొక్క శరీరకాంతిచే నలంకరింపబడిన సకలావయవంబులు గల్గినట్టియు, [illegible]మయిన పీతాంబరంబులచే సుందరుడయిన శ్రీహరిని శరణము నొందుచున్నాను. నిరంతరము [illegible]చేసిన సృష్టి [illegible]కి [illegible]యునట్టియు, అనగా [illegible] [illegible]తాత్పర్యము. మిథ్యారూపమగు [illegible] వృద్ధినిబొందనివాడయినప్పటికిని అంతట పరిపూర్ణు డయినట్టియు, అనగా దేహధర్మముచే [illegible] స్వభావముచే వ్యాపకమయిన [illegible] [illegible]స్వరూపుడని తాత్పర్యము.

అనేకయుగములు [illegible] బహుప్రాయమున్నప్పటికి [illegible] యౌవనవంతమగు సుందరమయిన దేహముగల్గినట్టియు, వటపత్రశాయియైన శిశువును శరణము నొందుచున్నాను. దితిసుతులనెడి పక్షులకు [illegible] నాశనకరుడయినట్టియు, దేవతలనెడి పక్షులకు సూర్య బింబమయినట్టియు, బ్రహ్మయనెడి పక్షియనగా [illegible]ంబులుగలవాడని తాత్పర్యము అట్టి పక్షికి [illegible]యునట్టియు, [illegible] శ్రీహరిని శరణము నొందుచు న్నాను. అనియిట్లు బ్రహ్మ [illegible] [illegible] [illegible]

ఓ శ్రీరామచంద్రా! యీ ప్రకారముగా విస్తారమయిన గుణగణంబులుగల నా ప్రహ్లాదునిచే నభ్యర్థితుండగుచు నసురనాశకరమగు జయలక్ష్మికి స్థానమయిన భుజాంతరమ్ములు గన్పట్టియు, నీలోత్పలదళములవలె శ్యామలవర్ణమయిన శ్రీహరియాకృతికి సంతోషించి నీలమేఘము చెమిలినట్లుగ నా ప్రహ్లాదుని సంతోషింపఁజేయుచు నిట్లు పల్కెను. దైత్యకులంబునకు విలువలేని మహామణివై నట్టియు, సుగుణనిధివైన యో ప్రహ్లాదా! నమరుల జన్మములు ఖండింబులు లేకుండుటకై నీకోరికమత్యంతమైన వరంబును గోరుమని శ్రీవల్లభుండానతీయఁగా ప్రహ్లాదుండు వినయమున నిట్లనియె. సకలమయినయుద భేద్యవస్తువులనొసఁగు నట్టియు, సర్వాంతర్యామివైన యో సర్వేశ్వర! యేది యోగ్యమయినదని తమచిత్తంబునకుఁ దోఁచుచున్నదో యావరంబునొసంగుమని ప్రార్థింపఁగా భగవంతుం డిట్లనిరయె.

ఓ ప్రహ్లాద! సకలశాంతులు శాంతించుటకున్నను, పరమసుఖప్రాప్తికొఱకును, పరబ్రహ్మమందు విశ్రమించుటపర్యంతము నైనబ్రహ్మవిచారమా నీకుఁగలుగవలయునని భగవంతుండానతిచ్చి యంతర్హితుఁడాయెను. వర్షాకాలముల సంబంధమయిన గర్జారవ్వని గల్గినట్లుగా సముద్రమందుఁ దరంగంబులవలె శంఖధ్వానమువచ్చెను. పిమ్మట మణిరత్నములచే నలంకరింపఁబడి నట్టియు ఉద్యానవనాంగమయినట్టియు పూజాసంబంధమయిన పుష్పాంజలిసమర్పించి ఆ ప్రహ్లాదుండు పద్మాసనంబుగాఁ గూర్చుండి మిక్కిలి ప్రమోదంబుతో స్తోత్రపాఠంబులు పఠియించి మనంబున నిట్లు చింతించెను.

భవభంజనుండైన భగవంతునిచే తత్త్వవిచారపరుఁడవుగమ్మని నేను పనిపంపఁబడినాగాన నిప్పుడా ప్రకారముగా నాత్మవిచారమును జేసెదనని నిశ్చయించి యీభువనాడంబరంబునందు నేనేమిపల్కుచున్నానో, యేమనుచున్నానో, నడుచుచున్నానో, ప్రయత్నము జేయుచున్నానో, విహరించుచున్నానో, యీ రీతిగా స్వకీయమయిన యింద్రియవ్యాపారమందభిమానముగలచే నెవ్వండనో, విచారించెదను. తృణగుల్మవృక్షపర్వతాదులతోఁ గూడిన యీజగత్తు జడమగుటవల్లను, మైగానుండుటవల్లను, జగన్నేను గాను. ఏ విజయమో, యేదిక్కైనున్నదో, అట్టి యీజగత్తు నేనెట్లగుచున్నాను. నా నవంబుగా లేనిదయినను కల్పింపఁబడినట్టియు మూఁగినయినట్టియు, వాయువుచేఁ జలించుచున్నట్టియు స్వల్పకాలము చేతనే నశించుచున్నట్టియు, నచేతనంబైన యీ దేహము నేను గాను. జడమయినట్టియే కర్ణాశష్కులిగల వాతఁగా చక్కెలమువంటికర్ణమనుట చానివల్ల శబ్దమాత్రముకల్పింపఁబడినట్టియు, శూన్యమయిన యాకాశమువలనఁ బుట్టినట్టియు, శూన్యాకృతిగల్గినట్టియు, నచేతనమయిన శబ్దము నేను గాను. స్పర్శమాత్రకీలాసముల త్వగింద్రియముచే బాప్తమయినట్టియు, మత్తియొక ప్రకారముగాఁ బొందఁదగినట్టియు, నింద్రి

యప్రణాళిచే సృష్టిప్రసరించిన చిత్తముయొక్క ప్రసాదముచేఁ బ్రకాశింపఁ జేయఁబడిన స్వరూపము గల్గినట్టియు, అచేతనమైన స్పర్శయు నేను గాను. దృశ్యమైన ఘటాదులకంటె [illegible] విలక్షణమైన నేత్రమునందున్న లీనమైనట్టియునగు, ఁగా దృశ్యపదార్థములయొక్క [illegible] భావము. దృశ్యరహితమైన కేవల ద్రష్ట యయుండునట్టియు [illegible] గల్గినట్టియు, అచేతనమైన రూపమును నేను గాను. చంచలమైన [illegible] చేఁబడిన రూపము గల్గినట్టియు, తుచ్ఛమైనట్టియు స్వల్పమైన యాస్వాదము గల్గినట్టియు, [illegible] లయందున్న రసము నేను గాను. గంధము గల్గి [illegible]మైనట్టియు, [illegible] నట్టియు, నాసికచే గల్పింపఁ బడినట్టియు, అనిత్యమైన యాకారములుగల గంధమును నేను గాను.

అట్లయితే నెవ్వండవనిన చక్షురాది పంచేంద్రియ వ్రాతములు లేనట్టియు, మనోరహితమైనట్టియు, మమత్వము లేనట్టియు శాంతమైనట్టియు, కళనయనఁగా కల్పనాదోషము లేనట్టియు ననఁగా మాయారహితమైనదని భావము. నిర్మలమైయున్న శుద్ధచైతన్యమే గాని [illegible]. సకలజగంబుల యొక్క లోపల వెలుపల వ్యాపించియుండి యన్నిటిని ప్రకాశింపఁ జేయుచున్నట్టియు, నిరంశమై నిర్మలమైనట్టియు, దృశ్యసంబంధ రహితమైనట్టియు, అద్వితీయమైన [illegible] ఆత్మ చిత్స్వరూపుఁడనేగదా నేను. ఆకాశాది ఎల్లవిషయములను [illegible] ప్రకాశింపఁజేయుచున్నట్టియు నిర్వికల్పమైనట్టియు, నిఖిలాత్మకమైన పరమాత్మ నేనేనని యిప్పుడు జ్ఞాపకము వచ్చినది నిర్వికల్పజ్ఞాన స్వరూపుఁడనై యున్నట్టియు, సర్వవ్యాపకమైన యీపరమాత్మ యేనే నైతిని. ఇట్టి చిదానందస్వరూపుఁడనైన నేననే మహాదీపముచే ఘటపటాదులు మొదలుకొని సూర్యుని వఱకునైన యీసర్వము ప్రకాశింపఁ జేయఁబడుచున్నది.

విచిత్రమయిన యీసకలేంద్రియ వృత్తులన్నియు లోనఁ బ్రకాశించుచున్న నా [illegible] చేత నే కోష్ఠంబులోనున్న యగ్ని తేజంబుచే మిణుగురులవలె ప్రకాశింపఁ జేయఁబడు చున్నవి. చైతన్యాత్మకంబగు నాస్వరూపము బ్రహ్మలోకముకంటె పైనను, బ్రహ్మకల్పాంతమునను నశ్యం చున ఎన్నఁగా దేశకాలాది పరిచ్ఛేదము లేదని భావము అట్లగుటవలన నంతట పరిపూర్ణమగు యిదివఱకు ప్రసరించుచున్నదిగాని మఱలుటలేదు. హద్దులేని యాకారములుగల పరమాత్మ స్వరూపుఁడనైన నాకు వసతికరము నట్టివైన ఇది, అది, వాఁడు, నేను, అనెడి యీస్వల్పమైన పరిచ్ఛేదమనఁగా భేదము యేలాగు పుట్టగలదు? అనగా నిట్టి స్వల్పత నాకు లేదని భావము.

అనంతమయినట్టియు, ఆనందసాంద్రమయినట్టియు, ఉత్కృష్టమయిన యుపశమమునే నా స్వరూపమైనట్టియు. నిర్మలమయిన యీనా జ్ఞానమయదృష్టి సకలవస్తు దృష్టులలోను సర్వోత్కృష్టమైనయానందానుభవము గల్గియున్నది. సకల సాధనములకు సంపాద్యమైనట్టియు, సకల దృశ్యంబులచేతను స్పృశింపఁబడని జ్ఞానస్వరూపము గల్గినట్టియు, ప్రత్యగ్భిన్న స్వరూపమనఁగా నహంకారము మొదలుకొని దేహాంతములకు సాక్షిగానున్న నిర్వికల్పమయిన చిద చైతన్య స్వరూపుఁడనైన నాకు అట్టి నేను నమస్కరించుచున్నాను. అనఁగా పరమాత్మను

సర్వదేవతా స్వరూపుఁడని శ్రుతిచేఁ జెప్పఁబడుట వలనను, అట్టి పరమాత్మకంటె నితరవస్తువు లేనందునను, తనకుఁ దానే నమస్కరించుకొనుట యుక్తమేయని తాత్పర్యము.

స్వచ్ఛమయినట్టియు, అంతటను సత్యంబుగా నున్నట్టియు, నిర్వికారమయినట్టియు, కలాకలయనగా కల్పనారచనచే విడువంబడినట్టియు, పరమయిన చిత్తుచేతనే విచిత్రమయిన జగత్సృష్ట్యాదుల కనుకూలమయిన బ్రహ్మాది రూపములను మూర్తులు ధరింపఁబడుచున్నవి. భూతభవిష్యద్వర్తమానములను కాలత్రయంబును విడిచియున్నట్టియు, దృశ్యసంబంధమయిన హర్షవిషాదాదులు లేనట్టియు దృశ్యరహితమైన ధ్యేయంబును పేటించినచిత్తువలన పూర్ణత్వయే మిగిలియుండును. అట్టిసమతను బొందిన చిత్తు ఇట్టిదని మనస్సుచేఁ జింతించుటకును, వాక్కుచేఁ బల్కుటకును, ఇదియని చూపుటకును శక్యము గానందున శాశ్వతమయిన సత్తయనఁగా స్థితినిబొంద నదివలెను, నైరాత్మ్యశూన్యవాదమనఁగా నాస్తిలేదన్న శూన్యవాదముయొక్క సిద్ధాంతమును బొందినదివలెను, మిగిలియుండుచున్నది.

రాగద్వేషమూలమయిన గుణములచేతను, ఇతరంబులైన మనోదోషంబులచేత నావరింపఁబడియే చిత్తు మోహంబు నొందుచున్నదో యా చిత్తు పాశబద్ధమయిన పక్షివలె విడువడినై నెగయుట కసమర్థ మగుచున్నది. అనఁగా పరిచ్ఛిన్న భావంబు నొందకుండ చిదాకాశమునందు విహరింపఁ జాలదని తాత్పర్యము. ఇచ్ఛాద్వేషములవలనఁ గల్గిన సుఖదుఃఖాది ద్వంద్వముల సంబంధమయిన మోహంబుతోఁ గూడిన జంతువులు భూమిలోనున్న కీటకంబులతో సమత్వంబు నొందుచున్నవి.

లోకసమూహంబులను బ్రకాశింపఁ జేసెడి మణిస్వరూపుఁడవైన యో దేవ! నీవు చిరకాలంబు తపముచే శ్రుతిస్మృత్యాచార్య వాక్యంబులవలన బాగా విచారింపఁ బడితివి గావున కల్పింపఁబడిన యాకారంబులుగల సకల వికల్పంబులనుండి యుద్ధరింపఁ బడితివి. అందువలన నుత్కృష్టమయిన సత్యజ్ఞానానందాది లక్షణమయిన స్వరూపంబుచేఁ బ్రత్యక్షుడయితివి. అందువల్లనే సచ్చిదానంద స్వరూపుఁడ వైననీవే దేవుని యనుభోగంబుగా నైక్యమొందఁ బడితివి.

ఈవిధంబుగా నీసృష్టికల్పనకన్న పూర్వంబునందే రూపమునఁ బ్రకాశించుచుంటివో యిప్పుడే సృష్టికల్పన యున్నప్పటికి దీనినంటకుండ తత్కల్పనారహితమయిన యాస్వరూపంబు చేతనే ప్రకాశించుచున్న నీకొఱకు నమస్కారము. అనఁగా నెడతెగని జ్ఞానమే స్వరూపముగా గల పరమాత్మ స్వరూపుడవై వెల్గుచున్న నీకును నమస్కారమని తాత్పర్యము.

జీవపరమాత్మ లేకస్వరూపులే గాన ననంతమయిన నాస్వరూపుఁడవైన నీకొఱకు నమస్కారము. పరమశివ స్వరూపుఁడవగు నీస్వరూపమయిన నాకొఱకు నమస్కారము. దేవాధిదేవుఁడవును, పరదేవుఁడవును, పరమాత్మ స్వరూపుఁడవునగు నీకొఱకు నమస్కారము. పోయిన యవిద్యావరణముగలదై నందున మేఘమువల్ల విడువంబడిన పూర్ణచంద్ర బింబమువలెఁ బ్రకాశించుచున్నట్టియు, తనకన్న నితరమైన యాధారమందుగాక మహానందాత్మకంబయిన స్వరూపమునందే కారణాంతరంబునగాక స్వయముగానే యుండుటయనే క్రియారూపంబున గాకుండ స్వరూపభూతమయిన స్థితిగల్గినట్టియు, తనంతట తానే యావిర్భవించినట్టియు, అనాద్యధీనము

గాకుండ స్వవశమయినట్టియు, నాసంబంధమయిన స్వరూపమును గుర్తించి నేనే యనుస్మరించు చున్నాను.

ఆత్మయే వ్యాపారము చేసినదగుటవల్లను, దేహము తానన్న యభిమానము లేనిదగుట వల్లను, దేహము నిల్చియున్నప్పటికీ తాను నిలుచుండదు. గమనక్రియ దేహధర్మంబగుట వల్లను ఆత్మ దేహముకంటే వ్యతిరిక్తం బగుటవల్లను, దేహము నడుచుచున్నప్పటికి తాను నడువదు. ఆత్మ శాంతుండనంగా వికారరహితుండయిన చిత్తము లేనివాండై నప్పటికి సర్వేంద్రియములను ప్రవర్తింపం జేయుటవలన సకల వ్యవహారంబులను జేయుచున్నప్పటికి తాను వ్యవహరించుచున్నా నన్న యహంకారము లేనందున నీ వ్యవహార సంబంధమయిన పుణ్యపాపంబుల నొందడు.

వాయువు చిగురుటాకులను కదల్చునట్లు నాత్మయు మనోబుద్ధ్యాదులను జలింపం జేయుచున్నాడు. సారథి గుఱ్ఱంబులను నడిపించునట్లు స్వకీయమయిన మనోబుద్ధ్యాదులను బాహ్యేంద్రియ గణంబులను నడిపించుచున్నాడు. ప్రత్యక్షప్రకారముగా నీయాత్మయే యెల్లప్పుడు హృదయమునందు నివసించియు, స్తుతి సేయందగినదియు, ధ్యానింపందగినదియు, నీయాత్మవలననే జరామరణ సంమోహమయంబైన సంసారంబునుండి నిర్గమించి స్వరూపము పొందంబడుచున్నది. ఈ యాత్మయే సర్వప్రాణుల సంఘము యొక్క శరీరంబనెడి పద్మకోటరమునందు సుప్రకాశముగ ప్రకాశించుచున్నది. అపూర్వమయిన పుష్పము వలె సుఖంబుగాం దొరకందగినది కావున నీవిచారముచేత నిశ్చయముగ సులభమగుచున్నది.

భోగంబుల నొందుట విషయంబయి, విడుచుట విషయంబయి నాకొంచెమాత్రము కోరిక లేదు. కావున నేది వచ్చుచున్నదో అది వచ్చుచుండుగాక, ఏది పోవుచున్నదో అది పోవుగాక. ఇదివరకును చేసిన యజ్ఞానమనెడి శత్రువుచే వివేకమనెడి సర్వస్వము నపహరింపంబడి యెవ్వరికిని దెలియకుండ బాధింపంబడితిని. ఇప్పుడు శాస్త్రసంస్కారయుక్తమైన మనోవృత్తిచే సంసారవాసనాయుక్తమై తప్తమయిన మనస్సు ఛేదింపంబడి యహంకార రాహిత్యమును బొందినదగుచుండగా, నద్వైత పరబ్రహ్మ విషయమయిన భావనచే సంసార విషయమయిన భావన గలితమగుచుండంగ నేను స్వస్థచిత్తుండనై యుండుచున్నాను. ఏకమయినట్టియు, అచలమయినట్టియు, శుద్ధమయిన పరమాత్మయందు దుష్టసంసార వాసనలేనట్లుగాను, అహంకారము లేనట్లుగాను, మనస్సంబంధమయిన సంకల్పవికల్పంబులు లేనట్లుగాను, ఏవిధమయిన కోరికలు లేనట్లుగాను, నాస్వరూపముండఁగలదు. దురహంకారమనెడి పక్షి తృష్ణయనెడి త్రాడును త్రెంచివేసి యీనా శరీరమనెడి పంజరంబునుండి యెగిరిపోయినది. ఎటుపోయినదో నే నెఱుంగనయితిని.

ఓ దేవ! ద్వైతానుకూలత్వంబున మనకు భేదంబు లేక పోయినది గావున నేనే నీవు నీవే నేను నయితిమి. నీవు నాస్వరూపమగుటయు నేను నీస్వరూపమగుటయు ద్వైతానుకూలత్వంబు వలననే పొందితిమి. సకలవస్తుసంబంధము నీయందుండక నున్నప్పటికి దుఃఖలాభాద్యుపాధులు గలకాంత

శాంతదగ్ధమగుచున్నది. దెలియఁబడినట్లుగా మనకుఁ దెలియఁబడదు అనియిట్లుపల్కి ప్రహ్లాదుం డాతనిస్తుతిచేయ నారంభించెను.

జయజయభయానకరఘోరవాద్యాకార. జయజయశాంతిపరాయణ. జయజయ సర్వాగమాతీత అనఁగా సామగానాదులచేతను వేదంబులచేత నెట్టివాఁడవని తెలియ శక్యుండవు గావని తాత్పర్యము. జయసర్వస్వామిస్వరూప యనఁగా సర్వాత్మకుఁడవు సర్వోపనిషత్తులయొక్క సమన్వయంబువలనఁ బొందఁదగినవాఁడవు సమస్తవల్ల సర్వోపనిషత్తులు ప్రతిపాదింపఁగల వాఁడవని తాత్పర్యము.

జయజాగ్రత, జయజాగ్రత, జయసుషుప్త, జయసుషుప్త, జయభావ, జయాభావ జయజయాజయా జేయ అనియిట్లు ప్రైసీలు జయించె. ప్రహ్లాదుఁడు స్తుతియించుచు బహిర్దృష్టి లేనందున నిర్వికల్పసమాధిఁబొంది బ్రహ్మంబునందే కాగ్రవృత్తిగలవాఁడై మనసులో లిఖింపఁబడిన బొమ్మవలె నిర్వికల్పసమాధియందుండి యిటుల సంవత్సరంబు లుండఁగా నంతలో నా రసాతల మంతయుఁ జరాజకంబయి మిక్కిలి హింసాకరంబయిన మాత్స్యన్యాయముచొప్పున బలవంతులచే బలహీనులు హింసింపఁబడుచుండుటవలన ఖిలము నయ్యెను.

అంతట నఖిల జగజ్జాలంబులను వర్ణాశ్రమ ధర్మంబులను బరిపాలించుటకయి దేహంబును ధరించియున్న శ్రీ నారాయణుఁడు శేషశయ్యపై శయనించియున్న యాశ్రీమన్నారాయణుఁడైన హరి చేసిన ప్రహ్లాదుని విరహము నెట్టిదో విచారించి యుపాయమును జగత్స్థితిని దిలకించిన నిట్టు లాలోచించెను,

ఈ ప్రహ్లాదుఁడు స్వాత్మపదంబున విశ్రాంతిఁ బొందియున్నందునఁ బాతాళభువనంబు రాజరహితమై యుండుటచే రాక్షసులందఱు పరస్పర హతులయి క్షీణించుచుండిరిగావున నీసృష్టి తరుచుగా దైత్యరహితమయి యున్నది. కావున నట్లు దైత్యులు లేనిచో బృందారకబృందంబు జయింపఁదగిన వైరులులేనందున జయించుటకు లేనందున శాంతింపఁజాలదు.

పిమ్మట సుఖదుఃఖాది ద్వంద్వరహితంబయి మోక్షపదంబు నొందగలరు. అట్లు దేవతలు శాంతిఁ బొందిరని స్వర్గఫలంబు నాశనమగునని యాగయజ్ఞాదులు దేవత్వముకై నాశించు ఫలము లేనందున శాంతించుచున్నవి. నిస్సంశయము. అట్లు తపోయజ్ఞాదులు శాంతించుటవలన భూలోకము నశించుచున్నది. కావున స్వర్గాదిరూపమయిన సంసారమే లేకపోవుచున్నది. పిమ్మట పాలింపఁదగినది లేనందున నేనును స్వస్వరూపమయిన బ్రహ్మమునందే విశ్రమించవలసియున్నది.

అట్లయినట్టయితే యీకాలమునఁ బ్రళయమగుచున్నది కావున నందువలన నేంత మాత్రము శ్రేయస్సుగల్గదు. కావున దైత్యులందఱును బ్రతుకుటయే మంచిదిగాఁ దలంచెదను. కాని యుద్యోగంబువలన దేవతలకుజయించు నిశ్చయమున్నందునఁ బాక్షాదిప్రవృత్తియు నందుచే సంసారస్థితియు క్రమంబుగాఁ గల్గును.

ఆ ప్రహ్లాదుని శరీరంబుచేతనే బ్రహ్మకల్పపర్యంతము నుండవలసియున్నది. నా వాక్యము అనృతము గాదుగదా? ఈ నియతి పరమేశ్వర సంబంధమయినది. అని యిట్లాలోచించి, సర్వాత్మకుం డయిన యా నారాయణమూర్తి క్షీరసాగరంబునుండి బయలుదేరి రుద్రవస్వగణంబువలె నున్న ప్రహ్లాదుని పురమునకు వచ్చి యతని యెదుట గరుత్మంతుని మూపున గూర్చున్నట్టియు, మహాలక్ష్మిచే వింజామర విసరం బడుచున్నట్టియు, దేవర్షిబృందవందిత పాదారవిందుడయినట్టియు, శంఖ చక్రగదాదిధరుండయిన యా శ్రీధరుండు ప్రహ్లాదునితో మహాత్మా! ఇంక దెలివొందుమని పలికి దిక్కులు ప్రతిధ్వని చేయునట్లుగా శంఖము పూరింపంగా నా మహానుభావుని ప్రాణవాయువు వలన బుట్టిన యా ధ్వనిచే ప్రహ్లాదుండు మోక్షపదంబునుండి వెడలి మెల్లమెల్లగా తెలివినొందిన మనస్సు గలవాండాయెను.

పిమ్మట బ్రహ్మరంధ్రంబునందున్న యతని ప్రాణశక్తి బయలుదేరి మెల్లమెల్లగా నాడులవలనం గ్రమముగా సకలశరీరము నందంతటను వ్యాపించెను. ప్రాణంబులట్లు నవరంధ్రంబులందును వ్యాపించిన పిమ్మట నతని చిత్తు అంతఃకరణమందు ప్రతిబింబించి బహిర్ముఖమయి దర్పణాదులందు ప్రతిబింబించిన ముఖము రూపాంతరమును బొందినట్లు రెండవదయిన మనోరూపంబు నొందెను. ఇట్లు మనస్సు కొంచముగా సంస్ఫురించగానే ప్రాతఃకాలమందు నల్లగలువలు ప్రకాశించినట్లుగా నతని నేత్రంబులు వికసించెను.

ఇట్లు ప్రాణాపాన వాయువులచే ప్రబోధితంబయిన నాడీనివహంబులయందయిన చేతనంబుగల యా ప్రహ్లాదునికి వాయువుచే గంపింపంబడిన పద్మంబులకువలె జలనంబులు ప్రాప్తించెను. పిమ్మట నిముసమాత్రంబున మనస్సు పీవరత్వంబనంగా స్థూలత్వంబు నొందెను. అందువలన నతండు వికసించిన నేత్రంబును మనంబును ప్రాణంబులును శరీరంబును గలవాండయి ప్రకాశించెను. అటువికసిత మయూరనేత్ర స్మృతులుగల యా ప్రహ్లాదునితో త్రిలోకాధిపతియైన యా శ్రీపతి యో సాధువర్యా నీసంబంధమయిన లక్ష్మిని ఆకృతిని జ్ఞాపకము చేసికొమ్ము. ఈ సమయంబున దేహవిరామము చేయం దలచెదవేల? ఇది హేయమనంగా విడువందగినదియు నిది యుపాదేయంబనంగా గ్రహింపదగినదియు ననెడు నిశ్చితవిషయసంకల్పంబులు లేని నీకు శరీరసంబంధమయిన యిష్టానిష్టంబులచే నేమిహానిగల్గుచున్నది? కాబున జీవన్ముక్తి పదంబు నొందుమా? సమాధినుండి లెమ్ము? జీవన్ముక్తుడ వయినట్టియు రాజ్యపరిపాలనము చేయుచున్న నీచేత నేభయము లేకుండ కల్పాంతపర్యంతము నీ శరీరము ప్రవర్తింప చేయందగినది. ద్వాదశాదిత్యులు దయించలేదు, పర్వతంబులు భిన్నంబులుగాలేదు, జగంబులు దహింపబడలేదు, అనంగా నిట్టి ప్రళయసమయంబు గాదుగదా? వ్యర్థముగా నీవీ శరీరంబు నెందుకు విడిచెదవు.

నేను కృశించితిని దుఃఖించుచుంటిని మూఢుండను అజ్ఞానిని దారిద్ర్యాది దుఃఖవాసనలచే లోపింపఁజేయంబడిన దైన్యముగలవానికే మరణము శోభించుచున్నది. అట్టి కరణాదులయందా శాపాశంబులచే గట్టంబడినవాడగుచుం జలించుచున్న మనోవృత్తులచే నిచ్చటినుండియచ్చటికి నచ్చటినుండి యిచ్చటికి చెయ్యాడింపబడుచున్నాడో వానికట్టియయిన సుఖంబు లేనందున వానికి మర

ణమే యుక్తమగుచున్నది గాని జీవన్ముక్తునికి జీవించుటయే మంచిది. ఎవని యంతఃకరణవృత్తి దేహేంద్రియాదులయందు నేనని నాదియని యిట్టి యహంకారాభిమానము లేకయున్నదో ఎవనిబుద్ధి హర్షవిషాదములచే స్పృశింపఁబడకయున్నదో ఎవఁడు సకలభూతంబులయందును సమదృష్టిగలిగియున్నాఁడో వానిజీవితమే శోభించుచున్నది. ఎవఁడు రాగద్వేషాదులు లేనందున సంతసమున్నందే శోభయు లేనుండ చల్లగానున్న బుద్ధిచే సాక్షిలాగుననే యీజగంబును జూచుచున్నాఁడో వానిజీవితమే శోభించుచున్నది.

ఎవనిచే స్ఫుటముగా నాత్మతత్త్వము దెలిసికొని సకలసంకల్పములు పరిత్యజించి త్రిగుణములయమొందుటకు స్థానమయి స్వాత్మయందు తనచిత్తము డింపఁబడుచున్నదో అనఁగా నాత్మాధీనమై చేయఁబడుచున్నదో వానిజీవితమే శోభించుచున్నది. ఇది గ్రహింపఁ దగినదనియు, నేను గ్రహించునట్టి వాఁడననే భేదప్రతీతిని వదలించిన దగుచుండఁగా చిత్తము యొక్క శాంతియను నేనిర్వికారత యుదయించుచున్నదో అట్టిశాంతి స్థిరమయిన స్థితిని బొందినదగుచు మోక్షమని చెప్పఁబడుచున్నది గాన నో దానవాధీశా ! లెమ్ము? సింహాసనంబున గూరుచుండుమా? ఇప్పలోనే నేను స్వయముగా నీకుపట్టాభిషేకమును జేయుచున్నానుగాన మహాత్ముఁడవయిన యీ నాపాంచజన్యధ్వనినివిని యేసిద్ధసాధ్యామరకిన్నర గంధర్వాదులు వేడుకచేఁజూడవచ్చిరో వారందఱును నీకుమంగళమొసంగుదురు గాకయని యాభగవంతుఁడానతిచ్చి క్షీరసాగరగంగాది సకలతీర్థంబుల నచ్చటికిరావించి తజ్జలంబులచే దైత్యరాజ్యంబునందా ప్రహ్లాదుని స్వయముగా పట్టాభిషేకముగావించి సురాసురులుభయులును స్తుతిచేయుచుండఁగా నభిషిక్తుఁడయిన ప్రహ్లాదునితో మధుసూదనుండిట్లనియె.

ఓయనఘా ! మేరుభూమి సూర్యచంద్రాదులెంతవఱకు నుండునో యంతవఱకు నఖండమైన సుగుణసంపదగలవాఁడవయి రాజ్యము నేలుచుండుమని పుండరీకాక్షుఁడానతిచ్చి సురాసురసంఘంబులతోఁగూడ రెండవసంసారమువలె నంతర్ధానముం దెను. అనియిట్లు వసిష్ఠమహామునిపల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె. ఓమహాత్మా ! పరబ్రహ్మమందు తాదాత్మ్యమునఁగా నైక్యమునుబొందిన మహాత్ముఁడైన యాప్రహ్లాదునిమనస్సు పాంచజన్యధ్వనిచే నెట్లు బహిర్ముఖమయినదో యానతియుమనిపల్కఁగా శ్రీవసిష్ఠుఁడిట్లనియె.

ఓశ్రీరామచంద్రా ! వేఁచినగింజలతో సమానమయినట్టియు సందువల్లనే మరల జన్మాంతరంబనే యంకురముతో శూన్యమయినట్టియు, శుద్ధమయినవాసన జీవన్ముక్తుని హృదయమందుండుచున్నది. లేశమయినను పాపములేనందునఁ బవిత్రమయినట్టియు, కైవల్యపదవిని వ్యసనమి యగుటవలననిక్కలి గొప్పదయినట్టియు, రజస్తమోగుణంబులతోఁ గూడనట్టియు కేవలసత్త్వగుణంబు శ్రేయమున వర్తించుచున్నట్టియు, ఆత్మధ్యానమయమయిన యేశుద్ధవాసనగలదో యది జీవన్ముక్తులయందు సుషుప్తియందున్న వాసనవలెనే నిత్యము లీనమయియున్నది, అట్టితటస్థమయి నట్టుటంటియు నేవాకారణముచే మెల మెల్లగా బహిర్ముఖత్వమునొందిన యావాసనచే నెన్ని వేలసంవత్సరములకయినను దేహమున్నచో మేలుకొనుచున్నారు. బహిర్ముఖులగుచున్నారని తాత్పర్యము.

గద్య. ఇది శ్రీమదూర్వాసాన్వయసారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్రీతల్ప
దృఢశ్రీమందరరామశాస్త్రిభ్రాత్ర సూర్యనారాయణసోమయాజి నామ
ధేయవిరచితంబగు సంసారతరణివితరణమును వాల్మీకీయవాసిష్ఠరామా
యణవచనకావ్యమునందు పశమప్రకరణంబునఁ బ్రహ్లాదోపా
ఖ్యానంబను నిరువదిరెండవ సర్గము
సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

వచన కావ్యము,

గాధ్యుపాఖ్యానము.

పూర్వమునందు ఈశ్వరానుగ్రహమువలననే యాత్మతత్త్వబోధచే సంసారోపశాంతి చెప్పఁబడియె. ఇప్పుడు చిత్తజయంబు వినా జగత్కారణంబయిన మాయ యుపశమించదని చెప్పుటకయి మాయావైచిత్ర్యము ప్రతిపాదించుటకు లవణవృత్తాంతమువలె గాధివృత్తాంతమును జెప్ప నుపక్రమించి శ్రీవసిష్ఠుండిట్లనియె.

ఓ శ్రీరామచంద్రా! అంతములేని యీసంసృతియనే మాయ చిత్తజయము చేతనే క్షీణించుచున్నది గాని మఱియొకవిధముగా క్షీణించదు. ఈయుగ్రరూపమయిన మాయావిస్తారముయొక్క వైచిత్ర్యమును దెలియుటకొఱకు నితిహాసమొకదానిని జెప్పుచున్నాను సావధానచిత్తుడవై యాకర్ణింపుము. ఈభూమండలంబునందొక కోసలనామకదేశంబు గలదు. అందు గుణవంతుండైన గాధి యనుపేరుగల యొకానొక బ్రాహ్మణుండుండెను. అతండు తనకభిమతంబైన యొకానొక కార్యంబును నుద్దేశించి తపస్సును జేయుటకై బంధుబృందంబునుండి బయలుదేరి వనంబునకేగి యచ్చట వికసించిన కమలంబులుగల యొకసరస్సునుబొంది యందు కంఠప్రమాణ జలమునందు కంఠముపర్యంతము మునిఁగియుండి తపస్సు చేయుచుండగా నెనిమిదిమాసములైనవి. పిమ్మట వానితపస్సుచే సంతసించి శ్రీహరి యాబ్రాహ్మణునివద్ద కరుగుదెంచి యిట్లనియె. ఓవిప్రోత్తమ! యీజలమధ్యంబునుండి లెమ్ము?

* గాధిముని విష్ణుమాయను జూడఁగోరుట. *

నీకభిమతంబైనవరమును గోరుకొనుము నీనియమమనెడి వృక్షంబు నీకభిమతంబైన ఫలంబుతోఁ గూడినదై కైకొమ్మని భగవంతుండానతియ్యఁగా నాగాధియనెడి బ్రాహ్మణుఁడిట్లనియె.

సంఖ్యాత్మని సకలజగంబులయందునయిన భూతంబుల హృత్పద్మంబులందుఁ దుమ్మెదరైనటువంటియు జగత్త్రయంబనెడి పద్మినికి సరస్సయిన విష్ణునకు నమస్కారము అనఁగా సర్వాంతర్యామియు, సర్వానికిస్థానమైనవానికి నమస్కారమని తాత్పర్యము.

ఓ భగవంతా! పరమాత్మసంబంధమైనట్టియు, ఆశ్చర్యకారణమైనట్టియు, నీచేతఁబ్రయుక్తముఁ బడినట్టియు, సంసారమనుపేరుగల యీమాయను జూడఁగోరుచున్నానని యాగాధిపల్కఁగా నాభగవంతుఁడాలించి యీమాయనునీవు చూడఁగలవు. పిమ్మట దానిని విడువనిచ్ఛయించితివేని విడువఁగలవనిపల్కి గంధర్వనగరంబువలె శ్రీహరి యంతర్ధానముఁ జెందఁగాఁ పిమ్మట బ్రాహ్మణోత్తముండు జలమధ్యంబునుండి పైకివచ్చి విష్ణుదర్శనంబువలన మిక్కిలి సంతసించినవాఁడై యావనంబున బ్రాహ్మణోచిత కర్మంబులు చేయుచుఁ గొన్ని దినంబులు గడిచినపిమ్మట నొకానొకప్పుడు పద్మషండంబులచేఁ బ్రకాశించుచున్న మానససరస్సనెడియొక సరోవరంబున మహర్షివలె స్నానము చేయనారంభించి యున్న భగవంతుఁడానతిచ్చిన వాక్యంబును స్మరించుచు స్నానార్థమై జలమునందు మునిఁగి స్నానసమయంబున జపింపఁదగినమంత్రజపాదులు మఱచి యీవిధంబుగా నాయద్భుతమును జూచెను. అదఁగానట్లు భ్రాంతినొందెనని భావము.

తానాతురుఁడై తనగృహంబున మృతిఁబొందిన తనతనువునుజూచెను. ఖిన్నులయిన బంధువులందఱు చుట్టుచేరుకొని దుఃఖించుచుండఁగా భార్యపాదంబులయందుఁబడియేడ్చుచుండఁగాఁ దల్లి ప్రేమంబుచే గద్గదంబుపట్టి రోదనముసేయుచుండఁగా బంధువులందఱు రోదనపూర్వకంబైన ప్రలాపంబులతోను, చెప్పులతోను, శ్మశానభూమికి దీసికొనిపోయి మండుచున్నయగ్నిలోఁ బడవేసి భస్మము జేసినట్లుగాను తానుజలములందు మునిగియుండియు, నిర్మలమైన యాత్మయందు నాధిపీడి బుద్ధిగలవాఁడై యాగాధి యీవృత్తాంతమునుఁ జూచెను.

పిమ్మట జనార్దనమండల గ్రామసమీపంబుననున్న చండాలస్త్రీ గర్భంబునఁ బ్రవేశించి కొంతకాలమచ్చటనుండి జన్మించి నల్లనిదేహముగల్గి చండాలులకండ్లకు మనోహరంబుగా నచ్చటవృద్ధిఁబొంది క్రమంబుగాఁ బదియారేండ్ల వయస్సుగల్గి నీలమేఘమువలె బలిసిన నల్లనిశరీరము గలవాఁడై యాచండాలుల గృహమందున్నట్లుగా తన్నుఁదాఁజూచెను. పక్షిజంబులనెడి పుష్పగుచ్ఛంబులచే నొప్పుచున్నట్టియు, లేఁతచిగుళ్ళవంటి హస్తంబులుగల్గినట్టియు, తమాలలతవలెనున్న యొకచండాలస్త్రీని పెండ్లియాడి దానితోఁగూడ వనకుంజంబులయందు విహరించుచుఁ బర్వతగుహలయందు నిద్రించుచు పద్మషండంబులుగల స్థలంబులయందు శయనించుచు నిట్లుపర్వతప్రాంతములయందుఁ దిరుగుచుఁ దనవంశాంకురములయిన పుత్త్రులంగని భార్యతోఁ గూడ శిక్షించిన యౌవనముగల్గి దూరముగానొక పర్ణశాల నిర్మించియందు మునీశ్వరుఁడునలెనుండి ముదిమిచే వ్యాప్తమయిన శరీరంబుగలవాఁడై పుత్త్రులతోఁగూడనుండెను.

పిమ్మట నాగాధిస్వకుటుంబమంతయు మృత్యువుచే కబళింపఁబడఁగాఁ జూచి దుఃఖాక్రాంతమానసుండై విలపించుచు వివశుండై స్వదేశంబు విడిచి చింతాక్రాంతుఁడై బహుదేశంబులు తిరిగి కీరదేశంబునకేగి యచ్చట శ్రీమతంబనెడి పట్టణంబున స్వర్గసమానమైన మార్గంబున నాపురజనులతోఁగూడ సంచరించుచుండెను. అంతట నాపట్టణపురాజు మృతినొందినందునఁ దగిన రాజును వెదకుచున్నట్టియు, మణిపికారమైన హారములుగల్గినట్టియు, సంచరించుచున్న పేరుగిరి

వచ్చుచున్న పట్టపేనుగు వచ్చుచుండఁగా వింతగా దానిని జూచుచున్న చండాలరూపముగల యాగా థిని యాపట్టపేనుగ మేరుగిరిసూర్యునివలెఁ దుండముచే తనపైఁ బ్రమీదఁ గూరుచుండఁ బెట్టుకొనెను. ఆగా, గజాగ్రహసంధ్రయినసమయఁబున.

—❊—

❊ మునిచండాలత్వంబునొందిన మహారాజునట ❊

జయమంగళములు మ్రోగుచుండఁగా నీమహారాజు జయించుచున్నాఁడనే జయశబ్దంబులు సూర్యునిప్రకాశయించుచుండఁగాఁ బక్షులు మధ్వగులవలె నాకాశంబున వంశ్రటమ్యాపించెను. పిమ్మట నారాజువలంకరించుటకుఁ దగిన స్త్రీలుమొదలైన జనులందఱు సేవించుచుండఁగా చండాలరూపుడైన యాగాధి యాశ్రయోకంబునన్న శ్రీమంతంబనెడి పట్టణంబునకు రాజయి యాదేశపుమండలికులకోటులచేఁ బూజింపఁబడిన పాదపద్మంబులుగలవాఁడై సుప్రసిద్ధమయిన మహారాజులతో సమానమైనతేజస్సుగలవాఁడై కొద్దిదినములలోనే యిహాయ్యపూర్తిముచేసిదమయిన దేశ మర్యాదగన్గినట్టియు, మంత్రులచే వహింపఁబడిన సకలరాజ్యభారముగలవాఁడై సకలదిక్కులయందును స్థాపింపఁబడిన స్తంభములగలవాఁడై కవటుఁడనెడి నామముగలవాఁడై సామంతరాజులచే నమస్కరింపఁబడినవాఁడై శ్వేతచ్ఛత్రమును వాల్వ చామరంబులచే విసరఁబడుచున్నవాఁడై యాదేశంబునందెనిమిది సంవత్సరములు రాజ్యపరిపాలనము చేసెను.

ఒకప్పుడు దైవవశంబున కిరీటకేయూరహారాది సకలాలంకారంబులు విడిచి పూర్వప్రచండాలవేషముతోఁ గోటలోనుండి బయలువెడలి వచ్చి యప్పటనీలమేఘమువలె నల్లనైనట్టివల్లకి యకఁగా చిన్నరులుమీటుచు పాటలుపాడుచు మడుంగియున్న చండాలసమూహమును జూచెను. అందులోనుండి ముసలివాఁడును ఎఱ్ఱటినేత్రంబులుగలవాఁడును నగునొకచండాలుఁడా రాజుపాలికేతెంచి యోహో కట్టంగాయని పల్కుచు నతని గౌగిలించుకొని యోరీ! కటంజక! చిరబంధువైన నీవు దైవయోగంబున నిప్పుడు చూడఁబడితివి. ఇన్నిదినములవఱకు నెచ్చటనుంటివిరా ఫలంబులయందింతవఱకెందుకు దిరిగితివిరా యనియుచ్చైఃస్వరముగా చండాలుఁడు పల్కుచుండఁగా నామహారాజు మాటలువిని చింతాక్రాంతుఁడయి వానిలనాదరించక తత్కాలోచితమైన పనులువక్రిగా గాంచిన యాచండాలునను బయిటికంపివేసి తానుఖిన్నుఁడయి మరలకోటలోకి వచ్చునంతలో గవాక్షములలోనుండి రాజభార్యలు మంత్రులు మొదలైనవారందఱును జూచియారాజు చండాలుఁడని యొకరొకరి బిన్నమనస్కులైయుండఁగా నారాజు శీఘ్రముగా కోటలోపలికిపోయి ఖిన్నమయినమనస్సు నగ్గి చాచినముఖవికారితగ్గియున్న యంతఃపురజనంబును జూచుచుండఁగా నాజనము మంత్రులును పురజనము చూచుచున్న యారాజును శవంబునువలె జూడసాగిరి.

పిమ్మట నారాజు దగ్గరకుపోయి జనమధ్యస్థుఁడైనప్పటికి నెవరిచేతనాదరింపఁబడకుండా ధనాదులచే విడువఁబడినట్టి మానిజాక్షుఁడయిన పరదేశివలెనొంటిగానుండెను. పిమ్మట నాజనులందఱు మనము చిరకాలమునుండి యీచండాలునితో యుంటిమిగాకేన ప్రాయశ్చిత్తముచే శుద్ధులము

గాము కాష్ఠనవగ్నిలోనిప్పుడు ప్రవేశింపవలయునని నిశ్చయించి మంత్రులు నంతఃపురజనము పౌరజను లును జ్వాలను ప్రజ్వలింపఁజేసి బంధువులతోఁ గూడ నందుఁ బ్రవేశించిరి, పిమ్మట సజ్జనసాంగత్యముచే బవిత్రమయిన ధీరబుద్ధిగలయా గవలుఁడనే మహారాజు వ్యాకులచిత్తుఁడగుచు నిట్లు చింతించెను. తననిమి త్తమయి యీదేశంబందిట్టియుపద్రవము సంభవించెను కావునఁ దానుమాత్రము జీవించుటచే నేమికార్యము ఇఁకఁ జీవించుటకంటె మరణమే మహోత్సవంబని తలఁచి తనశరీరము నగ్నియందాహుతి జేసెను. అట్లగ్ని యందుఁ బడుటవల్లనయిన క్షోభచే సరస్సులో మునిఁగియున్న యాగాధమహోమ నియమావ్యామోహము వల్ల తెలివొందెను రెండుముహూర్తముల కాలములో యావత్తు నివర్తించఁగా నే నెవ్వండను ఏమిచేయు చున్నాను ఏమిచేసితినని యీసర్వము నాలోచించి యుదకంబులోనుండి బయిటవచ్చి ప్రతిజీవుల మనస్సు నిత్యము నిట్టి ప్రతిబింబసృష్టులయందు భ్రమించినవ్యాఘ్రంబులు వనంబులయందు వలెఁదిరు గుచున్నదని నిశ్చయించి యాగాధిముని తనచిత్తమోహంబులఁ బోగొట్టుకొని స్వాశ్రమమున నుండు దఁగా కొన్నిదినములు జరిగినపిమ్మట నొకానొకయతిథిరాఁగా నాగాధిఫలపుష్పరసాదు లచే సత్కరించి తృప్తింబొందించి యుభయులు సంధ్యాజపాదులుగావించి శయ్యలపయి శయనించి పవి త్రంబులైన పురాణగాథలు చెప్పుకొనుచుఁ బ్రసంగవశంబున నాగాధియా బ్రాహ్మణునడిగెను.

ఓబ్రాహ్మణోత్తమా! నీవు మిక్కిలి శ్రాంతుడవై కృశించితివేమియని పలుకఁగా నాబ్రాహ్మ ణుండిట్లనియె. ఓమునిసత్తమా! యీభూమండలంబునం దుత్తరదిక్కున మిక్కిలి ప్రసిద్ధమయి నట్టి సకలసంపత్సమృద్ధిచే విరాజమానంబయిన యొక కీరదేశంబుగలదు. అందు ప్రధానమయిన యొక్క పట్టణంబున నచ్చటిజనులచేఁ బూజింపఁబడుచు నొకనెల యుంటిని.

అంతట నొకనాఁడు కథాప్రసంగంబున నొకవిప్రుండిట్లనియె. ఈదేశంబునం దొక చండాలు డు రాజయి యెనిమిది సంవత్సరములు రాజ్యంబేలిచివర నతఁడు చండాలుండని తెలియఁబడినవాఁడయి యగ్నిలోఁ బడెను. పిమ్మట ననేకవేలబ్రాహ్మణులున్ను అగ్నిప్రవేశమయిరని విని యీదేశమునుండి వెళ్ళిపోయివచ్చి ప్రయాగవెళ్ళి శుద్ధికొరకచ్చట ప్రాయశ్చిత్తము చేసుకొని చాంద్రాయణవ్రతంబు గావించినందున మిక్కిలి కృశించియుంటినని యాబ్రాహ్మణుండు పలుకఁగా నాగాధిమునివిని యత్యా శ్చర్యంబునొంది యిదినావృత్తాంతమేగదాయని చింతించి తనసంబంధమయిన యాచండాలవృ త్తాంతంబంతయు ప్రత్యక్షంబుగాఁ జూచుటకాలోచించి ధ్యానమానసుండయి బయలుదేరి బహు దేశంబులు గడచి మున్ను తానుసంచరించిచూచిన చందంబున భూతలదేశమువ్రవేశించి యచ్చట మున్ను తానున్న చండాలవాటికఁ జూచి యందు మున్ను తానుండినట్లున్న తనమందిరంబును దాని యచ్చటిచేష్టలు స్మరించి యాశ్చర్యంబుచే శిరఃకంపంబుగావించి యచ్చోటువాసి కొన్ని దేశంబుల తిక్రమించి కీరదేశము ప్రవేశించి యచ్చట తాననుభవించినవన్నియుఁ గాంచియు నచ్చటిజనులవలన

నాపిండితము పిదియుంటయు నా గ్రీహాదికృత్యాంగతయుఁ గల మనుఁ వరవబడిన మాయగాని నిజము గాదనియు గీః త్రిశతి సంతతము. ఖండితముగా నాకుఁ జ్ఞానమువచ్చినదనియు నాలోచించి యాగాధీశుని యు చ్చటనుండి బయలుదేరి గిరికందరమందుఁ బ్రవేశించి యందుసంచరించుచున్న సింహంబువలెఁ బరు లెంబడి చెలఁగుచు సుఖమున గౌరీశిఖరసమీపమున మహాపవిత్రమగుఁ గలవానప్రస్థాశ్రమమున నిరు త్సాహ తపస్సుచేయుచుండగాఁ విష్ణుభగవానుఁడు మహాగిరికందరమున నున్న గాధిని దర్శించుటకు వచ్చి యోగాధిమునీ ! విస్తృతమయిన నామహా తపస్సుచేఁ బ్రసన్నుడనైతిని ఇంక నీవు కోరిన వరమును చెప్పు మని భగవంతుండు పలుకఁగా నాగాధిముని పుష్పసమూహంబుచే నావిష్ణుమూర్తిపాదపూ జ గావించి ప్రదక్షిణపూర్వకంబుగా సాష్టాంగనమస్కారంబు గావించి నిలువఁబడి ముకుళితకరుఁడై నిలుచుండి ధ్యానముగ శ్రీవల్లభునితో నాగాధిముని యిట్లనియె.

ఓ దేవదేవా ! తమోమయమగుచున్న మీమాయచే కనుపడఁబడినదిగాని భ్రమాత్మకమైనట్టి యీ వృత్తాంతమెట్లు సత్యముగుచున్నది యీ మాయ యొక్క మర్మమును దెలియఁజాలనైతిని గావున నానతీయ్యవలెనని వేఁడఁగా నా భగవంతుండిట్లనియె,

చిత్తము జగంబులకు స్థానమైనదిగావునఁ బ్రకృత్యాదిరూపమయిన జగత్తు చిత్తమునందే యున్న దిగాని వాస్తవంబుగా వయిలేదు. ఈయర్థము స్వప్నము, భ్రమ, మొదలగు వానియందు దండఅచే తను ఋజువుపఱచఁబడుచున్నది. ఇట్లనే గాఢస్వప్నాదులయందుఁ జిత్తగతమైన ప్రపంచమే స్ఫురించు చున్నందునఁ జిత్తంబునకన్న వేఱుగా నేదియు లేదని యెఱుఁగుము. అనంతమైన జగజ్జాలంబే చి త్తంబునందున్నదో అట్టి సకలప్రపంచాధారమయిన చిత్తంబుచే నొక చండాలత్వము మాత్రము ప్రక టింపఁబడుటకేమి యాశ్చర్యము !

నీయందుఁ గల చండాలత్వము ప్రతిభాసవశంబున నీయందున్నట్లుగానే భ్రాంతివశంబున నట్లుగా తెలియఁబడినదో యాభ్రాంతివలననే యతిథి వచ్చినదియు చేసిన భోజనాదులను జూ చితివనియు ప్రతిభాసవశంబుననే నీవలన నట్లుగానే గ్రహింపఁబడినదని యెఱుంగుము. అట్లు గానే యిచ్చటనుండి లేచి నీవు వెళ్ళినదనియు చండాలుఁడలంబు నొందితివనియు కటంజని పు రాతన జీర్ణగృహంబు గాంచితివనియు కీరపురంబునఁ జెందితివనియు నచ్చట వారలెఱిం గించిన వృత్తాంతంబులు వింటివనియు కీరపురంబున శ్వపచజత్వము నొందియున్న చందంబు వె ల్లడించితివనియు గ్రహింపఁబడినదికూడా భ్రాంతిమయమనియే యెఱుంగుము.

నీచిత్తంబున శ్వపచస్థితి యెట్లు ప్రతిబింబించెనో అట్లుగానే సకలమైన వారలయొ క్కయు కీరులయొక్కయు చిత్తంబులందును కాకతాళీయ యోగంబున దైవవశంబుననే ప్రతి బింబించెనని యెఱుఁగుము. అనఁగా భ్రాంతివిచిత్రమగుటవలన నట్లు స్ఫురించెనని తాత్పర్య ము. మనసునకు విచిత్రంబగుటవలన నొక్క ప్రతిభయే కాకతాళీయ యోగంబునచే బహుమంది కి గలుగుచున్నది.

బహుమందిజనులొక్క విధంబుగా స్వప్నంబును గాంచనేరమొదరు. బహుబాలకులొక్క క్రీడనుండే క్రీడింతురు. ఏదేకటంజని యొక్క యీ వాసనంతతి యొక్క గ్రహింపబడినదో అటులా సన్ని వేశంబుచేతనే కటంజకుండను పేరుగల శ్వపచుండున్నూ మన్ననాగాణమండలంబు గొంతకాలమునకు విధివశంబున గళగ్రహీనుండయి దేశాంతరంబు నొంది కీరపురంబునకు రాజై వివ్వటి నగ్ని ప్రవేశంచెను అను నిది నిజంబనియు, అది నీ సంభవమయినదిగా ప్రతిఫలించుటవలన నిట్లుదోచెనని యు భావింపుము. నీవు, నేను, ఇట్టివాడను, ఇది, నాది, యని ఇట్లు భేదంబును భావింపుచున్నట్టి యాత్మజ్ఞుండుగానివాడు సంసారసాగరంబున మునిగియుండు. ఈ సర్వంబును నేననియు నే నే యీ సర్వంబనియు తనకన్న నన్యంబుగా రెండవ వస్తువు లేదనియు తత్త్వజ్ఞుడు భావించుట వలన సంసారంబునందు మునింగడు. ఎందుకనగా తత్త్వజ్ఞుండు పదార్థంబులయందు విభాగవిషయంబగు నర్థభావనను గ్రహింపడో యాకారణంబువలన నట్టి తత్త్వజ్ఞుండు భ్రమకుహేతువయిన యజ్ఞానంబు నొందడని యానతిచ్చి యింకనియు శ్రీభగవంతుండిట్లనియె.

ఓ విప్రవర్య! నీకు జ్ఞానపరిపూర్ణతలేనందున బదిన్నభావంబు గలుగుటవలన మనోభ్రమను నివారింపజేసికొనుటకు సమర్థుండవయితివి గావున నట్టి మనోభ్రమచే నప్పుడు నీవాక్రమింపబడుచున్నావు. చక్రమువలె తిరిగెడి స్వభావముగల ఈ ప్రపంచరూపమయిన మాయయనెడి చక్రమునకు మనస్సే నాభియయినది. అనగా నా చక్రము తిరుగుటకు గారణమయిన రంధ్రమని తాత్పర్యము. అట్టి మాయాచక్రంబునకు నాభిభూతంబయిన మనంబంతటా నాక్రమించి యుండి కట్టి యుంచబడినచో యీ మాయాచక్రమించుకంతయిను బాధించమగినది నీవిచ్చటినుండి లేచి సర్వపర్వతశిఖరంబునందుండి పదిసంవత్సరంబులపర్యంతము మనస్సునిల్పి తపస్సు నల్పెదవేని పిమ్మటనంతమయిన జ్ఞానంబునొందెదవు. అని యిట్లు పుండరీకాక్షుండానతిచ్చి యచ్చటనే యంతర్ధానమందెను.

పిమ్మట పతివేగముగా నా గాధియు వివేకవశంబున శాంతుండయిన వైరాగ్యముగలవాడయి కరుణచే నిక్తమయిన మనస్సుగలవాడయి తపశ్చరణముకొరకు పర్వతశిఖరమునధిష్ఠించి నిస్సంకల్పుడయి తపస్సునారంభించెను. పదిసంవత్సరంబులు కాగా పూర్ణమయిన జ్ఞానమునొందెను. అనంతరంబున నమ్మహాత్ముండు స్వకీయమగు పరిపూర్ణమయిన మహాసత్వమునొంది భయశోకంబులువిడిచి భోగంబులయందిచ్ఛలేనివాడయి యుదయించిన జీవన్ముక్తిరూపముగలవాడయి శాంతుడయి షోడశకళాపరిపూర్ణుండయిన చంద్రునివలె శీతలమయిన మనస్సుగలవాడయి భాగింపదగు ఘనాస్తంభనిష్ఠుండయిన చిత్తముగలవాడయి నిరంతరము తనయందే తాను రమించుచుండెను.

గద్య, ఇది శ్రీదూర్వాసాన్వయసారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్రీతత్స
హృతు శ్రీసుందరరామశాస్త్రిభ్రాత్ర సూర్యనారాయణసోమయాజి నామ
ధేయవిరచితంబగు సంసారతరణివితరణమను వాల్మీకీయవాసిష్ఠరామా
యణవచనకావ్యమునందు పశుప్రకరణంబున గాథ్యుపా
ఖ్యానంబను నిరువదిమూఁడవ సర్గము
సంపూర్ణము.